అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 14-3-2018 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 75 | Published fromHyderabad, Rangareddy, Khammam, Karimnagar, Mahaboobnagar, Warangal | W O W | 14 + 16 పేజీలు వెల : 5.00

కోమటిరెడ్డి,సంపత్‌లపై

వేటు



తొలిసారి ఇద్దరి శాసనసభ్యత్వం రద్దు

- ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనూ లేని వైనం
- జానా సహా కాంగ్రెస్ సభ్యులందరి సస్పెన్షన్
- సెషన్ అయ్యేంత వరకూ బయటే
- రెండో రోజు సభలో ఉద్రిక్త వాతావరణం
- నేను తీవ్ర మనస్తాపానికి గురయ్యా : స్పీకర్
- మండలిలోనూ కాంగ్రెస్‌పై బహిష్కరణ



ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ శాసనసభ ఓ కొంగొత్త చర్యలకు తెరతీసింది. ప్రస్తుతం కొనసాగుతున్న పరిణామాలకంటే ఇంకా ఎక్కువ ఉద్రిక్త, ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నప్పుడు కూడా తీసుకోని కఠినాతి కఠిన నిర్ణయాలను తీసుకున్నది. ఉభయ సభల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సభ్యులపై మొత్తానికి మొత్తంగా బహిష్కరణ వేటేసింది. శాసనసభలో 11 మంది సభ్యులను బహిష్కరిస్తున్నట్టు ప్రకటించిన స్పీకర్ మధుసూదనాచారి.. మరో ఇద్దరి శాసనసభ్యత్వాలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అటు శాసనమండలిలో సైతం కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురి సభ్యులను డిప్యూటీ ఛైర్మెన్ నేతి విద్యాసాగర్ సస్పెండ్ చేశారు. దీంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ లేకుండానే కొనసాగనున్నాయి. ఆ పక్ష నేత జానారెడ్డితోపాటు కాంగ్రెస్‌కు చెందిన సభ్యులందర్నీ ప్రస్తుత సమావేశాలు ముగిసేంతవరకూ సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ మధుసూదనాచారి ప్రకటించారు. ఇదే సమయంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్ సభ్యత్వాలను రద్దు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. సమావేశాల తొలిరోజైన సోమవారం సభలో జరిగిన ఘటనలను సీరియస్‌గా పరిగణిస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు. వీడియో క్లిప్పింగులను పరిశీలించిన తర్వాత అనివార్యంగా ఇలాంటి చర్య చేపట్టాల్సి వచ్చిందని చెప్పారు. వివరాలు 9లో

నిర్ణయం జరిగాక.. ఇదంతా ఏంది !



బీజేపీపై సీఎం కేసీఆర్ గుస్సా

- కాంగ్రెస్ వాళ్ల అరాచకం హద్దు మీరుతున్నది
- అరాచక శక్తుల పీచమణుచుతామని వ్యాఖ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ సభ్యులను సభ నుంచి బహిష్కరించాలంటూ నిర్ణయించిన తర్వాత.. మళ్లీ వాదనలు, చరిత్ర త్వరణాలు అవ సరం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస నసభ లోపలగాని, బయటగానీ అరాచక శక్తుల ఆటలు సాగనివ్వబోమని అన్నారు. వాటి పీచమణుస్తున్నామని హెచ్చరించారు. ఈ అంశంలో వెనకడుగు వేసే ...9లో

ప్రతీకార దాడి..!

మందుపాతర పేల్చిన మావోయిస్టులు

- 9 మంది సీఆర్‌పిఎఫ్ జవాన్లు మృతి
- మరో ఆరుగురికి తీవ్రగాయాలు



నవతెలంగాణ-భద్రాచలం

మావోయిస్టులు పోలీసు బలగాలపై ప్రతీకార దాడులకు దిగారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా కిష్టారం-పాలోడు మార్గమధ్యలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని మవోయిస్టులు మంగళవారం పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు చనిపోయారు. మరో ఆరుగురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. వారందరినీ హెలీకాప్టర్ ద్వారా ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ ఆస్పత్రికి తరలించారు. బీజాపూర్ జిల్లాలో ఈ నెల 2న పూజారి కాంకేర్ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది మావోయిస్టులు చనిపోయిన విషయం విదితమే. ఆ చర్యకు ప్రతీకార దాడులు చేయాలనే మావోయిస్టులు వ్యూహాలు రచిస్తున్నారు. ప్రతీకారం తీర్చుకుంటామని కూడా మావోయిస్టులు పలు సందర్భాల్లో హెచ్చరిక చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో కోబ్రా బలగాలు కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. మావోయిస్టుల కాల్పుల సమాచారం సీఆర్‌ఫిఎఫ్ బలగాలకు తెలవడంతో వాహనంలో సుమారు 21 మందికి పైగా జవాన్లు బయలు దేరారు. ఇదే అదునుగా ...9లో



సోనియా దావత్..

- 2019 ఎన్నికలే లక్ష్యంగా విపక్షాల కూటమికి కాంగ్రెస్ వ్యూహం



వివరాలు 12లో

రాజీపడదాం రండి..!

- పీఎన్‌బీతో నీరవ్‌బేరసారాలు..
- రూ.1,250 కోట్లు కట్టేందుకుసై..

వివరాలు 12లో

ఆధార్ తప్పనిసరి కాదు..

- తుది తీర్పు వచ్చే వరకు 'నో డెడ్ లైన్'
- సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం



న్యూఢిల్లీ : ఆధార్ అనుసంధానం విషయంలో సామాన్యులకు ఊరట కల్గించే విధంగా సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. ఆధార్ చెల్లుబాటుపై సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెల్లడించే వరకు నిరవధికంగా అనుసంధాన గడువును పొడిగిస్తున్నట్టు వెల్లడించింది. అప్పటివరకు బ్యాంకు ఖాతాలకు, మొబైల్ ఫోన్ నంబర్లకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి కాదని తెలిపింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం ఈ తీర్పు ..9లో

నోటు రద్దు ..ఇండ్లు గుల్ల

ఆర్‌బీఐ నివేదికలో తేలిన వాస్తవం



ముంబాయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా వెల్లడించిన వాస్తవం ఇది. నోట్ల రద్దు ప్రభావంతో దేశంలోని కుటుంబాల దగ్గర ఉండే ఆర్థిక వనరులపై తీవ్ర ప్రభావం పడిందని బ్యాంక్ త్రైమాసిక కుటుంబాల ఆర్థిక స్థోమత, వ్యయభారాలు నివేదికలో తెలియ జేసింది. నోట్లరద్దుకు ముందు సంవత్సరం (2016) సెప్టెంబర్ నాటికి దేశంలోని కుటుంబాల వద్ద రూ 141 లక్షల కోట్లు నగదు లేక ఆర్థిక రూపంలోని ఆస్తులు ఉండగా అదే సంవత్సరం డిసెంబర్ ఆఖరుకు ఆ మొత్తం రూ. 137 లక్షల కోట్లకు తగ్గిపోయింది.ఈ అంకెలను దేశ స్థూల ఉత్పత్తి (జీడీపీ)తో పోలిస్తే, సెప్టెంబర్ 2016 నాటికి కుటుంబాల ఆస్తుల విలువలో ..9లో

జీతాలు రాక..పూటగడవక

- మంత్రి జగదీశ్‌రెడ్డి ఇంటి ముట్టడికి సాక్షరభారత్ కోఆర్డినేటర్ల యత్నం
- అడ్డుకున్న పోలీసులు..ఆందోళనకారుల అరెస్టు
- 20 నెలలుగా జీతాలు రావట్లేదు : సాక్షరభారత్ కోఆర్డినేటర్లు

వివరాలు 9లో



మోడీ ట్విట్టర్ లో 60 శాతం ఫేక్ అకౌంట్లే

- రాహుల్‌గాంధీ ఖాతాలో 69శాతం, కేజ్రీవాల్ ఖాతాలో 49శాతం
- అలాంటివే : డిజిటల్ ఏజెన్సీ ట్విప్లోమసీ వెల్లడి



వివరాలు 9లో

రేపటి నుంచి టెన్త్ పరీక్షలు



- హాజరుకానున్న 5,38,867 మంది విద్యార్థులు
- ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతి

వివరాలు 6లో



సెక్రెట్రీ..కొంతకాలం ఈ విమాన ప్రయాణాలు మనేద్దామని అనుకుంటున్నానోయ్..!!

ఏమ్రా కాంట్రాక్టులు చేస్తారా?

- మేం రోడ్లేస్తాం... మీరు ఊడ్వాలంతే
- అగ్రిమెంటివ్వం.. ఎవరికైనా చెప్పుకోండి
- ఎక్కువమాట్లాడితే.. బొక్కలిరుగదంతం
- ఖాజీపూర్‌లో పెత్తందారి సర్పంచ్ దురహంకారం

మేం దోమల్ని కొట్టుకోవాల్నా !

"ఏమ్రా కాంట్రాక్టులు చేస్తార్రా? మీరు అవి చేస్తే మేం దోమల్ని కొట్టుకోవాల్నా. 40 ఏండ్ల సంది రాజకీయాల్లో ఉంటున్న. పనులు చేస్తనని ఎవ్వడూ ముందుకు రాలే. నా కండ్ల ముందు పుట్టి మీరు పనులు చేస్తామంటే ఊరుకుంటామా మాదిగ నా కొడుకుల్లారా?రోడ్లు మేమే వేస్తాం. మీరు పొర్కబట్టి ఊడ్వాలంతే. మాదిగలు మాదిగల తీర్గనే ఉండాలి. కాలుకింద చెప్పులా ఏడ ఇడిస్తే ఆడ ఉండాలంతే. కూలీ కుక్కల్లా పనులు చేసి బతుకుండ్రి. అగ్రిమెంట్ ఇవ్వం. దిక్కున చోట చెప్పుకోరి. ఎక్కువ మాట్లాడితే బొక్కలిరుగదంతం" అని మహబూబ్‌నగర్ జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్ సర్పంచ్ చిన్నవీరారెడ్డి బెదిరించాడు. దీనిపై దళిత యువకులు పోలీసులకు ఫిర్యాదు చేసి వారం అవుతున్నా తీసుకున్న చర్యలు శూన్యం.



వివరాలు 9లో

సభ్యత్వం రద్దు, సస్పెన్షన్లపై న్యాయపోరాటం

సీఎల్పీలో నిర్ణయం
- నేడు హైకోర్టులో విడివిడిగా కేసులు
- రాజ్యాంగం, కోర్టు తీర్పులపై అధ్యయనం
- న్యాయ నిపుణులతో సంప్రదింపులు
- స్పీకర్ నిర్ణయమే కోర్టుకు పోయే అవకాశం కల్పించింది : మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

శాసన సభ, మండలిల నుంచి కాంగ్రెస్ సభ్యుల సభ్యత్వం రద్దు, సస్పెన్షన్లపై ఎలా ఎదుర్కోవాలనే అంశంపై కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశమైంది. తదనంతరం న్యాయపోరాటం చేయాలని నిర్ణయించింది. బుధవారం హైకోర్టులో వేర్వేరుగా కేసులు వేయాలని నిర్ణయించింది. అంతకు ముందు న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపింది. రాజ్యాంగంలోని కొన్ని పేరాలను తిరగేసింది. ఇతర రాష్ట్రాల్లో కోర్టు తీర్పులను పరిశీలించింది. పార్టీ ఎమ్మెల్యేలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయమే తమను న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం కల్పించిందని ఆ పార్టీసీనియర్ నేత ఒకరు తెలిపారు. మంగళవారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన కొద్ది సేపటికే కాంగ్రెస్ సభ్యులందరినీ సస్పెండ్ చేయడం, సభ్యత్వాన్ని రద్దు చేయడంతో ఎమ్మెల్యేలు ఆందోళనకు గురయ్యారు. వెంటనే న్యాయ నిపుణులను పిలుచుకొని సలహాలు తీసుకున్నారు. ఈ క్రమంలో న్యాయపరమైన పోరాటానికి అవసరమైన కొన్ని అంశాలను అధ్యయనం చేసిన టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మల్లు భట్టి విక్రమార్క మీడియాకు కొన్ని అంశాలను వివరించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలపై న్యాయ పోరాటం చేసేందుకు తగిన



అవకాశాలు కల్పించాయన్నారు. ఇందుకు కొన్ని కేసుల్ని ఆయన పేర్కొన్నారు. పంజాబ్, హర్యాన హైకోర్టు 1977లో హర్ద్వారీలాల్ కేసులో భారతదేశంలోని ఒక చట్ట సభ సభ్యుల్ని బహిష్కరించేందుకు వీలులేదని పేర్కొందన్నారు. దీనికి విరుద్ధంగా 1986లో మధ్యప్రదేశ్ హైకోర్టు సభకు బహిష్కరించే హక్కు ఉందని తెలిపిందన్నారు. పరస్పర విరుద్ధమైన ఈ రెండు కేసులపై 2007లో సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇచ్చిందన్నారు. జస్టిస్ వైకె సబర్వాల్, డికె జైన్, కేజీ బాలకృష్ణ తదితరులతో ఐదురుగు సభ్యులతో కూడిన బెంచ్‌తోపాటు మరో తీర్పులో సికె ఠాకూర్ కూడా సభకు సభ్యుల్ని బహిష్కరించే హక్కు ఉందని తెలిపారన్నారు. ప్రతి చట్ట సభను రెగ్యులేట్ చేసుకోవడానికి, సభా కార్యకలాపాలు సజావుగా జరుపుకునేందుకు, క్రమశిక్షణ నిర్వహణ కోసం అవసరమైతే సభ్యుల్ని సభ నుంచి సస్పెండ్ కానీ, బహిష్కరించడం కానీ చేసుకోవచ్చని చెప్పిందన్నారు. కాగా ఈ విషయాన్ని పేర్కొంటూనే ఈ విషయంలో కోర్టు న్యాయపరమైన సమీక్ష చేసే అధికారం కూడా కలిగి ఉందన్న విషయాన్ని తెలిపిందన్నారు. సహజ న్యాయ సూత్రాల ఆధారంగా ఆ చర్య తీసుకున్నారా లేదా అన్న విషయాన్ని సుప్రీం కోర్టు సమీక్షించే హక్కు కలిగి ఉంటుందని తెలిపారు. సహజ న్యాయ సూత్రం ప్రకారం ఒక సభ్యుని ప్రవర్తనలో అభ్యంతరం ఉంటే సదరు సభ్యునికి నోటీసు ఇవ్వాలి. అప్పటికీ సంతృప్తి చెందక పోతే ఎథిక్స్ కమిటి అభిప్రాయం కోసం సిఫార్సు చేయాలి. ఇదేదీ జరగని పక్షంలో న్యాయపరమైన చర్యలకు దారి తీస్తుందన్నారు. కాంగ్రెస్ సభ్యులపై తీసుకున్న చర్య రెండు ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తాయన్నారు. సభ్యుల్ని సస్పెన్షన్ కాకుండా, బహిష్కరించడం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్య భట్టి అన్నారు. దీంతోపాటు సభా వ్యవహారాలకు సంబంధించిన స్పీకర్ నిర్ణయాన్ని సమీక్షించే అవకాశం మొదటిసారి న్యాయస్థానానికి అవకాశం కల్పించినట్టైందన్నారు. స్పీకర్ వ్యవహారాల్లోకి న్యాయ స్థానం ప్రవేశించే ప్రమాదకర పరిస్థితులు వచ్చాయని ఆయన చెప్పారు.

ఆర్టీసీలో నష్టాలు నిజమే

- ఉద్యోగుల వేతనాలు పెంచడమే కారణం : మండలిలో మంత్రి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రోడ్డురవాణా సంస్థ (ఆర్టీసీ)లో నష్టాలు నిజమేనని రవాణా శాఖ మంత్రి పి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్టీసీ కొన్నేండ్లుగా నష్టాలు భరిస్తున్న విషయం వాస్తవమేనా?అని టీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి అడిగారు. దీనిపై మంత్రి మహేందర్‌రెడ్డి స్పందిస్తూ... ఆర్టీసీ నష్టాలు ఎదుర్కొనేందుకు ఉద్యోగుల వేతనాలు 44 శాతం పెంచడమే ప్రధాన కారణమని అన్నారు. 2015లో 4,001 మంది ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించామని చెప్పారు. వేతన స్కేళ్ల సవరణపై బకాయిలు చెల్లించామన్నారు. ఏడాదిలో రెండుసార్లు పెరిగిన కరువు భత్యం చెల్లింపు, సెలవులను నగదుగా మార్చడం వల్ల వ్యయం పెరుగుతోందని చెప్పారు. హైస్పీడ్ డీజిల్ ఆయిల్ ధరలు పెరగడం, అప్పులపై చెల్లించిన వడ్డీలూ నష్టాలకు కారణమేనని వివరించారు. పల్లెవెలుగు బస్సులు నడపడం వల్ల నష్టాలు వస్తున్నాయని చెప్పారు. 5,10 మంది ఉన్నా ఆర్టీసీ బస్సులను నడపాల్సి వస్తోందన్నారు. నష్టాల ఆర్టీసీని ఆదుకునేందుకు గత ప్రభుత్వాల కంటే టీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయిస్తోందని చెప్పారు. 2015-16, 2016-17లో కొత్త బస్సుల కొనుగోలుకు వరుసగా రూ.38.93 కోట్లు, రూ.10 కోట్లు కేటాయించిందని అన్నారు. 2017-18 బడ్జెట్‌లో రూ.140 కోట్లు కేటాయించి రూ.70 కోట్లు విడుదల చేసిందన్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఎంతటి పెద్దలనైనా వదిలేది లేదని స్పష్టం చేశారు. మినీ బస్సులతో కొత్తరూట్లు ఎంపిక చేసి దూర ప్రాంతాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఆదాయం పెంచేందుకు ఆర్టీసీ ఖాళీ స్థలాల్లో సినిమా థియేటర్లు, పెట్రోల్ పంపులు, వాణిజ్య సముదాయాలను నిర్మిస్తామని చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రుణసాయం : కేటీఆర్

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.300 కోట్లు కేటాయించామని మంత్రి కేటీఆర్ అన్నారు. రూ.5 కోట్ల వరకు ప్రాజెక్టు వ్యయంతో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాలు సమకూరుస్తామని చెప్పారు. త్వరలోనే పట్టణాభివృద్ధి సంస్థల పాలకమండళ్లను నియమిస్తామని మున్సిపాల్ శాఖ మంత్రి కేటీఆర్ చెప్పారు. నిపుణులు, అనుభవజ్ఞులను పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు.

485 ఎంఇవో పోస్టుల్లో ఇంచార్జీలు : కడియం

రాష్ట్రంలో 528 మండలి విద్యాశాఖాధికారి (ఎంఇవో) పోస్టులుంటే, 43 మంది రెగ్యులర్ ఎంఇవోలు పనిచేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చెప్పారు. మిగిలిన 485 ఎంఇవో పోస్టుల్లో ఇంచార్జీలు కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. 2017, జూన్ 23న రాష్ట్రపతి సవరణల ప్రకారం ఏకీకృత సర్వీసు నిబంధనలను 2017, ఆగస్టులో హైకోర్టులో కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు సవాల్ చేశారని చెప్పారు. ఈ అంశం కోర్టు విచారణలో ఉందని, యథాతథ స్థితి ఆదేశాలను ఇచ్చిందన్నారు.

బోరు బావి నీళ్లు తాగి...14 మంది మృతి

- మహారాష్ట్రలో ఘటన

ముంబయి: దాహం తీర్చుకోవడానికి తాగిన నీరే వారిపాలిట కాలకూట విషమయ్యింది. బోరు బావి నీళ్లు తాగి 14 మంది మృతి చెందిన ఘటన మహారాష్ట్రలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన సమాచారం మేరకు... యవత్మాల్ జిల్లాలోని ఓ గ్రామంలో 250 ఫీట్లున్న బోరు బావిలో నీళ్లు తాగి 38 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరందరినీ స్థానిక ఆచార్య వినోభా బావే ఆస్పత్రిలో చేర్పించారు. మరో 13 మంది శరీరంలో కెరటిన్ అధికంగా ఉందని.. వారు తాగిన నీళ్లలో అధికంగా నైట్రేట్ కలిసి ఉండటం వల్ల ఈ ఘటన జరిగిందని వైద్యులు నిర్ధారించారు.

కూంబింగ్ వద్దన్నాం.. అయినా వెళ్లారు...

- సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతిపై రాష్ట్ర నిఘా ఉన్నతాధికారుల అసహనం
- ముందు జాగ్రత్తగా ఉత్తర తెలంగాణ జిల్లాల ఎస్పీలను అప్రమత్తం చేసిన డీజీపీ

నవ తెలంగాణ, ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర సరిహద్దుల్లోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాలో మంగళవారం మావోయిస్టులు పేల్చిన మందుపాతరకు 9 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతి చెందడం పట్ల రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ఒకింత దిగ్భ్రాంతి చెందారు. నెల రోజుల వరకు మావోయిస్టుల కోసం కూంబింగ్ ఆపరేషన్ జరపరాదని ఇటు ఛత్తీస్‌గఢ్ , అటు ఆంధ్రప్రదేశ్ పోలీసులను కోరామని , తమ హెచ్చరికలను పట్టించుకోక పోవడం వల్లనే సుకుమా లో ఈ దారుణం చోటు చేసుకున్నదని రాష్ట్ర నిఘా విభాగానికి చెందిన ఉన్నతాధికారి ఒకరు నవ తెలంగాణకు తెలిపారు. ఈ నెల 2వ తేదీన ఇదే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసూరు పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని, ఇది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అని ఆ సమయంలో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటి అధికార ప్రతినిధి జగన్ ఒక ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. అప్పటి నుంచి రాష్ట్రంలో అధికార పక్షానికి చెందిన మంత్రులు, శాసనసభ్యులు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులనే గాక మావోయిసుల హిట్‌లిస్టులో ఉన్న పోలీసు ఉన్నతాధికారులను కూడా నిఘా విభాగం హెచ్చరించింది. ఈ ఆపరేషన్‌ను చేసింది రాష్ట్ర గ్రేహౌండ్స్ బలగాలే అయినప్పటికీ వరుస ఎన్‌కౌంటర్‌లలో భారీ ఎత్తున తమ వారు మరణించడాన్ని తట్టుకోలేక మావోయిస్టులు ప్రతీకారేచ్ఛతో రగులుతున్నారని , ఏదేని భారీ సంఘటనలకు వారు పాల్పడే ప్రమాదం ఉందని ఛత్తీస్‌గఢ్, ఏపీ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను రాష్ట్ర నిఘా విభాగం హెచ్చరించింది. రెండు రోజుల కిందట ఛత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులతో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ నెల రోజుల వరకు అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టరాదని కూడా హెచ్చరించినట్టు తెలిసింది. ఇదే సమాచారాన్ని సీఆర్‌పీఎఫ్‌లోని యాంటీ నక్సలైట్ ఆపరేషన్ విభాగమైన కోబ్రా యూనిట్‌కు కూడా సమాచారం ఇచ్చినట్టు తెలిసింది.



అయినప్పటికీ సుకుమా జిల్లా కిష్టాపూర్ దట్టమైన అటవీ ప్రాంతంలో వాహనంలో వెళ్లిన కోబ్రా బలగాలను వ ం ద ఎ ం పా ఆ ఎ లో మావోయిస్టులు టార్గెట్ చేసి తమ ప్రతీకారాన్ని తీర్చుకున్నారని మరో సీనియర్ ఐపీఎస్ అధికారి తెలిపారు. ఈ ఘటనతో మావోయిస్టు నాయకత్వం తమ శ్రేణులలో ఆత్మస్థైర్యాన్ని నింపినట్టయిందని ఆయన అన్నారు. దీని ప్రభావం తిరిగి రాష్ట్రంపై పడే అవకాశాలు లేక పోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఉత్తర తెలంగాణ రాష్ట్రాల ఎస్పీలను మంగళవారం రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి అప్రమత్తం చేశారు. సరిహద్దు రాష్ట్రంలో చోటు చేసుకున్న ఘటనలు ఇక్కడ ఏమాత్రం జరగరాదని, అలాంటి అవకాశాన్ని ఇవ్వకుండా అన్ని రకాల చర్యలు తీసుకుకోవాలని, వీఐపీల భద్రతపై మరింత శ్రద్ధ వహించాలని ఆయన కోరినట్టు తెలిసింది. రాష్ట్ర సరిహద్దులకు కేవలం 20 కి.మీ దూరంలో సీఆర్‌పీఎఫ్‌పై మావోయిస్టులు పంజా విసిరిన కారణంగా సరిహద్దుల్లో గ్రేహౌండ్స్ బలగాలతో కూంబింగ్ ఆపరేషన్‌ను విస్తృతం చేసినట్టు తెలిసింది.

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని.. 15 నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మె

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 నుంచి 17 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్టు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమర్ అలీ, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సమ్మెలో పారిశుధ్య పనులతోపాటు మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణతోపాటు అన్ని సేవలు నిలిపివేస్తామని తెలిపారు. సమ్మెను మున్సిపల్ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 2017లో వేతనాలు పెంచుతామని మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీలో మంత్రి కేటీఆర్ హామీఇచ్చి ఆరు నెలలు గడుస్తున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12న పెద్దఎత్తున కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేసిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఇదే విషయమై మంగళవారం సంబంధిత శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కుమార్‌ను యూనియన్ ప్రతినిధులు కలిసి చర్చలు జరిపామని తెలిపారు.

సహపంక్తి భోజనాలకు

రాని వారి బట్టలుతకొద్దు

- టీమాస్ ఛైర్మెన్ కంచ ఐలయ్య



నవతెలంగాణ-సిటీబ్యూరో

రజక వృత్తిదారుల ఇండ్లల్లో ఏర్పాటు చేసే సహపంక్తి భోజనాలకు హాజరుకాని ఆధిపత్య సామాజిక తరగతుల వారి దుస్తులు ఉతుకకుండా బహిష్కరించాలని టీమాస్ ఛైర్మెన్ కంచ ఐలయ్య పిలుపునిచ్చారు. ఎప్పుడైతే రజక, నాయిబ్రాహ్మణ, దళితులతో సమానంగా ఆధిపత్య సామాజిక తరగతులవారు కూర్చుని సహపంక్తి భోజనం చేసినప్పుడే సామాజిక న్యాయం వస్తుందని అన్నారు. హైదరాబాద్‌లోని బీసీ సాధికారత భవన్‌లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 'రజకులపై జరిగే దాడులు, హత్యలు అరికట్టేందుకు ప్రత్యేక చట్టం చేయాలి' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపైనా, రజక వృత్తిదారులపైనా దాడులు, హత్యలు, లైంగికదాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులాంతర వివాహాలు ప్రోత్సహించే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కృషి చేస్తే గానీ ఆధిపత్య సామాజిక తరగతుల వారి అహంకారం తగ్గదన్నారు. కులాంతర వివాహాలు చేసుకుంటున్న జంటలను రక్షణ కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇకపై జరిగే పెండ్లీలు బ్రాహ్మణులతో చేయించుకోకుండా గ్రామ పంచాయతీల్లో రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా అన్ని వర్గాల వారూ దృష్టి సారించాలని కోరారు. టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు జేబీ రాజు మాట్లాడుతూ అణగారిన వర్గాలు అంబేద్కర్ సూచించిన బాటలో నడిచినప్పుడే సమన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం గౌరవాధ్యక్షులు ఆశయ్య మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 18 చోట్ల రజక వృత్తిదారులపై జాత్యాంహకార దాడులు, హత్యలు జరిగాయన్నారు. దాడుల్లో గాయపడిన, హత్యకు గురైన వారికి ఎక్స్‌గ్రేషియా అందే విధంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రత్యేక చట్టం చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అన్ని వర్గాల సహకారంతో దీక్ష చేపట్టాలని ఆశయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజు నాగరాజు, రజక సత్త సభ్యులు మన్నారం నాగరాజు, రజక చైతన్య సంఘం సభ్యులు నెమలి సురేష్, రచయిత నీలం వెంకన్న, రజక ఐక్యవేదిక అధ్యక్షులు కొన్నె సంపత్, రజక యువజన సంఘం సభ్యులు మొగ్గ అనిల్ కుమార్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు సీహెచ్ వెంకటస్వామి, సి.మల్లేష్, ఆర్.అశోక్, ఎం.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్టీ ప్రాథమిక కీ నేడు విడుదల

- 21 నుంచి అభ్యంతరాల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ) రాతపరీక్షలు ప్రాథమిక కీ బుధవారం విడుదల కానుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి ఎ వాణీప్రసాద్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతనెల 24 నుంచి ఈనెల 4వ తేదీ వరకు 16 విడతల్లో టీఆర్టీ రాతపరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. టీఆర్టీకి 2,71,459 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 2,42,332 (89.27 శాతం) మంది అభ్యర్థులు రాతపరీక్షలకు హాజరయ్యారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఈనెల 21వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తామని తెలిపారు. అభ్యంతరాల సమర్పణకు తుదిగడువు ఈనెల 31వ తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

హైకోర్టు తీర్పుపై సుప్రీంకు

- రిలీవ్డ్ ఉద్యోగుల కేసుపై బోర్డు కీలక నిర్ణయం : సుదీర్ఘంగా చర్చించిన టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో పాలకమండలి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ విద్యుత్ సంస్థల నుంచి ఆంధ్రప్రదేశ్ స్థానికత పేరుతో రిలీవ్ చేయబడిన ఉద్యోగుల అంశం కీలక మలుపు తిరిగింది. దీనిపై హైకోర్టు ఇప్పటికే తీర్పును వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేయాలని టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో పాలకమండలి నిర్ణయం తీసుకుంది. అడ్వకేట్ జనరల్ నిర్ణయం మేరకు, సుదీర్ఘ చర్చ అనంతరం పాలకమండలి ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టు తెలిసింది. మంగళవారంనాడిక్కడి విద్యుత్‌సౌధలో టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో పాలకమండలి సమావేశం సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు అధ్యక్షతన జరిగింది. ట్రాన్స్‌కో జెఎమ్‌డీ శ్రీనివాసరావుతోపాటు బోర్డు డైరెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రధాన ఏజెండాగా హైకోర్టు తీర్పునే తీసుకున్నట్టు సమాచారం. ఇప్పటికే తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల నుంచి హైకోర్టు తీర్పుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమౌతున్న తరుణంలో, దాన్ని అమలు చేసి కొత్త సమస్యలు సృష్టించుకోవడం సరికాదని బోర్డు అభిప్రాయపడినట్టు తెలిసింది. అడ్వకేట్ జనరల్ నిర్ణయం మేరకు ఈఅంశంపై స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. దీనివల్ల తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల్లో యాజమాన్యం, ప్రభుత్వం పట్ల సానుకూలత ఏర్పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమైనట్టు తెలిసింది. గత బోర్డు సమావేశంలో హైకోర్టు తీర్పును అమలు చేయక తప్పదని, అప్పీల్‌కు సుప్రీంకు వెళ్లలేమని యాజమాన్యం తేల్చి చెప్పడంతో ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిన విషయం తెలిసిందే. అయితే మధ్యేమార్గంగా హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ విద్యుత్ ఉద్యోగ సంఘాల ద్వారా పిటీషన్ దాఖలు చేయించాలనే అంశం కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్టు సమాచారం. యాజమాన్యాల జోక్యం లేకుండా ఉద్యోగ సంఘాలు సుప్రీంలో అప్పీల్‌కు వెళ్తే కేసు నిలబడదనే అభిప్రాయాన్ని అడ్వకేట్ జనరల్ వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో యాజమాన్యం తరపునే సుప్రీంకు వెళ్లాలని పాలకమండలి నిర్ణయించింది. హైకోర్టు తీర్పుపై సుప్రీంలో స్టే తెచ్చుకోగలిగితే తిరిగి తెలంగాణ ఉద్యోగులకు పదోన్నతుల్ని అమలు చేయవచ్చనే అభిప్రాయం కూడా వ్యక్తమైనట్టు సమాచారం. అలాగే జెన్‌కో ఆధ్వర్యంలో నిర్మిస్తున్న యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని, ఈఏడాది జూన్‌నెలాఖరు నాటికి భద్రాద్రి పవర్‌ప్లాంట్‌లో ఉత్పత్తిని ప్రారంభించాలనే నిర్ణయం కూడా బోర్డు తీసుకున్నట్టు తెలిసింది. 24గంటల విద్యుత్ సరఫరాపై కూడా బోర్డు సమావేశంలో క్లుప్తంగా చర్చించారు.

అక్రమ 'ఈటీఆర్'లను ఉపేక్షించం

- 12 బడుల యాజమాన్యాలపై త్వరలో చర్యలు: జి కిషన్

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

హైదరాబాద్ జిల్లాలో వెలుగుచూసిన అక్రమ ఈటీఆర్‌ల బాగోతంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జి కిషన్ తెలిపారు. హైదరాబాద్ ఆర్జేడీ సంతకాన్ని ఫోర్జరీ చేయడాన్ని సీరియస్‌గా పరిగణిస్తున్నామని చెప్పారు. మంగళవారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ఆర్జేడీ సంతకం ఫోర్జరీ' శీర్షికతో నవతెలంగాణ మంగళవారం ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. ఇప్పటికే 12 ప్రయివేటు పాఠశాలలు సర్కారు అనుమతి లేకుండా కొనసాగుతున్నాయనే విషయం విచారణలో తేలిందని చెప్పారు. ఈ బడులపై చర్యలు తీసుకుంటామన్నారు. వీటిలో చదివే విద్యార్థులను పదో తరగతి వార్షిక పరీక్షలకు అనుమతిస్తున్నామని చెప్పారు. ఇలాంటి ఘటనపైనే గతంలో హైదరాబాద్‌లోని రెండు పాఠశాలలపై చర్యలు తీసుకున్నామనీ, ఓ జూనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం వెలుగుచూసిన ఈ ఘటనపై సమగ్ర విచారణ కోసం ఆర్‌జేడీ విజయలక్ష్మిబాయిని విచారణాధికారి నియమించామన్నారు. అక్రమ ఈటీఆర్‌లను అరికట్టేందుకు గానూ వచ్చే విద్యాసంవత్సరం రెన్యూవల్స్‌ను ఏప్రిల్ నాటికి పూర్తి చేసుకోవాలని యాజమాన్యాలకు ఆదేశాలిస్తున్నట్టు చెప్పారు.

100 కోట్లతో సిరిసిల్లలో అపరల్ సూపర్ హబ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సిరిసిల్ల జిల్లా ప్రాంతంలో అపరల్ సూపర్ హబ్ ఏర్పాటు కానుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం- కేపవై వెంచర్స్ మధ్య అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుందని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. మంగళవారం ఆయన సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా ప్రాంతంలో సుమారు రూ.100 కోట్లతో 20 ఎకరాల్లో అపరల్ సూపర్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దీని ద్వారా 15వేల మందికి ప్రత్యక్షంగా, మరో 15వేల మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్టు చెప్పారు.

సమస్యలొస్తే గందరగోళపడకు. నువ్వు విజయం సాధించవలసిన పరీక్షలుగా భావించి వాటిని ఎదుర్కో. -మార్క్స్


సంపాదకీయం

జైత్రయాత్ర

రైతాంగ ఉద్యమాల సెగ పాలకులకు తాకడం మొదలైంది. లాంగ్‌మార్చ్ విజయం సాధించింది. జైత్రయాత్రగా నిలిచింది. రైతాంగ సమస్యలు విస్మరిస్తే కర్షకులు కదనరంగంలోకి వచ్చి పాలకుల పనిపడతారని గమనించాలి. పాలకులు లాంగ్‌మార్చ్‌ని ఒక హెచ్చరికగా భావించాలి.

గోదావరి నాసిక్‌లో చిన్నధారగా మొదలవుతుంది. అనేక వాగులు, వంకలు, నదులను తనలో కలుపుకుంటూ ముందుకు సాగుతుంది. మహారాష్ట్ర రైతాంగ పాదయాత్ర కూడా గోదావరి పుట్టిన దగ్గరే అంకురించింది. 25వేల మందితో ప్రారంభమైంది. 180 కిలోమీటర్లు 'లాంగ్ మార్చ్'గా సాగింది. మధ్యలో అనేకమంది అన్నదాతలను కలుపుకున్నది. ప్రవాహంగా పరుగులు తీసింది. ఆరు రోజులు కొనసాగిన ఉద్యమం ఉప్పెనలా మారింది. ఎర్ర సముద్రమై ముంబయి నగరాన్ని ఆవహించింది. అరుణ కిరణాలు కెరటాల్లా ఎగిసి పడ్డాయి. లాంగ్‌మార్చ్ దేశాన్ని ఆకర్షించింది. చరిత్ర సృష్టించింది. కర్షకులు రాత్రి మాత్రమే కలిసి ఉంటారు. పగలంతా భూమితో పెనవేసుకుని ఉంటారు. సంపద సృష్టిస్తారు. ఆ భూ సంబంధమే రాత్రింబవళ్లూ రైతులను కలిసి ఉండేలా చేసింది. భానుడి భగభగలు బుసలు కొడుతున్నా, ఎండలు మండుతున్నా, కాళ్లకింద భూమి సలసల కాలుతున్నా, పట్టుదల వీడలేదు. సంకల్పం సడలలేదు. కాలినడక మానలేదు, లక్ష్యం ముందు ఎలాంటి ఆటంకాలు నిలువలేదు. రైతుల పట్టుదల ముందు అన్నీ దిగదుడుపే. వృద్ధులూ మహిళలూ వయస్సు పరిమితులను సైతం లెక్కచేయకుండా పాల్గొన్నారు. అభినందనలు, అభివందనాలు, లాంగ్ మార్చ్‌కి జేజేలు.

అన్నదాతల అభిలాషలు పాలకుల వాగ్దానాలు ఎండమావులైనాయి. నిహారికలై కరిగిపోతుంటే కర్షకునికి కన్నీళ్లే మిగిలాయి. ఇలా ఎన్నేండ్లు? చింతిస్తున్న సమయంలో కదనానికి కదలాలని పిలుపునిచ్చింది అఖిలభారత కిసాన్‌సభ (ఏఐకెఎస్). సమరానికి సన్నద్ధం కావాలనీ మేల్కొల్పింది. జాగరూకులైన జనం నెత్తిన టోపీ, చేతిలో జెండా, సంకలో సంచితో స్రవంతిలా సాగారు. అకాల వర్షాలతో వడగండ్ల వానకు లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. అన్నదాతలు కడగండ్ల పాలయ్యారు. 19 జిల్లాల్లో రబీపంట తుడిచిపెట్టుకుపోయింది. రుణమాఫీకి ప్రకటనలు చేసిన పాలకులు పట్టించుకోలేదు. నదుల అనుసంధానంలో నష్టపోయిన రైతులను ఆదుకోలేదు. ఆత్మహత్యలకు పాల్పడిన అన్నదాతల కుటుంబాలను ఆదరించలేదు. ఆటంకాలను అధిగమించి పంట పండించిన రైతుకు మార్కెట్లో గిట్టుబాటు ధర ఒట్టిమాటే అయింది. మార్కెట్ మాయ నియంత్రణలో పాలకులు విఫలమయ్యారు. వ్యవసాయరంగం సంక్షోభంలో పడింది. రైతులు అగాథంలో పడ్డారు. గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్థమైంది. అంతర్జాతీయ ధరల హెచ్చుతగ్గుల ప్రభావం భారతీయ రైతాంగం మీద పడింది. ఏండ్లకు ఏండ్లుగా రైతులు అటవీ భూములను దున్నుకుంటున్నారు. అలాంటి పోడు చేసుకుంటున్న సాగుదారులకు పట్టాలివ్వలేదు. బీజేపీ పార్లమెంటు సభ్యురాలు లాంగ్‌మార్చ్‌ని అవహేళన చేయాలని చూసారు. మహారాష్ట్ర ప్రభుత్వం లాంగ్‌మార్చ్‌ని ముందు నిరోధించాలని చూసింది.



కానీ సాధ్యం కాలేదు. పాదయాత్ర రాజకీయ లబ్దికోసం కాదు, రైతుల కోసం. ఇది రైతులందరి ఉద్యమం అని ప్రకటించటం గమనార్హం. అన్నదాతల ఆక్రందనా, ఆగ్రహాన్నీ ఆచరణలో చూసిన ప్రభుత్వం రైతుల అన్ని కోరికలూ నెరవేర్చటానికి దిగొచ్చింది. నాయకులతో చర్చలు జరిపింది. రాతపూర్వక ఒప్పందం చేసుకుంది. స్వాతంత్ర్య భారతంలో గానీ, స్వాతంత్ర్య పోరాటంలో గాని ఇలాంటి ఉద్యమం జరగలేదు. లాంగ్‌మార్చ్ చరిత్రలో మైలురాయిగా మిగిలిపోతుంది. పోరాటాలకు స్ఫూర్తి నిస్తుంది. ఇచ్చిన మాటకూ చేసుకున్న ఒప్పందాలకూ పాలకులు కట్టుబడి ఉండాలి.

కర్షకులు కదలటం పాలకులు సమస్యల్ని పరిష్కారిస్తామనడం ఒక ఎత్తు అయితే, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నడవడం, క్రమశిక్షణ పాటించడం మరోఎత్తు. రోజుకు 30 కి.మీ. నడుస్తూ రోడ్డుపక్కనే పడుకోవటం అత్యంత ప్రత్యేకతగా నిలిచింది. మొదట ముంబయి వాసులు కలవరపడ్డారు. విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న సమయం... లాంగ్‌మార్చ్ సాగడంతో సందిగ్ధంలో పడ్డారు. పిల్లల పరీక్షలు రైతుసంఘం దృష్టిలో పెట్టుకున్నది. పాదయాత్రలో మార్పులు చేసుకుంది. ఉదయం 11 గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుందని ప్రకటించింది. ప్రజల అవసరాలనూ గుర్తించింది. ప్రజలలో ఇది మంచి ప్రభావాన్ని కలిగించింది. సంఘీభావం వెల్లివిరిసింది. ముంబయి వాసులు అన్నదాతలకు అందించిన ఆదరణ అంతా ఇంతా కాదు. కర్షకులను అక్కున చేర్చుకున్నారు. గుండెలకు హత్తుకున్నారు. అర్ధరాత్రి వరకు ముంబయి చేరుకుంటున్న రైతులకు నీళ్ల బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, ఇతర ఆహార పదార్థాలు అందించారు. పండ్లు పంచిపెట్టారు. చెప్పులు అందజేశారు. నడకలో గాయాలైన వారికి డాక్టర్లు సేవలు చేశారు. దేశానికి అన్నం పెడుతున్న రైతు కష్టాల్లో ఉంటే చూడలేకపోయారు. రాజకీయ పార్టీలు కూడా రైతాంగ ఉద్యమానికి దూరంగా ఉండలేకపోయాయి. మద్దతు తెలపకపోతే ఒంటరి పాలవుతామని భావించాయి. వరుసకట్టి సంఘీభావం తెలిపారు. రైతాంగ ఉద్యమాల సెగ పాలకులకు తాకడం మొదలైంది. లాంగ్‌మార్చ్ విజయం సాధించింది. జైత్రయాత్రగా నిలిచింది. రైతాంగ సమస్యలు విస్మరిస్తే కర్షకులు కదనరంగంలోకి వచ్చి పాలకుల పనిపడతారని గమనించాలి. పాలకులు లాంగ్‌మార్చ్‌ని ఒక హెచ్చరికగా భావించాలి.

తెలంగాణ భూమిపుత్రుల లాంగ్‌మార్చ్ ఎప్పుడు?



ఎన్. వేణుగోపాల్

మహారాష్ట్రలో పేద రైతులు జరిపిన ఏడు రోజుల, 180 కి.మీ నాసిక్-ముంబాయి యాత్ర ఇవాళ దేశంలోని రాజకీయార్థిక సంక్షోభాన్ని, ముఖ్యంగా వ్యవసాయరంగ సంక్షోభాన్ని ఆలోచనాపరులందరి ముక్కు మీద గుద్ది చూపుతున్నది. ఆ లాంగ్ మార్చ్ గురించి సామాజిక మాధ్యమాలలో హోరెత్తుతున్నా, మొదట ఎంత మాత్రం పట్టించుకోకుండా, విస్మృతిలోకి నెట్టివేయదలచిన ప్రధానస్రవంతి ప్రచార మాధ్యమాలు కూడ యాత్ర ముంబాయి చేరేసరికి పట్టించుకోక తప్పలేదు. ముంబాయి రహదారుల మీద లక్ష పగిలిన పాదాల క్రమశిక్షణాయుతమైన, ఆవేదనా భరితమైన కవాతు, యాభైవేల గళాలు నినదించిన జీవన ఆకాంక్షలు దేశపు అంతరాత్మను తట్టి లేపాయి. ఇవాళ దేశవ్యాప్తంగా ఈ లాంగ్ మార్చ్ గురించి తరతమ స్థాయిల్లోనైనా, భిన్న స్వరాలతోనైనా మాట్లాడని వారు లేరు. మూడు నాలుగు దశాబ్దాలుగా రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని, గ్రామీణ వ్యవస్థను కబళిస్తున్న మహమ్మారి ఎట్టకేలకు పట్టణ సమాజం దృష్టికి వచ్చింది.

తెలంగాణ ప్రభుత్వ చరిత్ర చూస్తే అసలు ఆందోళనకారులు పాదయాత్ర చేయడం అలా ఉంచి, రహదారి ఎక్కకుండానే ఉక్కుపాదం మోపేటట్టు కనబడుతున్నది. కాని చెప్పులు లేని, నెర్రెలు విచ్చిన, పుండ్లు పడిన, నెత్తురు పారిన పాదాలు తమ శక్తి తెలుసుకుని ఊరేగింపుగా నడిచిననాడు ఎన్ని ఉక్కుపాదాలైనా, ఎంత అధికారదౌర్జన్యమైనా ఓడిపోక తప్పదని చరిత్ర ఎన్నోసార్లు నేర్పింది.

మహారాష్ట్రలోని 135 గ్రామాలకు చెందిన పేద రైతులు భారత కమ్యూనిస్టు పార్టీ - మార్క్సిస్టు అనుబంధ సంస్థ అఖిల భారత కిసాన్ సభ నేతృత్వంలో నాసిక్ నుంచి మార్చ్ 5న ఈ యాత్ర ప్రారంభించారు. మొదట కొన్ని వేల మందితో ప్రారంభమైన ఈ యాత్ర ముంబాయికి చేరేటప్పటికి నలభై, యాభై వేల మందికి విస్తరించింది. అధికార పక్షమైన భారతీయ జనతా పార్టీ మినహా దాదాపు అన్ని రాజకీయ పక్షాలూ, చివరికి అధికార ఐక్య సంఘటనలో భాగస్వామి అయిన శివసేన కూడ ఈ యాత్రకు వాస్తవంగానైనా, నటనగానైనా మద్దతు ప్రకటించక తప్పలేదు. ప్రభుత్వం హడావిడిగా రైతుల డిమాండ్లు చర్చించడానికి ఆరుగురు మంత్రులతో ఉపసంఘాన్ని నియమించింది. రైతుల యాత్ర ఆజాద్ మైదాన్ నుంచి శాసనసభ దగ్గరికి వెళ్లకుండా ఆపడానికి ప్రభుత్వం పోలీసులనూ, సీఆర్పీనీ, రయట్ కంట్రోల్ ఫోర్స్‌లనూ భారీగానే వినియోగించింది. కాని ప్రజాశక్తి ముందు ఏ అధికారశక్తీ నిలబడజాలదన్న చారిత్రక సత్యాన్ని రుజువు చేస్తూ రైతుల పాదయాత్ర నిరాటంకంగా ఆజాద్ మైదాన్ చేరింది.

చివరికి సోమవారం ముంబాయి ఆజాద్ మైదాన్‌లో రైతుల సభ సమయానికి ప్రభుత్వం దిగివచ్చిందనీ, రైతుల కోర్కెలు నెరవేర్చడానికి తల ఒగ్గిందనీ, రైతుల తిరుగు ప్రయాణానికి రైళ్ళు ఏర్పాటు చేసిందనీ కొందరు సంతృప్తి కూడ ప్రకటిస్తున్నారు. ఇక దీనితో రైతాంగ సమస్య పరిష్కారం జరిగిపోయినట్టేనని అల్పసంతోషం ప్రకటిస్తున్నవారు కూడ ఉన్నారు. ఈ యాత్ర విజయం సాధించిందా లేదా, ప్రభుత్వం తన వాగ్దానాలను అమలు చేస్తుందా, గతంలో సవాలక్ష సార్లు చేసినట్టే ఈసారి వాగ్దానాలను కూడ తుంగలో తొక్కుతుందా భవిష్యత్తు నిర్ధారిస్తుంది.

అయితే, ఇవాళ మహారాష్ట్ర రైతులు లేవనెత్తిన డిమాండ్లు కేవలం వారికి మాత్రమే వర్తించేవి కావు, అవి కొంచెం అటూఇటూగా దేశవ్యాప్తంగా రైతులందరికీ వర్తించేవి. వ్యవసాయంలో పెట్టుబడి పెరిగిపోవడం, పెట్టుబడికి తగిన ప్రతిఫలం కాదు, కనీస మిగులు కూడ రాకపోవడం, రైతుల రుణభారం పెరిగిపోయి, అది ఆత్మహత్యలకు దారి తీయడం దేశవ్యాప్త రైతాంగ సమస్యలే. ఆ చివరి పరిణామమైన రైతుల ఆత్మహత్యల సంఖ్యలో మొదటి స్థానంలో ఉన్న మహారాష్ట్రకు ఆ డిమాండ్లు ఎంత వర్తిస్తాయో, రెండో స్థానంలో ఉన్న తెలంగాణకూ అంతే వర్తిస్తాయి. మహారాష్ట్ర రైతుల డిమాండ్లలో ఒకటో రెండో స్థానిక, భౌగోళిక, రాజకీయార్థిక కారణాలవల్ల మారవచ్చు గాని స్థూలంగా తెలంగాణ రైతుల డిమాండ్లూ, ఇతర ప్రాంతాల రైతుల డిమాండ్లూ కూడ అవే.

ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న అటవీ భూముల మీద తమకు హక్కులు కల్పించాలని, అటవీ హక్కుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, వ్యవసాయోత్పత్తులకు మెరుగైన కనీస గిట్టుబాటు ధరలను ప్రభుత్వమే ఇవ్వాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, ప్రకృతి వైపరీత్యాల నుంచి మెరుగైన భద్రత కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు పెన్షన్లు ఇవ్వాలని, ప్రభుత్వం వాగ్దానం చేసిన రైతు రుణ మాఫీలను బేషరతుగా, సక్రమంగా అమలు చేయాలని, 2016 పెద్దనోట్ల రద్దు వల్ల రైతులకు కలిగిన ఆర్థిక నష్టాలకు పరిహారం ఇవ్వాలని. గత నెలలో కురిసిన అకాల వర్షాలకు, వడగళ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.40వేలు నష్టపరిహారం ఇవ్వాలని మహారాష్ట్ర రైతుల పాదయాత్ర డిమాండ్ చేసింది.



వీటిలో చివరి డిమాండ్ ఒక్కటే మహారాష్ట్రకు స్థానికంగా పరిమితమైనది. మిగిలినవన్నీ తెలంగాణ రైతాంగానికి, వ్యవసాయ రంగానికి కూడ వర్తించేవే. వాటిలో ఒక్కొక్కటీ తెలంగాణకు ఎంతగా వర్తిస్తాయో, తెలంగాణలో కూడ ఒక రైతాంగ లాంగ్ మార్చ్ జరపవలసిన అవసరం ఎంత ఉన్నదో వివరంగా రాయవచ్చు. ఇక్కడ ఒకటి రెండు సమస్యలను మాత్రం చూద్దాం.

అంతకుముందు వలసవాద పాలన నాటి నుంచీ వచ్చిన అటవీ చట్టాలన్నీ కూడ అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజల, ఆదివాసులకు అడవి మీద ఉండే హక్కులను గుర్తించలేదనే అవగాహనతో 2006 అటవీ హక్కుల చట్టం వచ్చింది. అది అటవీ ప్రాంతాలలో తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమి మీద ఆదివాసులకు హక్కునిచ్చింది. ఆ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని, ఫారెస్టు, రెవెన్యూ, పోలీసు అధికారులు, ప్రభుత్వం తమ హక్కులను కొల్లగొడుతున్నారని, తమను అక్రమంగా నిర్వాసితులను చేస్తున్నారని, ఇప్పటికైనా ఆ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని ఆదివాసులు ప్రకటిస్తున్న కోరికనే నాసిక్ - ముంబాయి పాదయాత్ర వ్యక్తీకరించింది. తెలంగాణ ప్రభుత్వం గత నాలుగేండ్లలో అటవీ హక్కుల చట్టాన్ని

తెలంగాణార్థం

అమలు చేయకపోవడం మాత్రమే కాదు, ఎన్నోసార్లు, ఎన్నో పేర్ల మీద ఉల్లంఘించింది. హరితహారం పేరు మీద, అభివృద్ధి పథకాల పేరు మీద అటవీ భూములను ఆక్రమిస్తూ, అక్కడి ఆదివాసులను నిర్వాసితులను చేసింది. అన్నిటికన్న ఘోరంగా, 2005 కన్న ముందు నివాసం ఉన్న, రేషన్ కార్డు, పాఠశాల, ప్రభుత్వ బోరు బావులు, ఇంటి నంబర్లు వంటి ప్రభుత్వ గుర్తింపులన్నీ ఉన్న ఆదివాసులను అక్రమ ఆక్రమణదారులుగా ముద్రవేసి తొలగించడం చట్ట వ్యతిరేకం అయినప్పటికీ, మహా ఘనత వహించిన తెలంగాణ ప్రభుత్వం మొన్నటికి మొన్న జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో జలగలంచలో ఆదివాసిగూడెం మీద బుల్డోజర్లతో దాడి చేసి గుడిసెలు ధ్వంసం చేసింది. ఆదివాసి స్త్రీలను చెట్టుకు కట్టి హింసించింది. వారి సామాన్లు ధ్వంసం చేసింది. వారిని వారి నివాసస్థలం నుంచి వెళ్లగొట్టింది. ఈ చర్యను హైకోర్టు ఖండించి, ఆదివాసులకు వారి స్వస్థలంలోనే పునరావాసం కల్పించాలని ఆదేశించిన తర్వాత, స్వయంగా ముఖ్యమంత్రి శాసనసభలో ఆ విధ్వంసాన్ని సమర్థించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ భూముల అన్యాక్రాంతం, అభివృద్ధి పథకాల పేరు మీద ఆక్రమణ, ఆదివాసుల హక్కుల అణచివేత విస్తృతంగా సాగిపోతున్నాయి.

తెలంగాణ రైతాంగ సమస్యలలో ముఖ్యమైనదీ, మహారాష్ట్ర ఆందోళనలో కూడ వ్యక్తమైనదీ రైతుల రుణమాఫీ సమస్య. తెలంగాణ రాష్ట్ర సమితి ఎన్నికల ప్రణాళికలో ప్రతి రైతుకూ లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తానని వాగ్దానం చేసింది. కానీ అధికారానికి వచ్చిన తర్వాత, రైతుల రుణాలను పునర్నిర్వచించింది. రైతు తీసుకున్న రుణానికి ఇది వర్తించదనీ, పంట కోసం తీసుకున్న రుణానికే వర్తిస్తుందనీ మెలిక వేసింది. అంతమాత్రమే కాదు, లక్ష రూపాయల రుణాన్ని ఒకేసారి మాఫీ చేయడం సాధ్యం కాదని, నాలుగేండ్ల పాటు నాలుగు వాయిదాలలో మాఫీ చేస్తాననీ కొత్త వాదన మొదలు పెట్టింది. అప్పుల్లో మిగిలిపోయిన భాగం మీద ఏ ఏటికాయేడు వడ్డీ భారం తడిసి మోపెడు కావడం, అప్పు పూర్తిగా తీరకపోవడం వల్ల బ్యాంకులు కొత్త అప్పులు ఇవ్వకపోవడం వంటి కొత్త సమస్యలు రైతాంగాన్ని చుట్టుముట్టాయి. అప్పులో కొంత భాగం అలాగే ఉండిపోవడం వల్ల రైతులు పంట బీమా సౌకర్యానికి అర్హత కూడ కోల్పోయారు. ప్రకృతి కారణాల వల్ల పంటలు నష్టపోయిన సందర్భాల్లో కూడ రైతులకు పరిహారం అందలేదు. పదహారు వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేశానని, ముప్పై ఐదు లక్షల మంది రైతులు లబ్ది పొందారని ప్రభుత్వం ఊదర కొట్టుకోవడానికి పనికి వచ్చింది తప్ప వాస్తవంగా ఈ పథకంతో రైతులకు జరిగిన చెప్పుకోదగిన మేలేమీ లేదు. అలాగే రుణ మాఫీ అనేది వ్యవస్థాగత రుణానికే వర్తిస్తుంది గాని, మన గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల పనితీరు వల్ల, సాగుదారులలో ఎక్కువమంది కౌలుదారులు కావడం వల్ల వారు తీసుకునే రుణాలు వడ్డీవ్యాపారుల దగ్గర, పెత్తందార్ల దగ్గర తీసుకునే వ్యవస్థేతర రుణాలే గాని వ్యవస్థాగత రుణాలు కావు. అందువల్ల గణనీయభాగానికి రుణమాఫీ పథకం వర్తించనే లేదు.

ఇక మహారాష్ట్ర రైతులు కోరుతున్న స్వామినాథన్ కమిషన్ సిఫారసులు మాత్రమే కాదు, ఉమ్మడి రాష్ట్ర వ్యవసాయ రంగానికి సంబంధించి జయతీ ఘోష్ కమిషన్, కోనేరు రంగారావు కమిషన్ ఇచ్చిన సిఫారసులు కూడ ఉన్నాయి. ఈ సిఫారసులన్నిటినీ అన్ని ప్రభుత్వాలూ ప్రదర్శనా వస్తువులుగా వాడుకుంటున్నాయి గాని, రైతాంగానికి, వ్యవసాయరంగానికి మేలు చేసే సిఫారసులను అమలు చేయడానికి ఎన్నడూ పూనుకోలేదు. గత నాలుగేండ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో అసలు ఈ పాత కమిషన్ల సిఫారసుల ప్రస్తావననైనా ప్రభుత్వం చేయడం లేదు. అలాగే పెద్దనోట్ల రద్దు వల్ల రైతాంగానికి జరిగిన నష్టానికి పరిహారం ఇమ్మని మహారాష్ట్ర రైతాంగం అడుగుతున్నారు గాని, పెద్దనోట్ల రద్దును అత్యుత్సాహంగా సమర్థించిన తెలంగాణ ప్రభుత్వం ఆ చర్య వల్ల రైతాంగం, ప్రజలు కష్టనష్టాలు భరించవలసి వచ్చిందని అంగీకరించడానికే సిద్ధంగా లేదు. కాంట్రాక్టర్లకు ప్రజాధనం దోచిపెట్టడానికి డిజైనింగ్, రీడిజైనింగ్ చేసిన నీటిపారుదల సౌకర్యాలనే రైతాంగం ముందున్న అన్ని సమస్యలకూ ఏకైక పరిష్కారంలా, సర్వరోగ నివారిణిలా చూపడమే వ్యవసాయం గురించి పట్టించుకోవడం అనుకుంటున్నది. ఆశ్రితులకు ప్రభుత్వ సబ్సిడీ మీద ట్రాక్టర్లు కట్టబెట్టి అదే వ్యవసాయరంగానికి మేలు అనుకొమ్మంటున్నది.

ఒక్కమాటలో చెప్పాలంటే, తమ సమస్యలను లోకం దృష్టికి తేవడానికి మహారాష్ట్ర రైతాంగం చేసినటువంటి ప్రయత్నం చేయవలసిన అవసరం తెలంగాణ రైతాంగానికి కూడ దానితో సమానంగానో, ఎక్కువగానో ఉంది. భవిష్యత్తులో అమలు చేసినా చేయకపోయినా కనీసం ఇప్పటికి వాగ్దానం చేసి ఆందోళనకారులను చల్లబరచాలని మహారాష్ట్ర ప్రభుత్వం అనుకుంది. కాని తెలంగాణ ప్రభుత్వ చరిత్ర చూస్తే అసలు ఆందోళనకారులు పాదయాత్ర చేయడం అలా ఉంచి, రహదారి ఎక్కకుండానే ఉక్కుపాదం మోపేటట్టు కనబడుతున్నది. కాని చెప్పులు లేని, నెర్రెలు విచ్చిన, పుండ్లు పడిన, నెత్తురు పారిన పాదాలు తమ శక్తి తెలుసుకుని ఊరేగింపుగా నడిచిననాడు ఎన్ని ఉక్కుపాదాలైనా, ఎంత అధికారదౌర్జన్యమైనా ఓడిపోక తప్పదని చరిత్ర ఎన్నోసార్లు నేర్పింది.

సెల్: 9848577028

మెయిల్ @ నవతెలంగాణ

ఈ-పాస్.. ఎవరి కోసం


పౌరసరఫరాల శాఖలో ఇటీవల ఈపాస్, ఐరీష్, సాంకేతిక పదాలు పరుగులు పెడుతున్నాయి. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్తున్నామంటున్నారు అధికారులు. ఇది ఎవరి కోసం..? ఆధునిక టెక్నాలజీ అనేది ప్రజలకు ఉపయోగపడాలి... వాస్తవానికి ఏం జరుగుతోంది.. అధికారులు ఏం చెబుతున్నా రన్నదే ఇక్కడ ప్రశ్న. అయితే, అక్రమాలను అడ్డుకునేందుకు అని ప్రభుత్వం చెబుతున్నా, క్రమంగా రేషన్‌ను పేదలకు దూరం చేయడంలో భాగమే.

ఈపాస్ ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేసి ఫిబ్రవరి నెల వరకు రేషన్‌లో ప్రభుత్వానికి 578 కోట్ల ఆదాయాన్ని మిగిల్చారంట! అంటే, అక్రమాలను ఏ లెక్కన కట్టారో పౌరసరఫరాల శాఖ చెప్పాలి.? ప్రభుత్వానికి మిగులు సరే..! ఎంతమంది వృద్ధులు, నిరుపేదలు రేషన్ బియ్యం అందక పస్తులు ఉన్నారో చూడాలి కదా. రేషన్‌ను బడుగులకు దూరం చేసే దారిలో భాగంగా ఒక్కో అడుగు వేస్తూ కదులుతోంది ప్రభుత్వం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనే సిగ్నల్ సమస్యతో సతమతమవుతుంటే, మారుమూల గ్రామాల్లో ఈపాస్ యంత్రాలు ఎలా పనిచేస్తాయో పాలకులే చెప్పాలి. గడిచిన నాలుగు నెలల్లో ఈపాస్‌ను అమలు చేసిన జిల్లాల్లో సిగ్నల్ సమస్య, వేలిముద్రలు పడక ఎంతమంది రేషన్ తీసుకోలేదో చెప్పకుండా.. ఈ సాంకేతికత వల్ల ప్రభుత్వానికి ఆదాయాన్ని మిగిల్చామంటున్నారు పౌరసరఫరాల శాఖ కమిషనర్. ఈపాస్ యంత్రాలను పట్టుకుని డీలర్లు చెట్టూ.. పుట్టల చుట్టూ పరుగులు పెడుతున్నారు. మిద్దె, మేడ ఎక్కి యాంటెనాలు పట్టుకుని సిగ్నల్ కోసం కుస్తీలు పడుతున్నారు. గతంలో వృద్ధులు, మహిళలు తమ కార్డులను ఇతరులకు అప్పగించి బియ్యం తెప్పించుకొనేవారు. ఈపాస్ యంత్రాలొచ్చాక లబ్దిదారులే వెళ్లాల్సి ఉండటంతో వారు నానా పాట్లు పడుతున్నారు. రెండు మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లలేని పరిస్థితి. ఎలాగోలా దుకాణానికి చేరుకున్నా అక్కడ సిగ్నల్ రాక లైన్‌లో నిలబడలేక ఇబ్బందులు పడుతున్నారు.

ఈపాస్ యంత్రాల సిగ్నల్ లేక రోజులో ఒక్కో రేషన్ షాపులో కనీసం 20 మందికి కూడా రేషన్ బియ్యం అందని పరిస్థితి. దీనికితోడు ప్రతి నెలా 15వ తేదీ లోపే సరుకులు ఇస్తామని, ఆ తర్వాత మిగిలినదంతా వెనక్కి తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. నాలుగైదు తేదీలు వచ్చేవరకు గ్రామాలకు రేషన్ సరుకులు అందడం లేదు. మార్చి నెలలో అయితే కొన్ని గ్రామాల్లో 13వ తేదీ వరకు కూడా సరుకుల పంపిణీ మొదలెట్టలేదు. రెండు రోజుల్లో ఆయా డీలర్ల పరిధిలో ఉన్న లబ్దిదారులందరకీ సరుకులు పంపిణీ చేయడం సాధ్యమా?. ఈ విధానంపై ప్రభుత్వం పునరాలోచించాలి.

– సిరి, హైదరాబాద్.

మట్టి పాదాల మహా సందేశం



డాక్టర్ ప్రసాదమూర్తి

ఆదివారం రాత్రి, అంటే మార్చి 11వ తేదీ రాత్రి ముంబైలో జె.జె.ఫ్లైవోవర్ ఉన్నట్టుండి ఒక కాంతి ప్రవాహంలా మారిపోయింది. కెరటాలు కెరటాలుగా ధగధగల శోభతో అది ఆ వాణిజ్య నగరం నడుం చుట్టూ ఎర్రగా చుట్టుకుని పక్కనే వున్న సముద్రాన్ని చుట్టం చూపుగా పలకరించింది. ఆ దృశ్యానికి మురిసిపోయిన ఆకాశం ఎర్రని నక్షత్రాలు పొదిగిన టోపీలా నగరం తలమీద వాలిపోయింది. ఇదంతా కాళ్ళకి చెప్పులు.. తల మీద గొడుగు.. వొంటి మీద సరైన గుడ్డలు కూడా లేని అసహాయ కిసాన్ బంధువులు తలపెట్టిన మహాయజ్ఞంలో శిఖరాయమాన ఘట్టంలో ఒక మచ్చు తునక మాత్రమే.

అక్కడ పిడికెడు మట్టి కూడా పొద్దుపొడుపు పువ్వై విచ్చుకుంటుంది. మరాఠా కిసాన్ సోదరులారా మీ నడక.. మీ గాయం.. మీ సాహసం.. మీ త్యాగం వృథా కావు. మీరు నడిచిన దారి పొడవునా రోజుకో కొత్త సూర్యుడు ఈ దేశానికి కొత్త దారి చూపిస్తూనే వుంటాడు. సకలావయవాలు.. సదుపాయాలూ ఉన్న సమస్త దేశ వాసులకు మీ నగ్నపాదాలతో మీరిచ్చిన సందేశమే శిరోధార్యం. మీ ఎర్రెర్రని పాదాలకు దండాలు.

వాస్తవానికి మార్చి 6వ తేదీన నాసిక్‌లో భూమిని చీల్చుకుని కొన్ని పాదాలు మొలకెత్తాయి. అటు చూస్తే తీరని అప్పులు.. ఇటు చూస్తే బిడ్డల ఆకలి.. ఎటు చూసినా దిక్కు తోచని బతుకు ఎడారి. ఐదేండ్లకో సారి కురిసే వాగ్దానాల వర్షం మండిపోతున్న తమ జీవితాల మీద చరచరా కురిసి చురచురా ఆవిరైపోవడమే తెలుసు. కడుపు మండి.. పొలాలు ఎండి.. ఎముకలు పగలి.. జీవితాలు కుళ్ళి ఎప్పుడైనా నాలుగు పాదాలు కలిసి రోడ్డెక్కితే అప్పటికప్పుడే మళ్లీ వాగ్దానాలు. మళ్ళీ ఆశ. మళ్ళీ పగుళ్ళిచ్చిన కాళ్ళతో పగుళ్ళిచ్చిన పొలాల్లోకి కప్పులు లేని గుడిసెల్లోకి.. పేగులు ఖాళీ చేసిన పొట్టల్లోకి ముడుచుకుపోవడమే. ఎన్నాళ్ళిలా.. ఎన్నేళ్ళిలా..? లాభం లేదు. విత్తనాల్లాగా బతుకు కూడా పురుగులు పట్టి పుచ్చిపోయింది. ఈ నేలలో తమను తాము తలకిందులుగా పాతుకుంటే తప్ప ఈ దేశంలో మొలకెత్తాల్సినవి మొలకెత్తవు. అవును పాదాలే మొలకెత్తాలి. పాదాలే. మట్టి పాదాలు. భూగోళం ఈ చివర నుంచి ఆ చివర దాకా శతాబ్దాలుగా పరుగులు తీసిన పాదాలు. మట్టి పిసికి.. మట్టిలో కలలు కలిపి.. నెత్తురు చెమట ఎరువు చేసి యుగాలు సాగు చేసిన ఫలితంగా దేశం బహుమానంగా మిగిల్చిన నగ్నత్వానికి నమస్కారం పెడుతున్న పాదాలు. ఎండు గడ్డి పరకలు కూడా ఎర్రని కత్తుల్లా కోసి పారేసిన పాదాలు.

నాసిక్‌లో కడసారి తెగింపుతో మట్టిని చీరి చీరి పొద్దుపొడుపులా పొడుచుకొచ్చిన పాదాలు ఒక్కసారిగా కదిలాయి. కదలడం తప్ప మరో గత్యంతరం లేక కదిలాయి. వెనక వదిలేస్తున్నందుకు బాధపడ్డానికి వెనకేమీ మిగలని పాదాలు. నెత్తిమీద మోసుకుపోవడానికి మెతుకు లెండిన కుండలు.. డొక్కలెండిన బిడ్డలు తప్ప మరేమీ మిగలని పాదాలు. వెనక శూన్యం ముందు శూన్యం. ఎటు పోవాలో తెలీని దైన్యం. అయినా ముందుకే పోవడంలో ఒక అర్థం ఉందనుకుని నమ్మి ముందుకు కదిలిన పాదాలు. గడ్డలు కట్టిన చీకటిలాంటి పాదాలు. వెలుగు కోసం కొండలనైనా ఢీకొట్టాలని నిర్ణయించుకున్న పాదాలు. దేశం దేశమే తమకు అప్పుపడిన చరిత్రను కానలేని నిస్సహాయ పాదాలు, అప్పు మాఫీ చేయాలని పాలకులను ప్రాధేయపడ్డానికి కదిలాయి. తరాలుగా ఏ మట్టిని కప్పుకుని ఏ మట్టికి పరిమళమై నిలిచారో ఆ మట్టికి తమను హక్కుదారులుగా ప్రకటించాలని పాలకుల పాదాలు పట్టకోడానికి కదిలిన పాదాలు. 180 కి.మీ. ఒక లెక్క కాదు. కానీ ఓ లెక్కప్రకారం కదిలాయి. ఆకలేస్తే.. దాహమేస్తే.. నిద్ర వస్తే.. పాదాలు బొబ్బలెక్కి చర్మాలు పొరలు పొరలుగా ఊడిపోతే నడిచే దారి పక్కే మట్టిపక్కలు పరచుకున్నారు. దొరికిన కాయోపండో పంచుకున్నారు. ఏ పుణ్యాత్ములో దయతల్చితే గుక్కెడు నీళ్ళు కడుపుల్లో పోసుకున్నారు. మండుటెండో.. చీకటో.. చలో.. అన్నీ తమతో పాటు తమకు మద్దతుగా కలసివచ్చిన చుట్టాలే అనుకున్నారు.

ఒక్కో పాదం ఒక్కో అగ్నిగుండమై నడిచింది. మైలు రాళ్ళు వారి పాదాలకు వందనాలు చెల్లించి చకచకా వెనక్కి తప్పుకున్నాయి. చర్మం వడలి.. ఎముకలు సడలి.. కండ్లు మసకబారిన వారు పండు ముసలి వారు.. నిండు యవ్వనాల తరంగాలైన వైనం చూసి కాలం సలాం చేసింది. ఆకలి మరిచి నిద్ర మరిచి భవిష్యత్తు ఏమవుతుందో అన్న భయం మరిచి వారు దారి పొడవునా ఉరుకుతూ నృత్యాలు చేస్తూ సాగితే నింగీ నేలా ఏకమై తప్పెట్ల దరువులు వేశాయి.

అవును ఇది నిజంగా అన్నదాతల మట్టిపాదాల మహా ప్రస్థానం. చరిత్రలో



కనీవినీ ఎరగని ఆకలి ప్రస్థానం. నేతల గుండెల్లో కనపడని వాతల్లా మిగిలిపోయే మట్టి మనుషుల మరో ప్రస్థానం. అఖిల భారత కిసాన్ సభ జెండా కింద వేలాదిగా పోగైన చరిత్రాత్మక ప్రస్థానం. గతంలో మాదిరిగానే ఆదిలోనే అడ్డుకోవాలని పాలకులు విశ్వయత్నాలు విఫల యత్నాలు సాగించారు. మీ డిమాండ్లు నెరవేరుస్తామన్నారు. మీ కలలు పండిస్తామన్నారు. అడుగులు ముందుకు కదపొద్దని వారించారు. ఇదొక రాజకీయ యాత్ర అని స్వార్థపూరిత యాత్ర అని వాచాలత్వంతో కొట్టిపారేయాలనుకున్నారు అధికార కాషాయ ప్రభువులు. ఎవరో ఎర్ర జెండాల వారు ఎగదోస్తే మండిన మంటగా వర్ణించాలని చూశారు. లేదు ఆకాశం ఒక్క సారిగా ఊడిపడి భగ్గుమన్నట్టు రైతన్నలు ఆగ్రహొదగ్రులై ముందుకే కదిలారు.

దారి తప్ప లేదు. క్రమశిక్షణ తప్ప లేదు. ఎవరికీ అడ్డంకి కాలేదు. దాదాపు 200 కి.మీ. సాగిసాగి నడిచి నడిచి పగిలిన పాదాలు ముంబై చేరితే ఆజాద్ మైదానం పులకించిపోయింది. ఒకటే ఆశ. మా అప్పులు మాఫీ చేయండి. మా భూములు మాకివ్వండి. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయండి. జీవితాలను చెమట చుక్కలుగా ధారపోసి పండించిన పంటకు కనీస మద్దతు ధర ప్రకటించండి. అయ్యా మీ సింహాసనాలు మీ దగ్గరే ఉంచుకోండి. మీ చలువ పందిళ్ళలాంటి సభల్లో మీరే విరాజమానం కండి. మీ స్టార్ హోటళ్ళలో మీరే పండుకోండి. మమ్మల్ని మా మట్టికి అంటించి ఒక వెల కట్టండి. అన్నదాతల చివరి మాటా మొదటి మాటా ఇదే. అంతే ఈ మాట కోసం ఇన్ని మైళ్ళు నడవాలా? ఇన్ని వేల పాదాలు సముద్ర కెరటాలై కదలాలా..? అంటే తప్పదు. తప్పకే ఇంత దూరం కదిలొచ్చామని ఆ మట్టి పాదాలు వాపోయాయి. గత మూడేండ్లుగా ఎన్నో సార్లు ఎన్నో వాగ్దానాలు.. ఎన్నో డ్రామాలు చూశాకనే కడసారి తాడో పేడో తేల్చుకుందామనే ముంబైకి వచ్చామని రైతు పాదం తేల్చి చెప్పింది. భగత్ సింగ్‌ని బ్రిటిష్ వాడు అడిగాడు ఆనాడు. నువ్వు బాంబు ఎందుకు పేల్చావని. బాంబులు పేల్చి విధ్వంసం సృష్టించడం నా మతం కాదు. నాకు సమ్మతమూ కాదు. కానీ చెవిటివాడికి కూడా వినిపించేంత శబ్దం చేయాలన్నదే నా ప్రయత్నం అన్నాడు భగత్ సింగ్. రైతులకూ ఇది తప్ప లేదు. పగిలిపోయిన పాదాల నెత్తుటితో దేశం మొత్తాన్ని అభిషేకం చేస్తేనే కాని మా గోడు పట్టించుకోరని రైతులు భావించారు. వెయ్యా రెండు వేలు కాదు.. ఏకంగా ఏభై వేల మంది ఎక్కడా చిన్ని ఘటన జరగలేదు. కొందరు జబ్బు పడ్డారు. కొందరు ఆస్పత్రుల పాలయ్యారు. కొందరు రేపో మాపో అన్నట్టు తయారయ్యారు. అయినా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగ కుండా దేశానికే వ్యాపార కేంద్రమైన నగరాన్ని మట్టి పాదాలు చుట్టుముట్టిన ఈ ఘటన రానున్న రాజకీయాలను తిరగరాసే చరిత్ర కావొచ్చన్న ఆశాభావాన్ని ప్రజా స్వామికవాదుల గుండెల్లో గూడు కట్టించింది.

సూర్యుడు ఒక చోట అస్తమిస్తే మరొక చోట పొడుస్తాడు. ఈ విషయం స్కూలు పిల్లలకు కూడా తెలుసు. కమ్యూనిజానికి కూడా అస్తమయం లేదు. ఒక చోట దారి తప్పినట్టు కనిపించినా మరో చోట మరో రూపంలో ఊపిరి పోసుకుంటుంది. ఎన్నికల్లో ఓటమిని చూసి.. విగ్రహాలను కూల్చి.. ఇంకేముంది ఈ దేశంలో కమ్యూనిస్టుల పని అయిపోయిందని నాలుకలు చప్పరించేసిన వారికి ఈ నెత్తుటి పాదాల మహాయాత్ర ఒక కనువిప్పు. ఈ దేశమైనా.. ఏ ఖండమైనా శ్రమజీవుల నేస్తం ఎర్ర జెండానే. ఓటూ నోటూ రెండద్దాలుగా అమరిన కళ్ళజోడు మేధావులకు కమ్యూనిస్టుల శక్తి అర్థం కాదు. ప్రభుత్వాలను కూల్చినంత ఈజీ కాదు. మందిరాలను పడగొట్టినంత సులభం కాదు. గొడ్డు కోసం మనుషుల్ని గొడ్డుల్లా మార్చి చర్మాలు వొలిచినంత సులువు కాదు. పీఠాల కోసం విచ్ఛిన్నకారులతోనైనా పీటలు పంచుకు నేంత తేలిక కాదు కమ్యూనిజాన్ని అంతం చేయడం. ఎప్పుడు ఏ రూపంలో ఎక్కడ ఎలా ఉదయిస్తుందో ఎర్ర జెండా కాలమే తేల్చి చెబుతుంది. అమరుల రక్తం వృథా కాదు. ఇప్పుడది కిసాన్ పాదమై దేశం ప్రాచీ దిశ మీద ఎర్రగా పొడిచింది. రేపు ఎక్కడ ఎలా పొడుస్తుందో వేచి చూడాలి. వ్యక్తులు.. నాయకులు.. పేర్లు.. ప్రాంతాలు.. కులాలు.. మతాలు.. ఏమీ మిగలవు. ఎక్కడ హక్కులు అణచివేయ బడతాయో.. ఎక్కడ న్యాయం అమలు కాదో.. ఎక్కడ మనుషులు జంతువుల కంటె హీనంగా చూడబడతారో.. అక్కడ పిడికెడు మట్టి కూడా పొద్దుపొడుపు పువ్వై విచ్చుకుంటుంది. మరాఠా కిసాన్ సోదరులారా మీ నడక.. మీ గాయం.. మీ సాహసం.. మీ త్యాగం వృథా కావు. మీరు నడిచిన దారి పొడవునా రోజుకో కొత్త సూర్యుడు ఈ దేశానికి కొత్త దారి చూపిస్తూనే వుంటాడు. సకలావయవాలు.. సదుపాయాలూ ఉన్న సమస్త దేశ వాసులకు మీ నగ్నపాదాలతో మీరిచ్చిన సందేశమే శిరోధార్యం. మీ ఎర్రెర్రని పాదాలకు దండాలు.

సెల్: 8499866699





తల్లిదండ్రుల ప్రోత్సాహం, నేర్చుకోవాలన్న తపన, సమాజానికి ఏదో చేయాలన్న ఆరాటం సాధారణ మనిషిని సెలబ్రెటీగా చేస్తాయి. ఎంతో మంది తమకు వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ.. సామాజిక రంగంలో దూసుకుపోతుంటారు. ఈ కోవకి చెందిన వారే హైకోర్టు అడ్వకేటు, ఫ్యామిలీ కౌన్సెలర్ **ఆకుల రమ్యకుమారి**. ఎల్ఎల్‌బిలో నాగార్జున యూనివర్సిటీ నుంచి గోల్డ్‌మెడల్ అందుకున్న ఆమె.. తన వాగ్ధాటితో అంచెలంచెలుగా ఎదిగి అమెరికాలోనూ ఫ్యామిలీకౌన్సెలర్‌గా ఎన్నో కుటుంబాలు విడిపోకుండా కాపాడుతున్నారు. చెట్టు ఎత్తుగా ఎదగడానికి, పచ్చగా ఉండడానికి వేర్లు ఎంత ముఖ్యమో.. మనిషి సమాజంలో ఉన్నతంగా ఎదగాలంటే కుటుంబం అంతే ముఖ్యమని చెప్పే ఆమె ప్రతి మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలంటూ మానవితో పంచుకున్న ముచ్చట్లు..

చట్టాలపై అవగాహన తప్పనిసరి

ఆడపిల్ల అనగానే బరువైన బాధ్యతగా భావిస్తారు. కానీ, మా అమ్మానాన్న నన్ను ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించారు. పెద్దగా చదువుకున్న కుటుంబం కాకపోయినా... చదువుతో జీవితాలు మారిపోతాయని నమ్మారు. వారిచ్చిన ధైర్యంతోనే నేను ఈ రోజు గుర్తింపు ఉన్న న్యాయవాదిగా నిలబడగలిగాను. గుడివాడ మా సొంతఊరు. నాన్న ఆకుల కోటిలింగేశ్వరరావు, అమ్మ కోటేశ్వరమ్మ. నాన్నకు సిమెంట్ ఏజెన్సీ ఉండేది. రెండు దశాబ్దాల కిందట ఉన్నతచదువులు అంటే డాక్టర్, ఇంజనీరు మాత్రమే అనుకునేవారు. చదువులో ఫస్ట్ అయినప్పటికీ నేను ఆ రెండింటి వైపు వెళ్లలేదు. అందుకు మా ఆర్థిక పరిస్థితి కూడా ఒక కారణం కావచ్చు. డిగ్రీ పూర్తి అయిన తర్వాత లా సెట్ రాశాను. యూనివర్సిటీ స్థాయిలో మంచి ర్యాంక్ వచ్చింది. డిగ్రీ చదువుతున్నప్పుడు 16 బెటాలియన్ తరపున కెడిఎర్ ఉమెన్స్ కాలేజీలో కమాండోగా రెండేండ్లు చేశాను. ర్యాంక్, ఎన్‌సిసి రెండింటితో నాగార్జున యూనివర్సిటీలో ఫస్ట్ కౌన్సెలింగ్‌లోనే సీటు వచ్చింది. అక్కడ ర్యాగింగ్ చాలా ఉంటుందని.. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులను బాగా ఇబ్బంది పెడతారని సీనియర్స్ మాటల్లో తెలిసింది. ర్యాగింగ్‌కు భయపడి జాయిన్ కావడానికి వెళ్లలేదు. అప్పుడు అమ్మ "చదువుతో పాటు ధైర్యం కూడా ఉండాలి. నీకు వచ్చిన సీటును ఎందుకు వదులుకుంటావు? ఈ రోజు ర్యాగింగ్‌కు భయపడితే.. రేపు న్యాయవాదిగా ఎలా నిలబడతావు?" అంటూ ఎంతో ధైర్యం చెప్పారు. అమ్మ నాతోపాటు సెకండ్ కౌన్సెలింగ్‌కు వచ్చారు. అలా అమ్మ కారణంగా నేను యూనివర్సిటీలో ఎల్ఎల్‌బిలో చేరాను. సీనియర్స్ ర్యాగింగ్‌కు భయపడలేదు.. మేం లా స్టూడెంట్స్ కావడంతో ఆ తర్వాత సంవత్సరం నుంచి యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేసాం. చాలా వరకు ర్యాగింగ్ శృతిమించకుండా చేయగలిగాం. యూనివర్సిటీలో చదివిన మూడేండ్ల కాలంలో చాలా విషయాలు తెలుసుకున్నాను. స్కూలు, కాలేజీ రోజుల్లో కులం గురించి పెద్దగా పట్టించుకోకపోయినా... యూనివర్సిటీ స్థాయికి వచ్చేసరికి కులం ప్రాధాన్యం పెరిగింది. ర్యాగింగ్ చట్టం వచ్చినా ఎక్కడా పూర్తిగా అమలు జరగడం లేదు.

మానవహక్కుల కమిషన్..

లా పూర్తి కాగానే హైకోర్టులో ప్రాక్టిస్ కోసం వచ్చాను. మోడల్ చిట్‌ఫండ్ కంపెనీలో ప్యానల్ అడ్వకేట్‌గా 12 ఏండ్లు చేశాను. నేషనల్ స్మాల్ కాజ్ ఇండస్ట్రిస్‌లో 2,3ఏండ్లు క్రిమినల్ కేసులు చూశాను. 2012లో ఒక కేసు విషయంలో అర్ధరాత్రి అరెస్టు చేయడంపై మానవహక్కులను సంప్రదించాల్సి వచ్చింది. జస్టిస్ సుభాషణ్ రెడ్డి చీఫ్ జడ్జిగా ఉన్నారు. మేము 7 గంటలకు వెళ్ళి పిటిషన్ వేస్తే.. వెంటనే పిఎస్‌కు ఫ్యాక్స్ చేశారు. చాలా ఆశ్చర్యం అనిపించింది. కోర్టును సంప్రదించాలంటే 10 నుంచి 5 గంటల మధ్యనే. కొన్ని పిటిషన్స్ 12గంటలోపే చేయాలి. తలచుకుంటే కొన్ని పనులు త్వరగా పూర్తి అవుతాయి అనిపించింది. అప్పటి నుంచి ఇతర కోర్టుల చుట్టూ తిరగడం మానేసి.. హూమన్‌రైట్స్ కమిషన్‌కు వెళ్లేదాన్ని. ఆయన చైర్మన్‌గా ఉన్న మూడెండ్లు ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నాను. రెగ్యులర్ అడ్వకేట్ ప్రాక్టీస్ నుంచి సోషల్ అవేరెనెస్ వైపు ఆసక్తి పెరిగింది... నాకున్న న్యాయ పరిజ్ఞానంతో సమాజానికి సేవచేయవచ్చని ఆయనను చూసే తెలుసుకున్నాను. ఆయన స్ఫూర్తితో 'ప్రొటక్షన్ ఫర్ హూమన్‌రైట్స్' ఎన్జీవో ఏర్పాటుచేశాం. ఇందులో వాలెంటరీగా 500 మందికి పైగా పనిచేస్తున్నారు. నెల్లూరు, విజయవాడ, హైదరాబాద్‌లో బ్రాంచీలున్నాయి. చైల్డ్‌రైట్స్ వారితో కలిసి దాదాపు 500 కేసులు ఫైల్ చేశాం.

ప్రజా, పర్యావరణ సమస్యలపై ఉచిత సేవ..

దాదాపు ఐదు సంవత్సరాల నుంచి మీడియా చర్చల్లో పాల్గొన్నడంతో పాటు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. మానవహక్కుల పరిరక్షణకోసం అనేక కార్యక్రమాలు నిర్వహించాం. పర్యావరణ సమస్యలపై, ప్రజలకు ఉపయోగపడే అంశాలపై చొరవ తీసుకుని మానవహక్కుల కమిషన్‌లో కేసులు ఫైల్ చేసేదాన్ని. అంతేకాకుండా సామాజిక, రాజకీయ సమస్యలపై మీడియాలో జరిగే చర్చల్లో న్యాయవాదిగా, సామాజిక కార్యకర్తగా విశ్లేషణాత్మక వివరణలు ఇస్తూ.. ప్రజలకు దగ్గరయ్యాను.

కుటుంబ సమస్యలపై..

కుటుంబ సమస్యలు పెరిగిపోతున్న తరుణంలో మీడియా ముందుకు వచ్చి కౌన్సెలింగ్ కార్యక్రమాలను రూపొందించింది. ఈ నేపథ్యంలోనే 'మా' టీవీలో ప్రముఖ సినీనటి సుమలతగారితో 'సంసారం ఒక చదరంగం' కార్యక్రమం రూపకల్పన జరిగింది. ఈ ప్రోగ్రామ్ హెడ్ శారదగారు లా పరమైన విషయాలు చెప్పడానికి నన్ను గెస్ట్‌గా పిలిచారు. అలా దాదాపు 600 ఎపిసోడ్స్ ఈ కార్యక్రమం టెలికాస్ట్ అయ్యింది. ఎన్నో వందల కుటుంబాలు ఈ వేదిక ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకున్నాయి. వాటిలో దాదాపు 98శాతం సక్సెస్‌ఫుల్‌గా తమ జీవితాలను కొనసాగిస్తున్నారు. ఎనిమిది కేసులు మాత్రమే పోలీస్‌స్టేషన్, కోర్టుల వరకు వెళ్లాయి.

ఇతర వృత్తులు వేరు లా వేరు..

చాలామంది అన్యాయాన్ని భరిస్తారు.. కానీ తమకు న్యాయం కావాలని కోర్టులకు వెళ్లాలంటే భయపడతారు. 'వేలాది రూపాయలు కావాలి.. లాయర్ల ఫీజులు ఎక్కువగా ఉన్నాయి' అంటూ కోర్టు దరిదాపులకు రావడానికి కూడా జంకుతారు. అందుకే డబ్బు, పలుకుబడి ఉన్నవారి పక్షానే న్యాయం ఉంటుంది. ఇక న్యాయవాదుల విషయానికి వస్తే.. అన్ని ప్రొఫెషన్లు వేరు.. లా ప్రొఫెషన్ వేరు. మేం ఎంత మంచి పాయింట్స్, ఎవిడెన్స్‌తో కేసు ఫైల్ చేసినా.. కోర్టులో ఉండే కేసుల సంఖ్య మేరకు తీర్పు రావడానికి కొన్ని ఏండ్లు పడుతుంది. ఈ సమయంలో ఆ కేసునే నమ్ముకున్న అడ్వకేటు ఫీజు తీసుకోకపోతే ఎలా గడుస్తుంది? నా వద్దకు వచ్చే చాలా మందికి కౌన్సెలింగ్ ఇస్తాను. డబ్బుల కోసం ఆలోచించకుండా వారి మధ్య రాజీ కుదిర్చే ప్రయత్నం చేస్తాను. ఇక తప్పదు అంటేనే కేసు ఫైల్ చేస్తాను. కేసుల సంఖ్య కన్నా.. సమస్య పరిష్కారం అయిన వారి సంఖ్యనే ఎక్కువగా ఉంటుంది.

ఒక వేదికపైకి మహిళా అడ్వకేట్స్..

న్యాయవాద వృత్తిలో కొనసాగాలంటే కచ్చితంగా టైం కేటాయించాలి. కోర్టుకు వెళ్లడమే కాదు.. ఆఫీస్ నిర్వహించాలి. సమస్యలతో వచ్చే ఫిర్యాదుదారులకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలంటే ఎప్పటికప్పుడు న్యాయవ్యవస్థలో వస్తున్న మార్పులను, కొత్తకొత్త తీర్పులను తెలుసుకోవాలి. నిరంతరం ప్రపంచాన్ని శోధించాలి. ఐపిసి సెక్షన్స్ మాత్రమే కాదు..డ్రాఫ్టింగ్‌లోనూ ప్రతిభ కావాలి. పొద్దున కోర్టు, సాయంత్రం ఆఫీస్ చూసుకునేంత టైం కేటాయించగలగాలి. ఇన్ఫర్మేషన్ షేరింగ్ ఉండాలి. చాలామంది మహిళా న్యాయవాదులు చట్టాలపై ఎంత అవగాహన ఉన్నా.. న్యాయవాదులుగా రాణించలేక.. సరైన ఆదాయం రాక ఎంతో కష్టపడి చదివి సంపాదించుకున్న లా డిగ్రీకి ఫ్రేమ్ కట్టేస్తారు. ప్రస్తుతం ప్రాక్టీస్‌లో ఉన్న మహిళా న్యాయవాదులు కూడా కేసులు లేక ఇబ్బంది పడుతున్నారు. వీటన్నింటినీ పరిష్కరించేలా మహిళాన్యాయవాదుల కోసం ప్రత్యేకంగా, వారందరినీ ఒక వేదికపైకి తీసుకువచ్చేలా ఒక ఆర్గనైజేషన్ ఏర్పాటుచేస్తున్నాం. లేటెస్ట్ ఇన్ఫర్మేషన్ షేరింగ్‌తో పాటు.. వినోదకార్యక్రమాలు నిర్వహిస్తాం.

> చాలామంది మహిళా న్యాయవాదులు చట్టాలపై ఎంత అవగాహన ఉన్నా.. న్యాయవాదులుగా రాణించలేక.. సరైన ఆదాయం రాక ఎంతో కష్టపడి చదివి సంపాదించుకున్న లా డిగ్రీకి ఫ్రేమ్ కట్టేస్తారు. ప్రస్తుతం ప్రాక్టీస్‌లో ఉన్న మహిళా న్యాయవాదులు కూడా కేసులు లేక ఇబ్బంది పడుతున్నారు. వీటన్నింటినీ పరిష్కరించేలా మహిళాన్యాయవాదుల కోసం ప్రత్యేకంగా, వారందరినీ ఒక వేదికపైకి తీసుకువచ్చేలా ఒక ఆర్గనైజేషన్ ఏర్పాటుచేస్తున్నాం. లేటెస్ట్ ఇన్ఫర్మేషన్ షేరింగ్‌తో పాటు.. వినోదకార్యక్రమాలు నిర్వహిస్తాం.

వి.యశోద

పొంచివున్న ప్రమాదం



పిల్లల ఆరోగ్యం గురించి తల్లిదండ్రులు ఎన్నో రకాలుగా శ్రద్ధ తీసుకుంటారు. వారి ఆహారం, వేయించే దుస్తుల దగ్గర నుంచి శుభ్రత వరకు ప్రతి విషయంలో ఆచితూచి వ్యవహరిస్తారు. కాలుష్యం, వాతావరణ పరిస్థితులలో మార్పుల నుంచి వారిని కాపాడాలని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటారు. అంతే కాకుండా నోటి శుభ్రత, పోషక ఆహారం లాంటి వాటి గురించి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. మరి పిల్లల ఆటబొమ్మల సంగతో? వారి ఆట వస్తువుల శుభ్రతపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందే. లోహంతో, చెక్కతో చేసిన బొమ్మలుంటాయి. అవి విరిగి చిన్న చిన్న ముక్కలైతే చాలా ప్రమాదం. అందుకే బొమ్మల వల్ల పొంచివున్న ప్రమాదాలేంటే, వాటిని ఎలా శుభ్రం చేయాలో తెలుసుకుందాం...

- పిల్లల ఆటబొమ్మలు చూసేందుకు ఫన్నీగా ముద్దుగా కనిపిస్తాయి. అయితే అవే ఎన్నో రకాల సూక్ష్మక్రిములకు ఆవాసంలా మారతాయి. ముఖ్యంగా మన చేతి వెళ్ల మూలల్లో ఎన్నోక్రిములు దాగి ఉంటాయి. అందుకే ఆటబొమ్మలను పిల్లలకు ఇచ్చే ముందు చేతులను బాగా శుభ్రం చేసుకొని ఇవ్వడం మంచిది.
- నూలుతో, ఫర్‌తో చేసిన బొమ్మలు తొందరగా మురికి పడతాయి. దీని వల్ల ఎలర్జీని కలిగించే అవకాశాలు ఎక్కువ. ఇలాంటి ఆట బొమ్మలను తరచూ శుభ్రపరచడం కష్టంగా అనిపిస్తుంది. అందుకే వాడనప్పుడు ప్లాస్టిక్‌తో చుట్టేయడం మంచిది. ఈ విధంగా కాస్తంత శ్రద్ధ తీసుకుంటే ఎంతో కాలంపాటు మన్నికగా ఉంటాయి.
- ఎలక్ట్రానిక్ ఆట బొమ్మలను నీటితో శుభ్రం చేయలేం. ఇలాంటి వాటితో వ్యవహరించేటప్పుడు తయారీదారుల సూచనలు తప్పకుండా పాటించాలి. వీటిని శుభ్రం చేసేందుకు మొదట బ్యాటరీలు తీసేయాలి. ఆ తర్వాత తుడిచే సొల్యూషన్‌లో కాగితం లేదా బట్ట ముంచి పైన తుడవాలి. కాస్త నీళ్లు పడినా బొమ్మ చెడిపోయే ప్రమాదముంది. ఏదైనా స్ప్రేతో ఆటబొమ్మలను తుడవచ్చు.



- ప్లాస్టిక్ బొమ్మలను నీటితో శుభ్రం చేయవచ్చు. అయితే వాహన బొమ్మ అయితే లోపలి భాగాలు తుప్పు పట్టకుండా జాగ్రత్త పడాలి. కారు, బైక్ ప్లాస్టిక్ బొమ్మలుంటే జాగ్రత్తగా తుడవాలి. పై భాగంలో శుభ్రపరిస్తే మేలు. చెక్కతో చేసిన బొమ్మలకు ఇదే విధానం వర్తిస్తుంది. కావాలనుకుంటే సబ్బుతోనూ ప్లాస్టిక్ వస్తువులను కడిగేసేయొచ్చు.
- బట్టతో చేసిన బొమ్మలైతే 3 లేదా 4 రోజులకోసారి వాషింగ్ మెషీన్‌లో వేయవచ్చు. ఏదైనా బొమ్మ చాలాకాలంపాటు వాడకపోతే దాన్ని పిల్లల కిచ్చే ముందు శుభ్రంగా కడిగి ఇవ్వడం మర్చిపోకండి.
- బయట బొమ్మలు ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, క్రికెట్ బాల్, సైకిళ్లు లాంటి బయట ఉపయోగించే ఆట వస్తువులను రోజు శుభ్రపరచడం చాలా మేలు. వీటిని బయటే ఉపయోగిస్తాం కాబట్టి సులువుగా క్రిములు చేరే అవకాశం ఉంది. పిల్లలు ఇంటికి రాగానే ఈ ఆటవస్తువులను నల్లా నీటి కింద పెట్టి శుభ్రం చేసుకోవాలి.

ఆట వస్తువులు కడిగే విధానాలు:

1. చేతితో కడగాలి.
2. సబ్బు, నీరు ఉపయోగించి కడగాలి.
3. స్పాంజితో శుభ్రంగా తుడవాలి.
4. బ్లీచింగ్ ద్రావణంలో ఆటవస్తువులను ముంచి శుభ్రం చేయవచ్చు.

ఇలా ఆటవస్తువులను శుభ్రం చేసుకుంటే పిల్లలను అనారోగ్య బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ❄

విజయం మీ వెంటే



అనుకున్న రంగంలో విజయాలు సాధించిన మహిళలు మన చుట్టూనే ఉంటారు. వాళ్లు ఆ స్థాయికి రావడానికి పాటించే నియమాలు కొన్ని లేకపోలేదు. అవేంటో మనమూ తెలుసుకుందాం.

'విజయం ఎంత త్వరగా వస్తుందనేది.. మీ రోజును ఎంత ముందుగా ప్రారంభిస్తారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది' అంటారు కొందరు మహిళలు. దానివల్ల మిగిలిన రోజంతా ఉత్సాహంగా సాగుతుందని నమ్ముతారు. మహిళలు సాధారణంగా తమ వృత్తి, ఉద్యోగాల్లో మగవారితో రాజీ పడేందుకు అంతగా సిద్ధంగా ఉండరని సర్వేలు తెలియజేస్తున్నాయి. దీనికి కారణం మహిళలకు, పురుషులకు మధ్య ఉన్న వయోభేదం, వారి జీతాల్లో తేడాలుండటమే. అభివృద్ధి చెందిన దేశాల్లో 80 నుంచి 85 శాతం మంది పురుషులతో సమానంగా సంపాదిస్తున్నారు. ఈ భేదం వారి వయసుతో పాటు పెరుగుతుంటుంది. కాబట్టి ఇలాంటి ఆలోచనలను దృష్టిలో ఉంచుకోకండి.

మీ మార్గదర్శకుల నుంచి వాళ్ల ఉద్యోగానుభవాలు తెలుసుకోండి. మీ సందేహాలు ఎప్పటిప్పుడు నివృత్తి చేసుకోండి. అవన్నీ మీకు అప్పటికప్పుడు కాకపోయినా.. ఎప్పుడో ఒకప్పుడు ఉపయోగపడతాయి. మీకంటూ తాత్కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. తాత్కాలికమైనవి నెరవేర్చుకుంటూనే దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి పెట్టాలి. అందుకు తగ్గట్టుగా సమగ్ర ప్రణాళిక తయారు చేసుకుని.. ఆ దిశగా వెళ్లేందుకు కృషిచేయాలి. ఎప్పటికప్పుడు ఫలితాలను బేరీజు కూడా వేసుకోవాలి. ❄

ఎందుకు తొలగించుకోవాలి?



ఇంటి పనులు, ఆఫీసు పనుల్లో పడి చాలా మంది అమ్మాయిలు తమ ముఖం గురించి పట్టించుకోవడమే మరిచిపోతుంటారు. ఒకవేళ మేకప్ లాంటివి వేసుకున్నా రాత్రి పడుకునే ముందు శుభ్రం చేసుకోవడం మరిచిపోతారు. అలా రాత్రి పడుకునే ముందు ముఖాన్ని శుభ్రంగా ఉంచుకోకపోతే ఎన్నో సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. ఆ సమస్యలెంటో చూద్దాం...

మొటిమలు: రాత్రిపూట మేకప్ తొలగించుకోకుండా పడుకుంటే మొటిమలు వచ్చే ప్రమాదం ఉంది. చర్మంపై ఉండే దుమ్ము, క్రిములు, బ్యాక్టీరియా చర్మగ్రంధుల్లోకి వెళ్లి ఇబ్బంది కలిగించే అవకాశం ఎక్కువ. దీని వల్ల మొటిమలు, ఇన్ఫెక్షన్లు వస్తాయి.

పొడి బారటం: మేకప్ రాత్రంత పెట్టుకోవడం వల్ల చర్మం పొడిబారుతుంది. అంతేకాక నిర్జీవంగా తయారవుతుంది. ముఖంపై ముడతలు ఏర్పడతాయి. ముఖ్యంగా మేకప్ తొలగించుకోకపోతే చర్మం వాతావరణంలోని తేమను గ్రహించదు. తద్వార చర్మం డిహైడ్రేట్ అయి నిర్జీవంగా కనిపిస్తుంది.

రసాయనాల ప్రభావం: చర్మతత్వాన్ని బట్టి మేకప్‌ను ఎంచుకోవాలి. ఉదాహరణకు సున్నితమైన, పొడి చర్మం ఉన్నవారు సహజ సిద్ధమైన మేకప్‌లకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తే బాగుంటుంది. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు రాత్రి పడుకునే ముందు మేకప్ తొలగించుకున్న తర్వాత మాయిశ్చరైజర్ రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

మేకప్ రిమూవర్: మేకప్‌ను సహజ సిద్ధంగా తొలగించుకోవడానికి ఎప్పుడు అందుబాటులో కొన్ని వస్తువులను దగ్గరగా ఉంచుకోవాలి. వాటిలో ఒకటి ప్రీ మాయిశ్చరైజర్, క్లీనింగ్ క్లాత్, మిసెల్లర్ వాటర్, ఆయిల్ క్లెన్సర్స్‌ను వెంట ఉంచుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. ❄

కేవలం15 నిమిషాల్లో!

ఎముకలు దృఢంగా, బలంగా ఉండటానికి విటమిన్లు, ఆకుకూరలు, విటమిన్ 'సి' ఎంతగానో సహాయపడతాయి. విటమిన్ 'సి' యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. దాంతో పాటు ఎముకలు విరిగిపోకుండా కాపాడుతుంది. ఆకుకూరల్లో ఉండే పోషకాలు ఎముకల సాంద్రతను పెంచడంలో చాలా ఉపయోగపడతాయి.

- ఎముకలు బలంగా ఉండాలంటే క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం, జంపింగ్, బరువులు ఎత్తడం, హైజంప్, షాట్ జంప్ వంటివి చేస్తూ ఉండాలి. ఇలా చేయడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.
- ఎముకలకు అవసరమైన పోషకాలు రెండు. ఒకటి క్యాల్షియం, రెండు ప్రోటీన్లు. క్యాల్షియం తగ్గితే ఎముకలు పలుచబడటం, పొలుసుగా మారడం, బలహీనంగా తయారవడం వంటివి జరుగుతాయి. కాబట్టి కచ్చితంగా ప్రోటీన్లు పుష్కలంగా ఉండే పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలి. పాలు, గుడ్లు, ఆకుకూరలు, వేరు శనగలు, పెరుగు వంటివి.
- చిరు ధాన్యాలు, గింజలు, ఆకుకూరలలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇవి ఎముకలను దృఢంగా తయారు చేస్తాయి.
- సూర్య కిరణాల నుంచి ముఖ్యంగా విటమిన్ 'డి' శరీరానికి అందుతుంది. ప్రతిరోజు ఉదయం వచ్చే ఎండలో 15 నిమిషాలు ఉంటే ఎముకలు విటమిన్ 'డి' ని గ్రహిస్తాయి. ఉదయం కాకుండా మధ్యహ్నం పూట ఎక్కువ సమయం ఎండలో ఉండటం వల్ల అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడి చర్మ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.
- ముఖ్యంగా ప్రతిరోజు ఒక చెంచా నువ్వులు తీసుకున్న ఎముకలకు అవసరమైన క్యాల్షియం పుష్కలంగా అందుతుంది. దాంతో పాటు నువ్వుల నూనెతో 15 నిమిషాలు మసాజ్ చేసుకోవడం, గోరు వెచ్చటి పాలను తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ❄



రేపటి నుంచి టెన్త్ పరీక్షలు

హాజరుకానున్న 5,38,867 మంది విద్యార్థులు

- ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతి : పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జి కిషన్ వెల్లడి
- హైకోర్టు ఆదేశాల మేరకే ఇన్విజిలేటర్ల అండర్‌టేకింగ్!



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

రేపటి నుంచి పదోతరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 2 వరకూ ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలకు గతేడాది మాదిరిగానే విద్యార్థులు ఐదు నిమిషాల పాటు ఆలస్యంగా వచ్చినా, వారిని పరీక్షా హాల్‌లోకి అనుమతిస్తారు. ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:15గంటల వరకూ పరీక్షల సమయం ఉంటుంది. సెకండ్ లాంగ్వేజీ పరీక్షకు మాత్రం మరో 15నిమిషాలు అదనంగా సమయముంటుంది. ఏప్రిల్ 2 నుంచి జవాబు పత్రాల మూల్యాంకణం ప్రారంభించనున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఈ పరీక్షలకు సంబంధించిన వివరాలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జి కిషన్..ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ సుధాకర్‌తో కలిసి విలేకరులకు వివరించారు. పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 11,103 పాఠశాలలకు చెందిన 5,38,867 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. వీరికోసం 2,542 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో 26సెంటర్లను సమస్యాత్మక పరీక్షా కేంద్రాలుగా గుర్తించామనీ, వాటిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో 431 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు ప్రశ్నాపత్రంలోని అన్ని పేజీలపై వారి హాల్‌టికెట్ నెంబర్లను రాయాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో సూపరింటెండెంట్‌తో సహా ఎవ్వరి వద్ద సెల్‌ఫోన్లు ఉండకూడదని ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. కేవలం బయట సెక్యూరిటీగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ వద్ద మాత్రమే ఫోన్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. విద్యార్థులను 45 నిమిషాల ముందు నుంచే పరీక్షా హాల్‌లోకి అనుమతిస్తున్నామనీ, సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని కోరారు. పరీక్షల విషయంలో వచ్చే రూమర్స్‌ను నమ్మవద్దని సూచించారు. ఏ సమస్య ఉన్నా ప్రభుత్వ పరీక్షల విభాగంతో పాటు డీఈఓ, ఎంఈఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు.

పాఠశాల పూర్తిగా స్వాధీనం..

పరీక్షా కేంద్రంగా ఉన్న పాఠశాలలను పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్నట్టు జి కిషన్ ప్రకటించారు. పరీక్షా సమయంలో ప్రభుత్వ బడులతో పాటు ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలల్లోనూ యాజమాన్యం గానీ, టీచర్లు, సిబ్బంది ఉండొద్దని ఆదేశించారు. పరీక్షా సమయం పూర్తయ్యే వరకూ ఇన్విజిలేటర్లు కూడా బయటకు పోవద్దని కోరారు. ఈ విద్యాసంవత్సరం 56వేల త్రీసిట్టింగ్ బెంచీలు సరఫరా చేశామనీ, మూడు జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లోనూ సరిపడా ఫర్నిచర్ ఉందని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీటితో పాటు ఓఆర్ఆర్ ప్యాకెట్లు, ఏఎన్ఎంను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.

హైకోర్టు ఆదేశాల మేరకే...

విద్యార్థి ఏ తరగతిలో మాస్‌కాపీయింగ్ కొడితే, ఆ తరగతి గదిలోని ఇన్విజిలేటర్‌ను బాధ్యుడిని చేస్తామని కమిషనర్ ప్రకటించారు. దీనిలో భాగంగానే.. కాపీయింగ్ జరిగితే తామే బాధ్యులమంటూ ముందస్తు లేఖలు తీసుకుంటున్నామని చెప్పారు. హైకోర్టు ఆదేశాల మేరకే ఇన్విజిలేటర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుంటున్నారు. ఉపాధ్యాయ సంఘాలకు ఈ విషయం తెలియక దీన్ని వ్యతిరేకిస్తున్నాయనీ, ఇది కోర్టు ధిక్కారం కిందికే వస్తుందని తెలిపారు. ప్రతి ఇన్విజిలేటర్ సెంటర్‌లోని చీఫ్ సూపరింటెండెంట్‌కు అండర్‌టేకింగ్ లేఖలు ఇవ్వాలని సూచించారు.

ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి: ఉపాధ్యాయ సంఘాలు

ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించే ఉపాధ్యాయులు నుంచి అండర్‌టేకింగ్ ఇవ్వాలని విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్‌రాములు, చావ రవి, ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భుజంగరావు, సదానందంగౌడ్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండల్‌రెడ్డి, మైస శ్రీనివాస్, టీపీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం అంజిరెడ్డి, చెన్నయ్య, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి సరోత్తంరెడ్డి, జి చెన్నకేశవరెడ్డి వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. ఎక్కడో ఒక చోట అక్రమలు జరిగితే, ఇన్విజిలేటర్లందరూ అండర్‌టేకింగ్ ఇవ్వాలని చెప్పడం సరికాదని అన్నారు.



కాంగ్రెస్ శ్రేణుల నిరసనలు

- సీఎం దిష్టిబొమ్మలు దహనం

నవతెలంగాణ- యంత్రాంగం

ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల శాసనసభ సభ్యత్వం రద్దు, మిగతా సభ్యుల సస్పెన్షన్‌ను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఆ పార్టీ శ్రేణులు ఆందోళనలు చేశారు. ధర్నాలు, నిరసన ర్యాలీలు నిర్వహించి, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల పోలీసులు అరెస్టులు చేశారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలో దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి, క్లాక్ టవర్ సెంటర్‌లో దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్‌సెంటర్‌కు తరలించారు. మిర్యాలగూడలోని బస్టాండు ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట దిష్టిబొమ్మ దహనం చేశారు. తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు.

వరంగల్ హన్మకొండ అశోక జంక్షన్‌లో నల్లజెండాలతో ర్యాలీ, ధర్నా చేశారు. ఈ సందర్భంగా పోలీసులు జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఎల్కతుర్తిలో దిష్టిబొమ్మ దహనం చేశారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు బస్టాండ్ కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. జనగామ జిల్లా కేంద్రంలో దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా, నాయకులకు పోలీసులకు వాగ్వివాదం జరిగింది.

ఖమ్మంలోని బస్టాండ్ సెంటర్‌లో దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల కేంద్రాల్లోనూ నిరసన ప్రదర్శనలు చేపట్టి, దిష్టిబొమ్మలు దహనం చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. భువనగిరిలో నల్లా జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

భూపాలపల్లి జిల్లా ములుగు పట్టణంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కేసముద్రం మండల కేంద్రంలో ధర్నా అనంతరం దిష్టిబొమ్మ దహనం చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రాల్లో ఆందోళనలు జరిగాయి. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, కుమురం భీం జిల్లాల్లో నిరసనలు చేపట్టి, దిష్టిబొమ్మలు దహనం చేశారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఎదుట కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టు చేసి టూటౌన్‌కు తరలించారు.

మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో పలుచోట్ల దిష్టిబొమ్మలు దహనం చేశారు. సిద్దిపేటలోని గజ్వేల్–ప్రజాపూర్ రహదారిపై ఆందోళన చేపట్టారు.

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాజీవ్‌సర్కిల్ వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అలంపూర్‌లో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజ్‌చౌక్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేశారు. పెబ్బేరులో రాస్తారోకో చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోనూ దిష్టిబొమ్మ దహనం చేశారు. అచ్చంపేటలో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలపగా, అరెస్టు చేశారు.

ఇది నిరంకుశ ప్రభుత్వం

- మీడియా పాయింట్‌లో విపక్షాలు
- ఏకపక్ష ధోరణి వీడాలి
- మూకుమ్మడిగా సస్పెండ్ చేయడం అన్యాయం
- దమ్ముంటే వీడియోలు బయట పెట్టాలి

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

అసెంబ్లీలో మూకుమ్మడిగా కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేయడం, ఇద్దరు సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేయడం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ఇది నిరంకుశ ప్రభుత్వమని విపక్షాల సభ్యులు విమర్శించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ ఆవరణలో విపక్షాల సభ్యులు మాట్లాడుతూ తాము ఏం చేసినా చెల్లుతుందన్న ధీమాలో ప్రభుత్వం ఉందన్నారు. గోరంతను కొండంతలుగా చిత్రీకరించి ఏకపక్ష నిర్ణయం తీసుకొని మూకుమ్మడిగా ప్రతిపక్ష పార్టీ సభ్యులను సస్పెండ్ చేయడం చరిత్రలో ఇదే మొదటి సారి అని విమర్శించారు. అసలు స్వామి గౌడ్‌పై దాడి జరగలేదని, ప్రభుత్వానికి దమ్ముంటే అసెంబ్లీలో ఉన్న అన్ని వీడియోలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఎథిక్స్ కమిటీ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు.

ఏకపక్షధోరణి వీడాలి : సీపీఐ(ఎం)




శాసనసభలో ప్రభుత్వం ప్రతిపక్షాల పట్ల నిరంకుశంగా, ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నది. గవర్నర్ ప్రసంగం సందర్భంగా జరిగన ఘటనపై ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, తీసుకోకుండా సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం.. ఆందోళనకరమని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే సున్నం రాజయ్య అన్నారు.

నన్ను సస్పెండ్ చేయడం అన్యాయం : జానారెడ్డి



అసెంబ్లీలో జరిగిన ఘటనసపై తనకు ఎలాంటి సంబంధం లేకున్నా సస్పెండ్ చేయడం అన్యాయమని కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సభలో జరిగిన ఘటన గవర్నర్ పరిధిలోని అంశం. తమపై చర్యలు తీసుకునే అధికారం గవర్నర్‌కు మాత్రమే ఉంది. అందరినీ సస్పెండ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనందునే ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలు చేపడుతున్నదని విమర్శించారు.

దమ్ముంటే వీడియోలు బయటపెట్టండి - ఉత్తమ్



"కావాలనే మమ్మల్ని సభ నుంచి గెంటేశారు. సభలో స్వామిగౌడ్‌పై దాడి జరిగిందనడం అవాస్తవం. మా సభ్యులు హెట్‌సెట్ విసిరిన దృశ్యాలే చూపెడుతున్నారేగానీ, దమ్ముంటే అసెంబ్లీలో ఉన్న వీడియోలన్నిటినీ బయట పెట్టాలని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

ఏపపక్ష నిర్ణయం - సండ్ర



టీఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుందని టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేదని చెప్పారు. ప్రతిపక్షం అంటూ లేకుండా చేయాలన్నదే టీఆర్ఎస్ కుట్ర అని అందులో భాగంగానే కాంగ్రెస్ సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేశారన్నారు. మళ్లీ బీఏసీ నిర్వహించి తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు.

ప్రజా ప్రతినిధుల గొంతు నొక్కేస్తున్నారు- ఆర్ కృష్ణయ్య



ప్రశ్నిస్తే దాడులు, ఎందురు తిరిగితే సస్పెన్షన్స్ ఇది టీఆర్ఎస్ ప్రభుత్వం తీరని టీడీపీ ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య విమర్శించారు. సీఎం కేసీఆర్ 500 ఏండ్ల క్రిందటి పుస్తకాలను చదువుతూ వాటిని ఇప్పుడు అమలు చేస్తున్నారన్నారు. ప్రజాప్రతినిధులను అణిచివేయడానికి కుట్రలో భాగంగానే కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. ప్రజా ప్రతినిధులంటే సీఎంకు గౌరవం లేదన్నారు. ఎథిక్స్ కమిటీతో చర్చించకుండా మూకుమ్మడిగా కాంగ్రెస్ సభ్యులను ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు.

మేమూ బహిష్కరించాం - కిషన్‌రెడ్డి



కాంగ్రెస్ సభ్యుల మూకుమ్మడి సస్పెన్షన్‌కు నిరసనగా తాము కూడా సభను బహిష్కరించామని బీజేపీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తెలిపారు. సస్పెన్షన్‌పై ఏకపక్షం నిర్ణయం తీసుకోవడం అన్యాయమన్నారు. జానారెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని సూచిస్తే సీఎం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని విమర్శించారు.

వైద్యమందక అంగన్‌వాడీ టీచర్ మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆందోళన

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఆర్‌డీఓ హామీతో ఆందోళన విరమణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

సకాలంలో వైద్యమందక అంగన్‌వాడీ టీచర్ మృతి చెందింది. ఈ ఘటన ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో మంగళవారం జరిగింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే మరణించిందని మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. పోలీసులు, రిమ్స్ ఇన్‌చార్జి డైరెక్టర్ చెప్పినప్పటికీ వినకపోవడంతో ఆర్‌డీఓ వచ్చి న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఉట్నూర్‌కు చెందిన అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ(42) దగ్గు, జలుబుతో బాధపడుతుండటంతో కుటుంబీకులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం రిమ్స్ రెఫర్ చేశారు. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో మంగళవారం ఉదయం చేర్పించారు. ఉదయం డ్యూటీ డాక్టర్ ఎక్స్‌రే తీయించాలని రాసి వెళ్లిపోయారు. సిబ్బంది మాత్రం ఇన్‌పేషెంట్ అని మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఎక్స్‌రే తీయిస్తామని నిర్లక్ష్యం చేశారు. కానీ, మరోవైపు శశికళ పరిస్థితి విషమించింది. డ్యూటీలో ఉన్న సిబ్బందికి శశికళ పరిస్థితి గురించి కొడుకు వసంత్, భర్త వామన్ చెప్పినప్పటికీ పెద్దగా పట్టించుకోలేదు.

రెండు ఇంజెక్షన్లు వేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆమె పరిస్థితి విషమించి చనిపోయింది. 'నా భార్య పరిస్థితిని అంచనా వేయకుండా వైద్యులు నిర్లక్ష్యం చేశారు. రోగి పరిస్థితి గురించి డాక్టర్‌కు చెబితే సెల్‌ఫోన్లలో కాలక్షేపం చేస్తూ కనీసం చూడలేదు. పైగా, ఏం కాదులే' అంటూ తన తల్లి ప్రాణాలు బలి తీసుకున్నారని కొడుకు వసంత్ కన్నీరుమున్నీరయ్యాడు. వార్డు డ్యూటీలో ఉన్న వైద్యు లు, సిబ్బందిపై చర్యలు తీసుకునే వరకు మృత దేహాన్ని తీసుకెళ్లబోమని మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు పట్టుపట్టారు. పోలీసులు బాధితులకు ఎంత సర్ది చెప్పినా ససేమిరా అన్నారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.మల్లేష్ ఘటనాస్థలికి చేరుకొని న్యాయం కావాలని బాధితులకు అండగా నిలిచారు. ఇన్‌చార్జి రిమ్స్ డైరెక్టర్ శ్రీహరి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా వినలేదు. కలెక్టర్ వచ్చి హామీ ఇచ్చే వరకు కదలబోమని పట్టు బట్టారు.

టూటౌన్ సీఐ స్వామి సమాచారంతో ఆర్ డీఓ సూర్యనారాయణ అక్కడకు చేరుకున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మృతురాలి భర్త వామన్ ఆర్‌డీఓ కాళ్లపై పడి ప్రాధేయపడుతూ కన్నీరు పెట్టడం పలువురిని కలిచి వేసింది. ఆర్డీఓ బాధితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా చూస్తామని ఆర్డీఓ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కోసం..

రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ధర్నాలు

నవతెలంగాణ-యంత్రాంగం



ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ధర్నాలు చేపట్టారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో జరిగిన ధర్నాకు టీఆర్ఎస్ నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు మాదగోని శ్రీనివాసగౌడ్, టీజేఏసీ, తెలంగాణ ఇంటిపార్టీ నాయకులు మద్దతు తెలిపారు. వరంగల్‌లోని హన్మకొండ అంబేద్కర్ సెంటర్‌లో మహాధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు గండ్ర వెంకటరమణారెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి మద్దతు ప్రకటించారు. వరంగల్ రూరల్ జిల్లా ఆత్మకూరు మండలకేంద్రంలో ధర్నా చేశారు. వరంగల్ అర్బన్ జిల్లా ఎల్కతుర్తి, హసన్‌పర్తి, భీమరదేవరపల్లిలలో, జనగామ జిల్లా లింగాలఘనపురంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల పక్ష నాయకులు, ప్రజా, సామాజిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఎంఆర్‌పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు తూరుగంటి అంజయ్య అధ్యక్షతన 'మహా ధర్నా' కార్యక్రమం చేపట్టారు. జయశంకర్, మహబూబాబాద్ జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ సెంటర్లలో ధర్నాలు చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ఇంద్రవెల్లిలో రాస్తారోకో చేపట్టారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీపట్నంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే దీక్షకు దిగారు. వారి దీక్షలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి భూపాల్ మద్దతు తెలిపారు. మహేశ్వరం, మాడ్గుల, షాద్‌నగర్, జిల్లేడ్ చౌదరిగూడ, ఆమనగల్, యాచారం తదితర మండలాల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. వికారాబాద్ జిల్లా కొడంగల్, కుల్కచర్ల, తాండూరు, పెద్దేముల్, పరిగి తదితర మండలాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద ధర్నాలు చేశారు.

ఫోర్జరీ సంతకాలపై ఐదుగురికి శిక్ష

- మూడేండ్ల జైలు, రూ.3 వేలు జరిమానా
- ముగ్గురు రైతులు, ఇద్దరు వీఆర్వోలు

నవతెలంగాణ-పెద్దపల్లి రూరల్

నకిలీ పాసుపస్తకాలు తయారు చేసిన కేసులో ఐదుగురికి మూడేండ్ల జైలు శిక్ష, రూ.3వేల చొప్పున జరిమానా విధిస్తూ పెద్దపల్లి మున్సిఫ్ కోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు, ఇద్దరు వీర్వోలు కలిసి ఫోర్జరీ సంతకాలు చేసి బ్యాంకులో రుణం తీసుకునేందుకు ప్రయత్నించారని విచారణలో రుజువు కావడంతో ఈ శిక్ష పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బొమ్మక కొమురయ్య, ఆయన కుమారుడు సతీష్, గాండ్ల రాజేశం కలిసి పెద్దపల్లి పట్టణంలోని ఎస్‌బీహెచ్, ఏడీబీ బ్యాంకుల్లో 2009లో భూమిపై రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారు.

అనంతరం బ్యాంకు అధికా రులు సంబంధిత పాసుపుస్తకాలను తహసీల్దార్ కార్యాలయానికి పంపి విచారణ చేపట్టాలని ఆదేశం చారు. వాటిపై ఫోర్జరీ సంతకాలున్నాయని అప్పటి పెద్దపల్లి తహసీల్దార్ మక్బూర్ అలీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాసుపుస్త కాలపై ఉన్నవి ఫోర్జరీ సంతకాలేనని నిర్ధారించి ముగ్గురు రైతులను, ఇద్దరు వీఆర్వోలను కోర్టుకు హాజరుపరిచారు. విచారణ అనంతరం జడ్జి రాజేం దర్ వీఆర్వోలు బోగె శంకరయ్య, సోగాల నాగరాజు, రైతులు బొమ్మక కొమురయ్య, బొమ్మక సతీష్, గాండ్ల రాజేశంకు మూడేండ్ల జైలుశిక్షతోపాటు రూ.మూడు వేల చొప్పున జరిమానా విధించినట్టు పెద్దపల్లి పోలీసులు తెలిపారు.

ఏపీ మండలిలో తెలంగాణ సమావేశాలు

- నేతి విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహణ
- పోలీసుల దురుసు ప్రవర్తన
- లాబీలో సభ్యులను కలవకుండా ఆంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన శాసనమండలిలో తెలంగాణ మండలి సమావేశాలు మంగళవారం జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం శాసనమండలిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో జూబ్లీహాల్ సమావేశ మందిరాన్ని తెలంగాణ శాసనమండలిగా మార్చారు. దీంతో తెలంగాణ ఆవిర్భావం నుంచి జూబ్లీహాల్‌లోనే శాసనమండలి సమావేశాలు జరుగుతున్నాయి. సోమవారం ఉభయసభలనుద్దేశించి గవర్నర్ నరసింహన్ ప్రసంగించిన విషయం తెలిసిందే. శాసనమండలి చైర్మెన్ కె స్వామిగౌడ్ కంటికి గాయం కావడంతో ఆయన లేకుండానే ఏపీ మండలిలో తెలంగాణ సమావేశాలు నిర్వహించడం గమనార్హం. శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్ అధ్యక్షతన జరిగాయి. శాసనమండలి ఆవరణలో పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. అడుగడుగునా పోలీసు ఆంక్షలు ఉన్నాయి. జర్నలిస్టులను అసాంఘిక శక్తులను చూసినట్టుగా ఉందని పలువురు వ్యాఖ్యానించారు. జర్నలిస్టుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. లాబీలోకి వెళ్లకుండా ఆంక్షలు విధించారు. లాబీలోకి వెళ్లి సభ్యులను కలిసేందుకు గతంలో అవకాశముండేది. ఈసారి లాబీలోకి వెళ్లనివ్వకుండా తలుపులు బిగించడం గమనార్హం. జర్నలిస్టులు గ్యాలరీలోకి వచ్చే సమయంలో నాలుగు చోట్ల పోలీసులు తనిఖీ చేశారు. 'జేబులో ఏముంది, దువ్వెన ఉందా?, దువ్వెనలో కత్తి ఇముడ్చారా?, సిగరెటు తాగుతారా?, అగ్గిపెట్టె తెచ్చారా? వంటి ప్రశ్నలు పోలీసులు అడిగి అవమానానికి గురిచేశారు?'అని పలువురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. లాబీ పాస్ ఉన్నా వెళ్లేందుకు అవకాశం లేకుండా హక్కులను కాలరాస్తున్నారని చెప్పారు. లాబీలోకి వెళ్లనివ్వలేదు మరోవైపు గ్యాలరీ వద్ద మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదని మరికొందరు జర్నలిస్టులు అన్నారు. పాత మండలిలో సమావేశాలు నిర్వహించడం పట్ల సభ్యులు, జర్నలిస్టులందరూ ఆనందం వ్యక్తం చేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-హాలియా

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా హాలియా మండలం పంగవానికుంట గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం... రైతు సురభి సత్యనారాయణ(35) తన రెండెకరాలతో పాటు, పదెకరాలు కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాడు. పంట పెట్టుబడి కోసం రూ.10 లక్షలు అప్పులు తెచ్చాడు. పంట దిగుబడి సరిగ్గా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపానికి గురై పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు.

పంట నష్టం, అప్పులతో అన్నదాత ఆత్మహత్య

టీ జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఆవేదన

- నేటి నుంచి దేశవ్యాప్త ఎంఎస్‌పీ సత్యాగ్రహం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పంట నష్టాలతో రైతులు అప్పుల పాలవుతున్నారని టీ జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. పంటలు వేసేందుకు ఖర్చులు పెరగడం.. పండిన తరువాత గిట్టుబాటు ధర రాకపోవడం.. ఫలితంగా అప్పుల బాధలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా మూడేండ్లుగా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు పండటం లేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించి లాభసాటి ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి దేశవ్యాప్త ఎంఎస్‌పీ సత్యాగ్రహాన్ని పురస్కరించుకొని మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో మార్కెట్ కొనుగోలు కేంద్రాల్లో దళారుల మోసాలను ప్రభుత్వం అరికట్టాలన్నారు. రైతులకు లాభం చేకూరే విధంగా కనీస మద్దతు ధర చెల్లించాలన్నారు. లేకపోతే వ్యవసాయం కుంటుబడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సహకార సంఘాలకు బదులు ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయడం విచారకరమన్నారు. ఊరు మీద పట్టుసాధించుకోవడానికి కొంతమందితో ఇలాంటి కమిటీలను నెలకొల్పడం శోచనీయమన్నారు. కార్పొరేషన్లకు.. రైతు సమన్వ కమిటీలకు సమన్వయాన్ని ప్రభుత్వం తేల్చకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు.

ఈ కమిటీలకు కార్పొరేషన్ల ద్వారా నిధులు మళ్లిస్తారేమోననే అనుమానం వ్యక్తం చేశారు. ఒప్పంద పత్రాలపై సంతకాలు లేకుండా ప్రయివేటు కంపెనీలు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తూ వారిని మోసం చేస్తున్నాయని చెప్పారు. 'రైతులకు లాభసాటి ధరలు, రైతాంగానికి శాశ్వత రుణవిముక్తి' అన్న రెండ ముఖ్యడిమాండ్లతో దేశ వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. ఇందులో బాగంగా నాసిక్ నుంచి ముంబాయి వరకు రైతులు నిర్వహించిన మహాపాదయాత్ర దేశానికి ఆదర్శం కావాలన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో రైతులు ముందుకుసాగాలను పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కనీస మద్దతు ధర వాస్తవాలను, మార్కెట్లో రైతు కష్టాలను తెలుసుకునేందుకు ఎంఎస్‌పీ సత్యాగ్రం పేరుతో దేశంలో పలు మార్కెట్ యార్డులను సందర్శిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 14న కర్నాటకలో, 15నకర్నూలు, 16న సూర్యాపేట యార్డులను సందర్శిస్తామన్నారు. అంతకుముందు యోగేంద్ర యాదవ్ (స్వరాజ్ అభియాన్) మాట్లాడుతూ పంట ఉత్పత్తి ఖర్చులపై 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్‌డీఏ ప్రభుత్వం హామీఇచ్చిందని గుర్తుచేశారు. నాలుగేండ్లైనా పట్టింపులేకపోగా..2018–19 బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించిన కనీస మద్దతు ధర హామీతో పొంతనలేకుండా లోపభూయిష్టంగా ఉందని మండిపడ్డారు. 2017లో ఖరీఫ్‌లో ప్రకటించిన మద్దతు ధరలు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల కంటే తక్కువగా విక్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా కొద్ది మేరకు తప్ప పంటలను కొనుగోలు చేయడంలేదని మండిపడ్డారు. సమావేశంలో కన్నెగంటి రవి (తెలంగాణ రైతు జేఏసీ), కల్నల్ జై వీర్ (జై కిసాన్ ఆందోళన్), బి.కొండల్ (రైతు స్వరాజ్య వేదిక), అవినాష్ మాలవీయ (స్వరాజ్ అభియాన్‌లు ప్రసంగించారు.

MIDHANI

MISHRA DHATU NIGAM LIMITED

Our Company was incorporated as Mishra Dhatu Nigam Private Limited on November 20, 1973 under applicable provisions of the Companies Act, 1956, with the Registrar of Companies, Andhra Pradesh and Telangana at Hyderabad (**"RoC"**). Being a Government Company, the word 'private' was deleted from the name of our Company by the RoC on June 15, 1974 by virtue of General Statutory Rules (**"G.S.R."**) No. 1234 dated December 30, 1958 issued by the Central Government. The status of our Company was changed from 'private limited company' to 'deemed public limited company' under the provision of section 43A of the Companies Act, 1956 with effect from July 01, 1983. Thereafter, the status of our Company was again changed to 'private limited' pursuant to the notification of the Companies (Amendment) Act, 2000 on February 27, 2001 and the word 'private' was not inserted in the certificate of incorporation by virtue of the above said G.S.R. Our Company was converted into a 'public limited company' with effect from November 13, 2017 and a fresh certificate of incorporation consequent upon conversion to public limited company was issued by the RoC. For further details, see "*History and Certain Corporate Matters*" on page 114 of the Red Herring Prospectus dated March 08, 2018 (**"RHP"**).

Registered and Corporate Office: P.O. Kanchanbagh, Hyderabad - 500 058, Telangana, India; **Contact Person:** Paul Antony, Company Secretary and Compliance Officer; **Tel:** +91-040-24340853; **Fax:** + 91-040-24340214; **E-mail:** secretary@midhani.com; **Website:** www.midhani.com; **Corporate Identity Number:** U14292TG1973GOI001660

OUR PROMOTER: THE PRESIDENT OF INDIA ACTING THROUGH THE MINISTRY OF DEFENCE

PUBLIC OFFER OF 48,708,400 EQUITY SHARES OF FACE VALUE OF ₹10 EACH ("EQUITY SHARES") OF MISHRA DHATU NIGAM LIMITED ("OUR COMPANY") THROUGH AN OFFER FOR SALE BY THE PRESIDENT OF INDIA ACTING THROUGH THE MINISTRY OF DEFENCE ("THE SELLING SHAREHOLDER") FOR CASH AT A PRICE* OF ₹[•] PER EQUITY SHARE (THE "OFFER PRICE"), AGGREGATING UPTO ₹[•] MILLION ("THE OFFER"). THE OFFER INCLUDES A RESERVATION OF UP TO 1,873,400 EQUITY SHARES AGGREGATING TO ₹ [•] MILLION FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES (AS DEFINED HEREIN) ("EMPLOYEE RESERVATION PORTION"). THE OFFER LESS EMPLOYEE RESERVATION PORTION IS REFERRED TO AS THE NET OFFER. THE OFFER AND THE NET OFFER WILL CONSTITUTE 26.00% AND 25.00% RESPECTIVELY, OF THE POST OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.

**Retail Discount of ₹ 3 per Equity Share to the Offer Price is being offered to the Retail Individual Bidders and Employee Discount of ₹ 3 per Equity Share to the Offer Price is being offered to the Eligible Employees bidding in the Employee Reservation Portion.*

Price Band: ₹ 87 to ₹ 90 per Equity Share of face value of ₹10 each

Retail Discount and Employee Discount: ₹ 3 per Equity Share on Offer Price.

The Floor Price is 8.7 times the face value of Equity Shares and the Cap Price is 9.0 times the face value of Equity Shares

Bids can be made for a minimum of 150 Equity Shares and in multiples of 150 Equity Shares thereafter

Risks to Investors:

i. **The two Book Running Lead Managers associated with the Offer have handled 19 public offers in the past three years, out of which 6 offers closed below the offer price on listing date.**

ii. **Based on the Basic and Diluted EPS for the year ended March 31, 2017, P/E at the Floor Price is 12.91 times and at the Cap Price is 13.35 times. Since, there are no comparable listed companies in India engaged in the same line of business as the Company, comparison with industry peers are not applicable.**

iii. **The average cost of acquisition of Equity Shares for our Promoter Selling Shareholder is ₹ 10, and the Offer Price at upper end of the Price Band is ₹ 90.**

iv. **Further, investors should take note of risk factor number 2 on page 17 of the RHP titled "As a result of national securities concerns, certain information in relation to our business and operations is classified as 'secret and confidential' pursuant to which we have neither disclosed such information in the RHP nor provided such information to the BRLMs and other intermediaries and advisors involved in the Offer."**

BASIS FOR OFFER PRICE

The Offer Price will be determined by our Company and the Selling Shareholder in consultation with the BRLMs, on the basis of assessment of market demand for the Equity Shares through the Book Building Process and on the basis of quantitative and qualitative factors as described below. The face value of the Equity Shares is ₹10 each and the Offer Price is 8.7 times the face value at the lower end of the Price Band and 9.0 times the face value at the higher end of the Price Band.

Qualitative Factors

Some of the qualitative factors which form the basis for the Offer Price are:

- Most advanced and unique facilities.
- Capability to manufacture wide range of advanced products.
- Strong long term customer relationships.
- Research and development based technology development.
- Highly Qualified and Experienced Management and Management Systems.

For further details see, "Our Business", "Risk Factors" and "Financial Statements" beginning on pages 97, 17 and 141, respectively, of the RHP.

Quantitative Factors

The information presented below relating to our Company is based on the Restated Financial Statements. Our Company has only one set of restated financial statements since it has no associates, subsidiaries, joint ventures to consolidate. For further details, see "Financial Statements" on page 141 of the RHP.

Some of the quantitative factors which may form the basis for computing the Offer Price are as follows:

1. Basic and Diluted Earnings Per Share ("EPS"), as adjusted for change in capital: As per our Restated Financial Statements:

Year ended	Basic & Diluted EPS (in ₹)	Weight
March 31, 2017	6.74	3
March 31, 2016	6.37	2
March 31, 2015 (proforma)	5.53	1
Weighted Average	**6.42**	
Half year ended September 30, 2017*	1.46	

** Not Annualized*

Note:

i. The face value of equity share is ₹10 each.

ii. Basic EPS: Net Profit after tax as restated divided by weighted average number of Equity Shares outstanding at the end of the period/ year at the end of the period/ year.

iii. Diluted EPS: Net Profit after tax as restated divided by weighted average number of Equity Shares outstanding at the end of the period/year for diluted EPS.

iv. Weighted average number of Equity Shares is the number of Equity Shares outstanding at the beginning of the year/period adjusted by the number of Equity Shares issued during the year/period multiplied by the time weighting factor. The time weighting factor is the number of days for which the specific shares are outstanding as a proportion of the total number of days during the year/period.

v. The above statement should be read with significant accounting policies and notes on Restated Financial Statements as appearing in the Financial Statements.

vi. EPS calculations have been done in accordance with Indian Accounting Standard Ind AS 33 - "Earning per share" prescribed under section 133 of the Companies Act, 2013 read with rule 3 of the Companies (Indian Accounting Standards) Rules, 2015 (as amended).

2. Price/Earning (P/E) ratio in relation to Offer Price of ₹[•] per Equity Share of ₹10 each:

Sr. No.	Particulars	Times (x)
1.	P/E ratio on the Basic and Diluted EPS for the year ended March 31, 2017 at the Floor Price	12.91
2.	P/E ratio on the Basic and Diluted EPS for the year ended March 31, 2017 at the Cap Price	13.35

Industry P/E Ratio

There are no comparable listed companies in India engaged in the same line of business as the Company, hence comparison with industry peers is not applicable.

3. Return on Net Worth ("RoNW"):

Period ended	RoNW (%)	Weight
March 31, 2017	17.93	3
March 31, 2016	19.26	2
March 31, 2015(proforma)	19.19	1
Weighted Average	**18.58**	
September 30, 2017	3.72*	-

* RoNW is not annualized

Note:

i. Return on Net Worth has been computed as Net Profit after tax as divided by Net Worth at the end of the period/year.

ii. Net Worth for Equity Shareholders has been computed as sum of share capital and reserves and surplus (includes Securities Premium and Surplus / (Deficit) in Standalone Statement of Profit and Loss).

4. Minimum Return on Increased Net Worth for maintaining Pre-Offer EPS for the year ended March 31, 2017

There will be no change in the Networth post offer as the Offer is by way of Offer for sale by Selling Shareholder.

5. Net Asset Value ("NAV") per Share:

Year Ended	NAV Per share (₹)
March 31, 2017	37.60
Half year ended September 30, 2017	39.15
After the Offer	There will be no change in the NAV post Offer, as the Offer is by way of an Offer for Sale by Selling Shareholder.

Note: Net Assets Value per Equity Share (₹) = Net worth as restated at the end of the year divided by Number of Equity Shares outstanding at the end of the year.

6. Comparison of accounting ratios with Industry Peers

There are no comparable listed companies in India that engage in the same line of business as the Company, hence comparison with industry peers is not applicable.

7. The Offer price is [•] times of the face value of the Equity Shares.

The Offer Price of ₹[•] has been determined by our Company and Selling Shareholder, in consultation with the BRLMs on the basis of the demand from investors for the Equity Shares through the Book-Building Process and is justified in view of the above qualitative and quantitative parameters. Investors should read the above mentioned information along with "Risk Factors" and "Financial Statements" beginning on pages 17 and 141, respectively, to have a more informed view. The trading price of the Equity Shares of our Company could decline due to the factors mentioned in "Risk Factors" beginning on page 17 or any other factors that may arise in the future and you may lose all or part of your investments.

For further details, please see the section entitled "Basis for Offer Price" beginning on page 73 of the RHP.

BID/OFFER PERIOD:

BID/OFFER OPENS ON WEDNESDAY, MARCH 21, 2018 | BID/ OFFER CLOSES ON FRIDAY, MARCH 23, 2018

ASBA* | **Simple, Safe, Smart way of Application - Make use of it !!!**

***Applications Supported by Blocked Amount (ASBA) is a better way of applying to issues by simply blocking the fund in the bank account, investors can avail the same. For details, check section on ASBA below.**

Mandatory in public issues from January 01, 2016. No cheque will be accepted.

In case of any revision to the Price Band, the Bid/Offer Period will be extended by at least three additional Working Days after such revision of the Price Band, subject to the total Bid/Offer Period not exceeding 10 Working Days. Any revision in the Price Band and the revised Bid/Offer Period, if applicable, will be widely disseminated by notification to the Stock Exchanges, by issuing a press release, and also by indicating the change on the website of the Book Running Lead Managers and at the terminals of the other members of the Syndicate.

In terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended (**"SCRR"**), this is an Offer for at least 25% of the post-Offer paid-up Equity Share capital of our Company. In accordance with Regulation 26(1) of the Securities and Exchange Board of India (Issue of Capital and Disclosure Requirements) Regulations, 2009, as amended (**"SEBI ICDR Regulations"**), the Offer is being made through the Book Building Process wherein 50% of the Net Offer shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers (**"QIBs"**) (**"QIB Portion"**). 5% of the QIB Portion shall be available for allocation on a proportionate basis to Mutual Funds only, and the remainder of the QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIB Bidders, including Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 15% of the Net Offer shall be available for allocation on a proportionate basis to Non-Institutional Bidders and not less than 35% of the Net Offer shall be available for allocation to Retail Individual Bidders in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received at or above the Offer Price. Further, 1,873,400 Equity Shares have been reserved for allocation on a proportionate basis to Eligible Employees, subject to valid bids being received at or above the Offer Price. All potential Bidders shall mandatorily participate in the Offer through an Application Supported by Blocked Amount (**"ASBA"**) process by providing details of their respective bank account which will be blocked by the Self Certified Syndicate Banks (**"SCSBs"**). For details, see "Offer Procedure" beginning on page 298 of the RHP.

Bidders/Applicants should ensure that DP ID, PAN and the Client ID are correctly filled in the Bid cum Application Form. The DP ID, PAN and Client ID provided in the Bid cum Application Form should match with the DP ID, PAN and Client ID available in the Depository database, otherwise, the Bid cum Application Form is liable to be rejected. Bidders/Applicants should ensure that the beneficiary account provided in the Bid cum Application Form is active. Bidders/Applicants should note that on the basis of the PAN, DP ID and Client ID as provided in the Bid cum Application Form, the Bidder/Applicant may be deemed to have authorized the Depositories to provide to the Registrar to the Offer, any requested Demographic Details of the Bidder/Applicant as available on the records of the depositories. These Demographic Details may be used, among other things, for giving Allotment Advice or for other correspondence(s) related to the Offer. Bidders/Applicants are advised to update any changes to their Demographic Details as available in the records of the Depository Participant to ensure accuracy of records. Any delay resulting from failure to update the Demographic Details would be at the Bidders/Applicants' sole risk.

CONTENTS OF THE MEMORANDUM OF ASSOCIATION OF OUR COMPANY AS REGARDS ITS OBJECTS: For information on the main objects and other objects of our Company, see the section titled "History and Certain Corporate Matters" beginning on page 114 of the RHP and Clause III of the Memorandum of Association of our Company. The Memorandum of Association of our Company is a material document for inspection in relation to the Offer. For further details, see the section titled "Material Contracts and Documents for Inspection" beginning on page 361 of the RHP.

LIABILITY OF THE MEMBERS OF THE COMPANY: Limited by shares

AMOUNT OF SHARE CAPITAL OF OUR COMPANY AND CAPITAL STRUCTURE: As on the date of the RHP, the authorised share capital of our Company is ₹ 2,000,000,000 divided into 200,000,000 Equity Shares of ₹10 each. The issued, subscribed and paid-up share capital of our Company before the Offer is ₹ 1,873,400,000 divided into 187,340,000 Equity Shares of ₹10 each. For details of the Capital Structure, see "Capital Structure" beginning on the page 61 of the RHP.

NAMES OF THE SIGNATORIES TO THE MEMORANDUM OF ASSOCIATION OF OUR COMPANY AND THE NUMBER OF EQUITY SHARES SUBSCRIBED BY THEM: President of India through Mr. M.M. Sen, Secretary, Defence Production, Ministry of Defence - 6 Equity Shares, Mr. B. D. Nag Chaudhari, Scientific Advisor to Raksha Mantri, Raksha Mantralaya – 1 Equity Share, Mr. G. K. Abhyankar,Financial Advisor (Defence Services) - 1 Equity Share, Mr. R. V. Tamhankar, Director, Defence Metallurgical Research Laboratory – 1 Equity Share and Mr. P. V. Desai, Director (Aero. Ind.), Ministry of Defence – 1 Equity Share, aggregating to 10 Equity Shares each of our Company. The liability of the members of the Company is limited. For details of the main objects of the Company as contained in the Memorandum of Association, see "History and Certain Corporate Matters" beginning on page 114 of the RHP.

LISTING: The Equity Shares offered through the Red Herring Prospectus are proposed to be listed on the BSE and the NSE. Our Company has received an 'in-principle' approval from the BSE and the NSE for the listing of the Equity Shares pursuant to letters dated January 31, 2018 and February 01, 2018, respectively. For the purposes of the Offer, the Designated Stock Exchange shall be BSE Limited (**'BSE'**).

DISCLAIMER CLAUSE OF SECURITIES AND EXCHANGE BOARD OF INDIA ("SEBI"): SEBI only gives its observations on the offer documents and this does not constitute approval of either the Offer or the specified securities or the offer document. Investors are advised to refer to page 277 of the RHP for the full text of the Disclaimer Clause of SEBI.

DISCLAIMER CLAUSE OF THE BSE (The Designated Stock Exchange) : "It is to be distinctly understood that the permission given by BSE Limited should not in any way be deemed or construed that the Red Herring Prospectus has been cleared or approved by BSE Limited nor does it in any manner warrant, certify the correctness or completeness of any of the contents of the Red Herring Prospectus". The investors are advised to refer to page no 282 of the Red Herring Prospectus for the full text of the Disclaimer clause of the BSE Limited.

DISCLAIMER CLAUSE OF THE NSE : "It is to be distinctly understood that the permission given by NSE should not in any way be deemed or construed that the offer document has been cleared or approved by NSE nor does it certify the correctness or completeness of any of the contents of the offer document." The investors are advised to refer to page no 282 of the Red Herring Prospectus for the full text of the 'Disclaimer Clause of NSE'.

GENERAL RISKS: Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in the Offer unless they can afford to take the risk of losing their entire investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares in the Offer have not been recommended or approved by the Securities and Exchange Board of India (**"SEBI"**), nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the RHP. Specific attention of the investors is invited to "Risk Factors" on page 17 of the RHP.

BOOK RUNNING LEAD MANAGERS		REGISTRAR TO THE OFFER	COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER
SBI Capital Markets Limited 202, Maker Tower 'E, Cuffe Parade, Mumbai - 400005, Maharashtra, India Tel: +91 (22) 22178300; Fax: +91 (22) 22188332; E-mail: midhani.ipo@sbicaps.com Investor grievance e-mail: investor.relations@sbicaps.com Contact Person: Janardhan Wagle; Website: www.sbicaps.com SEBI Registration No.: INM000003531	IDBI capital **IDBI Capital Markets & Securities Limited** (Formerly known as IDBI Capital Market Services Limited) 3rd Floor, Mafatlal Centre, Nariman Point, Mumbai – 400 021, Maharashtra, India Tel.: +91 22 4322 1212; Fax: +91 22 2285 0785; E-mail: ipo.midhani@idbicapital.com Investor grievance e-mail: redressal@idbicapital.com; Contact Person: Sumit Singh Website: www.idbicapital.com; SEBI Registration No.: INM000010866	alankit **Alankit Assignments Limited** 205-208, Anarkali Complex, Jhandewalan Extension, New Delhi- 110055, India Tel: +91 11-4254 1234; 2354 1234; Fax: +91 11 4154 3474 Email: midhani_ipo@alankit.com; Investor grievance email: midhani_igr@alankit.com; Contact Person: Pankaj Goenka / Bojiman Kh; Website: www.alankit.com SEBI Registration No: INR000002532	**Paul Antony,** P.O. Kanchanbagh, Hyderabad - 500 058, Telangana, India Tel: +91-040-24340853; Fax: + 91-040-24340214 E-mail: secretary@midhani.com Website: www.midhani.com Investors can contact the Company Secretary and Compliance Officer, the BRLMs and the Registrar to the Offer in case of any pre-Offer or post-Offer related problems such as non-receipt of Allotment Advice, non credit of Allotted Equity Shares in the beneficiary account or refund orders respectively.

AVAILABILITY OF RHP: Investors are advised to refer to the RHP and the Risk Factors beginning on page 17 of the RHP before applying in the Offer. Full copy of the RHP is available on the website of the SEBI at www.sebi.gov.in, the websites of the BRLMs at www.sbicaps.com and www.idbicapital.com and BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively.

AVAILABILITY OF BID CUM APPLICATION FORM: Bid cum Application form can be obtained from the Registered Office of the Company: **MISHRA DHATU NIGAM LIMITED**, Tel: +91-040-24340853; Fax: + 91-040-24340214; BRLMs: **SBI Capital Markets Limited,** Tel: +91 (22) 22178300, Fax: +91 (22) 22188332; **IDBI Capital Markets & Securities Limited**, Tel.: +91 (22) 4322 1212, Fax: +91 (22) 2285 0785; at the Syndicate Member - **SBICAP Securities Limited**, Tel.: +91 (22) 4227 3300, Fax: +91 (22) 4228 3390; at selected locations of Sub-Syndicate Members (as given below), Registered Brokers, RTAs, CDPs participating in the Offer and at the Designated Branches of SCSBs, the list of which is available on the websites of the Stock Exchanges and SEBI. Bid cum Application Forms will also be available on the websites of BSE and NSE.

SUB-SYNDICATE MEMBERS: Achievers Equities Limited, Almondz Global Securities Ltd., Amit Jasani Financial Services Pvt Ltd., Anand Rathi Shares & Stock Brokers Limited, Ashika Stock Broking Ltd, Axis Capital Limited, Eureka Stock & Share Broking Services Ltd., HDFC Securities Limited, ICICI Securities Limited, India Infoline Limited, Inventure Growth & Securities Limited, J M Financial Services Limited, Jobanputra Fiscal Services Pvt Ltd., Karvy Stock Broking Limited, Keynote Capitals Limited, KJMC Capital Markets Services Limited, Kotak Securities Limited, LKP Securities Limited, Motilal Oswal Securities Limited, Prabhudas Liladhar Pvt. Limited, Pravin Ratilal Share And Stock Brokers Ltd., Sharekhan Limited, SMC Global Securities Limited and Tradebulls Securities (P) Ltd.

APPLICATIONS SUPPORTED BY BLOCKED AMOUNT (ASBA): Investors have to apply through the ASBA process. For details on the ASBA process, please refer to the details given in the ASBA Form and Abridged Prospectus and also please refer to "Offer Procedure" beginning on page 298 of the RHP. ASBA Forms can also be downloaded from the websites of BSE and NSE. ASBA Form can be obtained from the BRLMs, SCSBs, Registered Brokers, RTAs and CDPs, the list of which is available on the website of SEBI at http://www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognised=yes

PUBLIC OFFER ACCOUNT BANK AND REFUND BANK: Kotak Mahindra Bank Limited and Indian Overseas Bank.

All capitalised terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the RHP.


For **MISHRA DHATU NIGAM LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Company Secretary and Compliance Officer

Place: Hyderabad
Date: March 13, 2018

MISHRA DHATU NIGAM LIMITED is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offer of its equity shares and has filed the Red Herring Prospectus dated March 08, 2018 with the Registrar of Companies, Andhra Pradesh & Telangana at Hyderabad. The RHP shall be available on the website of the SEBI at www.sebi.gov.in, the websites of the Book Running Lead Managers at www.sbicaps.com and www.idbicapital.com and the websites of BSE and NSE at www.bseindia.com and www.nseindia.com. Any potential investor should note that investment in Equity Shares involves a high degree of risk. For details, potential investors should refer to the section titled "Risk Factors" beginning on page 17 of the RHP. Potential investors should not rely on the DRHP filed with SEBI for making any investment decision.

This announcement has been prepared for publication in India and may not be released in the United States. This announcement is not an offer to sell, nor a solicitation of any offer to buy, securities of our Company in the United States. The offer and sale of the Equity Shares referenced herein has not been, and will not be, registered with the U.S. Securities and Exchange Commission under the U.S. Securities Act of 1933, as amended (the **"U.S. Securities Act"**), or any U.S. state securities administrator under any applicable U.S. state securities laws, and unless the offer and sale of the Equity Shares is so registered, such Equity Shares may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and in accordance with any applicable U.S. state securities laws. The Equity Shares are being offered and sold outside the United States in offshore transactions in reliance on Regulation S under the U.S. Securities Act and the applicable laws of each jurisdictions where such offers and sales are made.

టిల్లర్‌సన్‌కు ఉద్వాసన !


రెక్స్ టిల్లర్‌సన్

- పోంపియోకు అమెరికా విదేశాంగ మంత్రి బాధ్యతలు

వాషింగ్టన్ :అమెరికా విదేశాంగ మంత్రి పదవి నుంచి రెక్స్ టిల్లర్‌సన్‌ను తొలగించినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ప్రకటించారు. ఆయన స్థానంలో సీఐఏ (సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ) డైరెక్టర్ మైక్ పోంపియోను నియమించనున్నట్టు తెలిపారు. టిల్లర్‌సన్ కంటే పోంపియో సమర్థవంతంగా విదేశాంగ శాఖ బాధ్యతలు నిర్వర్తించగలరని ట్రంప్ తన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. ఉత్తర కొరియాతో పాటు పలు దేశాలతో వాణిజ్య సంబంధాలపై అమెరికా కీలక చర్చలు జరుపనుంది. ఈ నేపథ్యంలో మంత్రివర్గంలో మార్పులు చేపట్టనున్నట్టు ట్రంప్ గతనెలలో ప్రకటించారు. ఎగ్జాన్‌మొబిల్ మాజీ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ టిల్లర్‌సన్‌కు గతేడాది ట్రంప్ అమెరికా విదేశాంగ మంత్రి బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే.

కిమ్‌తో భేటీకి ట్రంప్ షరతులు



వాషింగ్టన్: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్-జోంగ్-ఉన్‌తో భేటీ అయ్యేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ సాండర్స్ తెలిపారు. అయితే, ఈ భేటీలో ట్రంప్ పాల్గొనాలంటే ఉత్తరకొరియా పలు షరతులకు తలొగ్గాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ఉత్తర కొరియా తన అణ్వస్త్ర పరీక్షలు, క్షిపణుల తయారీని నిలిపివేయాలని కోరారు. గతవారం జాతీయ భద్రతా సలహాదారు దక్షిణ కొరియా ప్రతినిధి బృందం...ట్రంప్‌ను, కిమ్‌ని సమావేశానికి ఆహ్వానించినట్టు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ సమావేశం కోసం తామెంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని అన్నారు. ఈ సమావేశాలను అనేక స్థాయిలలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.

గాజాలో పాలస్తీనా ప్రధాని కాన్వాయ్‌పై ఉగ్రదాడి

- రమీ హమ్దల్లా సురక్షితం, ఐదుగురు భద్రతా సిబ్బందికి గాయాలు



గాజా : పాలస్తీనా ప్రధాని రమీ హమ్దల్లా కాన్వాయ్‌పై గాజాలో ఉగ్రదాడి జరిగింది. హమ్దల్లా లక్ష్యంగా ఉగ్ర వాదులు ఈ పేలుడుకు పాల్ప డినట్టు పోలీసులు అనుమా నిస్తున్నారు. అయితే, ప్రధాని వాహనం సెక్యూరిటీ చెక్‌పా యింట్ దాటి ముందుకు వెళ్లిన వెంటనే కాన్వాయ్‌పై బాంబు పేలింది. ఈ ఘటనలో ఐదుగురు భద్రతా సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రధాని సురక్షితంతా ఉన్నట్టు పీఎం కార్యాలయం వెల్లడించింది. పాలస్తీనా ప్రధాని కార్యాలయం ప్రతినిధి తెలిపిన వివ రాల ప్రకారం...గాజాలోని బీట్ హనౌన్ చెక్‌పాయింట్ వద్ద రమీ హమ్దల్లా కాన్వాయ్‌పై దాడి జరిగింది. ఈ దాడిలో పాలస్తీనా ప్రధాని తృటిలో తప్పించుకున్నారు. ఈదాడికి బాధ్యత వహిస్తున్నట్టు ఏ ఉగ్ర సంస్థ కూడా ప్రకటించుకోలేదు. ప్రధాని కాన్వాయ్‌పై దాడి ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ఖండించారు. ఇది కచ్చితంగా ఉగ్రవాద చర్య అని అనుమానిస్తున్నామని అన్నారు. ఈ దాడి వెనుక గాజా అధికార పార్టీ నేతలకు సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

బ్రిటన్ పార్లమెంటులో వైట్ పౌడర్ కలకలం



లండన్ : బ్రిటన్ పార్లమెంటులో వైట్ పౌడర్ కలకలం సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తులు వైట్‌పౌడర్‌తో ఉన్న లెటర్ ప్యాకెట్‌లను వెస్ట్‌మినిస్టర్ ఆఫీసులోకి పంపించారు. వాటిని తెరిచి చూడగా అందులో పౌడర్ ఉన్నట్టు తేలింది. రెండు లేఖల్లో పెట్టి దాన్ని పంపించారు. పలువురు బ్రిటన్ ఎంపీలు, వారీ ఆఫీసులు అక్కడే ఉండటంతో అధికారులు కంగారు పడ్డారు. ఆ పౌడర్‌ను పరీక్షించిన నిపుణులు ప్రమాదకరమైనది కాదని నిర్ధారించారు. అయితే, ఈ పౌడర్ పంపించడం వెనుక ఉగ్రవాద కోణం ఏదైనా ఉందేమోనని కౌంటర్ టెర్రరిజం కమాండ్ దర్యాప్తు ప్రారంభించాయి.

సింగపూర్ డీల్‌ను నిషేధించిన ట్రంప్


వాషింగ్టన్: సింగపూర్‌కు చెందిన బ్రాడ్‌కామ్ అనే సంస్థ 117 బిలియన్ డాలర్లు విలువ చేసే అమెరికాకు చెందిన క్వాల్‌కామ్ అనే చిప్స్ సంస్థను టేకోవర్ చేసుకునే ఓ పెద్ద వ్యాపార లావాదేవీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళ వారం నిలిపి వేశారు. భద్రతా పరమైన కారణాల దృష్ట్యా ఈ డీల్ నుంచి తప్పుకున్నామని ట్రంప్ తెలిపారు. ప్రతిపాదిత టేకోవర్‌ను తక్షణం శాశ్వతంగా రద్దు చేసుకోమని ఆదేశించారు. ఏ రూపంలోనైనా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మరే రూపంలోనైనా కొనుగోలు దారుడు క్వాల్‌కామ్‌ను తీసుకోవడాన్ని నిషేధించామంటూ ఉత్తర్వులు జారీ చేశారు. అమెరికా అధ్య క్షుని ఉత్తర్వులను సమీక్షిస్తున్నామని బ్రాడ్‌కామ్ ఒక ప్రకటనలో పేర్కొంది.

మైక్రోసాఫ్ట్‌లో మహిళా ఉద్యోగులకు
లైంగిక వేధింపులు



శాన్‌ఫ్రాన్సిస్కో : ప్రపంచంలో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీగా పేరున్న మైక్రోసాఫ్ట్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారు. 2010 నుంచి 2016 వరకు లింగ వివక్ష, లైంగిక వేధింపుల కింద 238 ఫిర్యాదులు వచ్చినట్టు తెలిసింది. గత కొన్నేండ్లుగా ఈ కంపెనీలో పనిచేస్తున్న మహిళలు తమపై జరుగుతున్న వేధింపులను, లింగ వివక్షపై చేసిన ఫిర్యాదులు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. మైక్రోసాఫ్ట్ ప్రతీసారి మహిళా ఉద్యోగుల జీతాల పెంపు, పదోన్నతుల విషయంలో అన్యాయం చేస్తుందని ఈ ఫిర్యాదుల్లో వెల్లడైంది. అయితే ఈ ఫిర్యాదులను మైక్రోసాఫ్ట్ ఖండిస్తోంది. దీనిపై 8 వేల మందికి పైగా మహిళా ఉద్యోగులను పిటిషనర్లుగా చేర్చి ఒక క్లాస్ యాక్షన్ దావాను కూడా మహిళల తరుపున వాదించే న్యాయవాదులు ఫైల్ చేస్తున్నారు. ఈ ప్రాసెస్‌లో భాగంగా సమర్పించిన లీగల్ ఫైలింగ్స్ మార్చి 12న వెలుగులోకి వచ్చాయి. 238 ఫిర్యాదుల్లో 118 మంది ఫిర్యాదులు లింగ వివక్షకు సంబంధించినవే ఉన్నాయి. సాధారణంగా ఇలాంటి ఫిర్యాదులను కంపెనీలు గోప్యంగా ఉంచుతాయి. దీంతో ఎన్ని ఫిర్యాదులు వెల్లువెత్తాయో చెప్పడం కూడా కష్టంగా మారుతోంది. అయితే ఈ విషయంపై స్పందించడానికి మైక్రోసాఫ్ట్ అధికార ప్రతినిధి నిరాకరించారు. ఇంకా క్లాస్ యాక్షన్ స్టేటస్‌పై అమెరికా జిల్లా జడ్జి జేమ్స్ రోబార్ట్ కూడా ఎలాంటి తీర్పు ప్రకటించలేదు. మహిళల ఫిర్యాదుల సంఖ్యను సీక్రెట్‌గా ఉంచాలని మైక్రోసాఫ్ట్ వాదిస్తోంది

ఆస్టరాయిడ్‌పై ఖనిజాల కోసం నాసా మైనింగ్!



వాషింగ్టన్ : భూమిపై క్రమంగా వనరులన్నీ అంతరించిపోతున్నాయి. ఈ నేపథ్యంలో మానవుడి కన్ను ఇతర గ్రహాలపై పడింది. మన ఉపగ్రహమైన చంద్రుడిని మొదలుకొని సౌరకుటుంబం చివర్లో ఉన్న మరగుజ్జు గ్రహం ప్లూటో వరకూ ఖగోళ శాస్త్రవేత్తలు దేనినీ వదలడం లేదు. ఇప్పుడు నాసా ఓ ప్రతిష్టాత్మక మిషన్ చేపట్టింది. భూమికి అతి సమీపంలో ఉన్న ఓ ఆస్టరాయిడ్‌పై ఉన్న ఖనిజాలను మైనింగ్ చేయడమే ఆ ప్రాజెక్ట్ లక్ష్యం. నాసాకు 2016లో ఫ్లోరిడాలోని కేప్ కానవెరాల్ నుంచి లాంచ్ చేసిన ఒసిరిస్-రెక్స్ ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఇది ఇప్పటికే 130 కోట్ల కిలోమీటర్లు ప్రయాణించింది. సూర్యుడి చుట్టూ తిరిగి భూమికి దగ్గర ఉన్న బెన్ను అనే ఆస్టరాయిడ్ దగ్గరికి ఇది రానుంది. ఈ ఏడాది ఆగస్ట్‌లో ఒసిరిస్-రెక్స్ బెన్నుకు సంబంధించిన తొలి ఫొటోలను అందించనుంది. ఏడాది పాటు ఆ ఆస్టరాయిడ్ చుట్టూ తిరుగుతూ.. దానికి సంబంధించిన ఫొటోలను సేకరించి పూర్తిగా అధ్యయనం చేయనుంది.

2020, జులైలో ఒసిరిస్-రెక్స్ బెన్ను ఆస్టరాయిడ్ ఉపరితలంపైకి చేరి మూడు శాంపిల్స్‌ను సేకరిస్తుంది. నాలుగేండ్ల పాటు అంతరిక్షంలో ఉన్న ఈ స్పేస్‌క్రాఫ్ట్.. కొన్ని సెకన్లలో ఆస్టరాయిడ్ ఉపరితలంపై శాంపిల్స్‌ను సేకరించి తిరుగు ప్రయాణమవుతుంది. ఈ బెన్ను ఆస్టరాయిడ్ ప్రతి ఆరేండ్లకోసారి భూమికి దగ్గరగా వస్తుంది. ఇలాంటి ఆస్టరాయిడ్స్ పది శాతం ఇనుము, నికెల్‌తో ఏర్పడ్డాయని అంచనా వేస్తున్నారు. ఇక బెన్నుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒసిరిస్-రెక్స్ సేకరించిన తర్వాత దానిని శాస్త్రవేత్తలు విశ్లేషించి.. ఇది భవిష్యత్తులో భూమిని ఢీకొనే ప్రమాదం ఉందా లేదా అనే అంశంపై అధ్యయనం చేపట్టనున్నారు. ఒసిరిస్-రెక్స్ 2021 మార్చిలో భూమికి తిరుగు ప్రయాణమవుతుంది. 2023, సెప్టెంబర్‌లో భూమికి దగ్గరగా వచ్చిన సమయంలో అది సేకరించిన శాంపిల్స్‌ను కిందికి వదిలేస్తుంది. రాకెట్ ఇంధనం కోసం ఆస్టరాయిడ్లనే పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలు నమ్ముకున్నారు. దీనివల్ల ఆస్ట్రోనాట్లు, స్పేస్‌క్రాఫ్ట్‌లు ఎక్కువకాలం కక్షలో ఉండే వీలు కలుగుతుంది. రిచర్డ్ బ్రాన్సన్‌లాంటి బడా పారిశ్రామికవేత్తలు ఆస్టరాయిడ్లపై మైనింగ్ కోసం భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. మన సౌరకుటుంబంలో కోట్ల కొద్దీ ఆస్టరాయిడ్స్ ఉన్నాయి. ఈ ఆస్టరాయిడ్స్‌పై అత్యంత విలువ చేసే ఖనిజాలు ఉన్నాయి. మన ప్రపంచం మొత్తం జీడీపీ 80 లక్షల కోట్ల డాలర్లు. ఆస్టరాయిడ్లపై ఉన్న ఖనిజాల విలువ దీనికి 192283 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

మహిళలపై జరుగుతున్న దాడులపై ఐరాస ఆందోళన



న్యూయార్క్ : మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. మహిళలపై చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలు మానవ హక్కుల పరిరక్షణకు సవాల్‌గా మారాయని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియస్ గుటెరస్ తెలిపారు. తనను తాను గొప్ప స్త్రీవాదిగా పేర్కొన్న ఆయన అందరూ మహిళల హక్కులను సాధించటానికి, సమానత్వాన్ని సాధిం చటానికి చేయూతనివ్వాలని సూచించారు. మహిళలపై దాడులకు, వివక్షకు అనేక సంఘాలు, కంపెనీలు, ఆర్థిక వ్యవస్థలు బాధ్యులని వ్యాఖ్యానించారు. మహిళల, బాలికల హక్కుల కోసం పోరాటం చేయాలని కోరారు. 'మీటూ', 'టైమ్ అప్' సోషల్‌మీడియాలో వస్తున్న కదలికలపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతు న్నాయని అన్నారు. మహిళలు శాస్త్ర వేత్తలుగా, గణిత శాస్త్రజ్ఞులుగా మార్గదర్శకులుగా ఉన్నారు. అట్టడుగున ఉన్న గ్రామీణ మహిళల, బాలికల సాధికారతకు కృషి చేయాల్సిన అవసరముందని సూచించారు. ప్రపంచ వ్యాప్త పరిశోధన, అభివృద్ధి తదితర రంగాలలో 30శాతం కంటే తక్కువగానే మహిళలున్నారని పేర్కొన్నారు. ఆస్కార్ అవార్డులకు పురుషులు 33 మంది ఎంపిక కాగా, కేవలం ఆరుగురు మహిళలకే అవార్డులు దక్కాయన్నారు.

ల్యాండింగ్‌లో గందరగోళమే

విమాన ప్రమాదానికి కారణం : దర్యాప్తు బృందాలు

ఖాట్మండ్ : నేపాల్ రాజధాని ఖాట్మండ్‌లో క్రాష్‌ల్యాండింగ్ అయిన విమానం పైలట్‌కు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు మధ్య జరిగిన సంభాషణలో గందరగోళం కారణంగానే కూలినట్టు అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా, 67 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బందితో బయలుదేరిన యూఎస్-బంగ్లా ఎయిల్‌లైన్స్‌కు చెందిన విమానం ఖాట్మండ్‌లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండింగ్ అవుతున్న క్రమంలో సోమవారం కూలిపోయింది. ఈ ఘటనలో 50 మంది చనిపోయారు. అయితే, విమానం కిందికి దిగడానికి తక్కువ ఎత్తులో ఉన్న సమయంలో ల్యాండింగ్ సూచనల్లో గందరగోళం నెలకొందని, ఒక్కసారిగా భూమిని తాకి మంటలు చెలరేగాయని అధికారులు భావిస్తున్నారు. ఉత్తరం వైపు ల్యాండింగ్ కోసం పైలట్ తొలుత అనుమతి కోరగా ఏటీసీ అంగీకరించింది. అయితే ఒక నిమిషం లోపే మళ్లీ పైలట్ తాను దక్షిణంపైపు దిగడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. దక్షిణం వైపు ల్యాండింగ్‌కు క్లియర్ చేస్తున్నట్టు ఏటీసీ చెప్పినట్టు రికార్డింగ్‌లో ఉన్నట్టు సమాచారం. అయితే దక్షిణం వైపు ల్యాండ్ అవ్వాల్సిన విమానం ఉత్తరం వైపు వచ్చిందని అధికారులు చెప్తున్నారు. ల్యాండింగ్‌కు ముందు పైలట్ 'మేము ల్యాండ్ అవ్వొచ్చా?' అని అడిగినట్టు చెప్పారు. చివరలో ట్రాఫిక్ కంట్రోలర్ భయంతో మాట్లాడినట్టు అనిపించిందని, పైలట్‌తో 'ఐ సే అగైన్, టర్న్' అని అన్నారని, ఆ తర్వాత వెంటనే కంట్రోలర్ అగ్నిమాపక సిబ్బందిని రన్‌వే పైకి వెళ్లమని ఆదేశించిందని చెప్పారు. విమానం దిగడానికి ముందు పలుమార్లు దిశ మార్చుకునే ప్రయత్నం చేసిందని మరో వ్యక్తి తెలిపారు. విమానం భూమిని తాకగానే వరుసగా రెండు పేలుళ్లు వినిపించాయని కూలిన విమానాన్ని ప్రత్యక్షంగా చూసిన ఓ వ్యక్తి తెలిపారు. నిమిషాల్లో మంటలు చెలరేగి దట్టమైన పొగ చెలరేగిందని చెప్పారు. ల్యాండింగ్ క్లియరెన్స్ కోసం విమానం త్రిభువన్ విమానాశ్రయం చుట్టూ రెండు రౌండ్లు వేసిందని ఖాట్మండ్ వైమానిక సంస్థ మేనేజర్ తెలిపారు. పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ సూచనలు సరిగ్గా పాటించలేదని, విమానం తప్పుడు దిశలో రన్‌వే పైకి వచ్చిందని ఖాట్మండ్ విమానాశ్రయం జనరల్ మేనేజర్ తెలిపారు.

నెక్స్ట్ ఐపీఎస్ ఎలక్షన్ పోస్టింగ్స్ ?

ఇప్పటి పోస్టింగ్‌లపై కొందరికి మోదం మరికొందరికి ఖేదం

- అస్మదీయులకు తిరిగి మంచి పోస్టింగ్‌లంటూ ఐపీఎస్ వర్గాల పెదవి విరుపులు



నవ తెలంగాణ, ప్రత్యేక ప్రతినిధి

తాజాగా జరిగిన 39 మంది ఐపీఎస్ అధికారుల బదిలీలు ,పోస్టింగ్‌లపై ఐపీఎస్ వర్గాలలో కొందరికి మోదంగా, మరి కొందరికి ఖేదంగా మారింది. అయితే వచ్చే ఏడాది జరిగే సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని మరో విడతలో పూర్తిగా ఎలక్షన్ పోస్టింగ్‌లు ఇవ్వడానికి రహస్య కసరత్తు సాగుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. గత రెండు నెలలుగా ఐపీఎస్ అధికారులు చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్న బదిలీల వ్యవహారం లో ఒక భాగం ఇటీవల పూర్తయ్యింది. ఇందులో తాము కోరుకున్న పోస్టింగ్‌లు లభిస్తాయని ఎదురు చూసిన పలువురు అధికారులకు నిరాశే మిగిలింది. మరో వైపు అస్మదీయులుగా భావించిన అధికారులకు మాత్రం వారికి సంతృప్తిని కలిగించే పోస్టింగ్‌లు లభించాయనే అసంతృప్తి కొందరు ఐపీఎస్ అధికారుల నుంచి వ్యక్తమవుతున్నది. ఊహించిన తీరులోనే డీజీపీ హెడ్‌క్వార్టర్స్‌లో ఒకే ఒరలో రెండు కత్తులు ఉండరాదనే సూక్తిలా డీజీపీ స్థాయి అధికారి అయిన టి.కృష్ణప్రసాద్‌ను ఆయన ప్రస్తుతం చూస్తున్న రైల్వే, రోడ్ సేఫ్టీ విభాగం నుంచి తప్పించి రోడ్‌సేఫ్టీ అథారిటీకి బదిలీ (దీని కార్యాలయం సెక్రెటెరియట్‌లో ఉంది)చేశారు. ఈ పోస్టింగ్ పట్ల ఆయన సంతృప్తిగా లేరని తెలుస్తోంది. ఇక పోలీసు ఆర్గనైజేషన్స్ అదనపు డీజీ ఓపి కృష్ణను అక్కడి నుంచి తప్పించి అగ్నిమాపక శాఖకు బదిలీ చేయడం వెనుక ఆయన అనుకున్నంత చురుకుగా ఈ విభాగంలో పని చేయడం లేదనే ఆరోపణలు ఉన్నట్టు తెలిసింది.

ఇక విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టర్ టీ వీ శశిధర్‌రెడ్డిని ఆ విభాగం నుంచి మార్చడానికి ప్రగతి భవన్ పెద్దలకు ఆయన పని తీరు నచ్చక పోవడమేనని ఐపీఎస్ వర్గాలు అనుమానిస్తున్నాయి. మరో వైపు సీఎం కేసీఆర్ కోట అయిన సిద్దిపేట కమిషనర్‌గా శివకుమార్ తన పరిధిలో గత కొన్ని నెలలుగా చోటు చేసుకున్న వివిధ ఘటనలను సరిగా హ్యాండిల్ చేయక పోవడం వలన విపక్షాలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి కారణమైందన్న భావన అధికారపార్టీలో వ్యక్తమైంది. దీంతో ఆయనపై బదిలీ వేటు పడిందని తెలిసింది. అయితే ఎస్పీ స్థాయి కమిషనర్లుగా పని చేస్తున్న వారిలో ఒక కమలాసన్‌రెడ్డి మాత్రమే మంచిగా పని చేస్తున్నారని గతంలో సీఎం వ్యాఖ్యానించిన నేపథ్యంలో మరి ఇద్దరు సీపీలపై బదిలీ కత్తి వేలాడుతున్నట్టు సమాచారం. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటిపై గతంలో స్థానికంగా జరిగిన ఆందోళన సమయంలోనే బదిలీ వేటు వేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించినా అలా చేస్తే విపక్ష పార్టీలు చేసిన ఆరోపణలు నిజమనే మెసేజ్ ప్రజల్లో వెళ్తుతుందని ఆగిన అధికారులు తాజాగా బదిలీ చేశారని తెలుస్తోంది. నెల రోజుల క్రితం నల్లగొండలో కాంగ్రెస్ నాయకుడు కోమటిరెడ్డి అనుచరుడు శ్రీనివాస్ హత్య కేసులో తగిన తీరులో జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు వయవహరించక పోవడం వలన ఇటు ప్రభుత్వం, అటు పోలీసు ఉన్నతాధికారులకు తలనొప్పిగా ఆ వ్యవహారం మారిందని, ఆ నేపథ్యంలోనే ఆయనపైనా బదిలీ వేటు పడిందని సమాచారం. ఇక అక్కడ పరిస్థితులను చక్కబెట్టడానికే హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రంగనాథ్‌కు ఆ జిల్లా బాధ్యతలు అప్పగించారని అంటున్నారు.

ఇదే తీరులో సీఎం కేసీఆర్‌కు తలనొప్పిగా మారిన ఉస్మానియా యూనివర్సిటీలో పరిస్థితిని చక్క బెట్టడంలో తూర్పు మండలం డీసీపీ శశిధర్‌రాజు చాకచక్యంగా వ్యవహరించ లేక పోతున్నారని ఆయననూ బదిలీ చేసిన సర్కారు కొత్త డీసీపీగా తూర్పు మండలం బాధ్యతలను ఎం.రమేష్‌కు అప్పగించినట్టు తెలిసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీసు శాఖలో కొత్త వాహనాల ఖరీదు మొదలు ఇతర అభివృద్ధి పనుల్లో చీఫ్ ఆఫీస్‌లో ఏఐజీగా రమేష్ కీలక పాత్ర పోషించడమే గాక అటు సీఎం, ఇటు పోలీసు బాస్‌ల ప్రశంసలు అందుకున్నారు.

సర్కారు అనుకున్న ఫలితాలను ఇవ్వగల సత్తా, సమర్థత ఉన్న అధికారిగా పేరు తెచ్చుకున్న రమేష్ నిజానికి పశ్చిమ మండలం కోరుకున్నారని, కాని సర్కారు తూర్పు మండలాన్ని ఒక టాస్క్‌గా ఆయనకు అప్పగించినట్టు విశ్వసనీయ సమాచారం.

కాగా నగర పోలీసు కమిషనర్ పోస్టును ఆశించిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులకు చివరికి సర్కారు నుంచి ఆశీస్సులు ఉన్నప్పటికి ఆచరణలో మాత్రం అంజనీకుమార్‌ను ఎంపిక చేసినట్టు సమాచారం. ఏది ఏమైనప్పటికి గతంలో మంచి పోస్టులను నిర్వహించిన అధికారులకే తిరిగి వారు కోరుకున్న లా అండ్ ఆర్డర్ పోస్టులు దక్కాయని , తమకు రిక్త హస్తాలే మిగిలాయని మరి కొందరు ఐపీఎస్ అధికారులు తమ సన్నిహితులతో వాపోయినట్టు తెలిసింది.

ఏది ఏమైనప్పటికి తాజాగా జరిగిన ఐపీఎస్‌ల బదిలీలతోటే మార్పుల ప్రక్రియ పోలీసు శాఖలో ఆగి పోలేదని తెలిసింది. వచ్చే ఏడాదిలో జరగనున్న సాధారణ ఎన్నికల కోసం మరో విడత ఎలక్షన్ పోస్టింగ్‌లతో భారీ కూర్పు జరగనుందని తెలుస్తోంది. దాదాపుగా అన్ని జిల్లాలు మొదలుకుని రేంజ్ డీఐజీల వరకు, కొందరు కమిషనర్లు మొదలుకుని సబ్ డివిజన్ అధికారుల వరకు మార్పులు జరుపడానికి కసరత్తు సాగుతున్నట్టు తెలిసింది. ఇందులో ఏయే అధికారికి ఎక్కడ పోస్టింగ్ ఇవ్వాలనే విషయమై రాజకీయ కోణం నుంచి ఏలికల మేధోమధనం జరుగుతున్నదని విశ్వసనీయ సమాచారం.

మే 18 నుంచి పంట పెట్టుబడి

- బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.12వేల కోట్ల ప్రతిపాదన : రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


నవతెలంగాణ - యాదాద్రి



రాష్ట్రంలోని కోటి 60 వేల మంది రైతులకు మే 18 నుంచి పంట పెట్టుబడి అందజేయనున్నట్టు రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపైన హరితహోటల్‌లో విలేకరుల సమావేశంలో గుత్తా మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలని సీఎం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.12వేల కోట్లు ప్రతిపాదించారన్నారు. పంటలకు మద్దతు ధర చెల్లించే విధంగా తగు నిర్ణయాలు చేశామని తెలిపారు. దీనికితోడు వ్యవసాయ అనుబంధ పరిశ్రమ అయిన పాడి పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మహారాష్ట్ర రైతుల లాగా పాదయాత్ర చేసే దుస్థితి తెలంగాణ రైతాంగానికి రానివ్వమన్నారు. ఆయన వెంట మదర్ డెయిరీ చైర్మెన్ గుత్తా జితేందర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హరినాథ్‌బాబు, పశుగణాభివృద్ధి చైర్మెన్ మోతె పిచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కాలె సుమలత, ఉమ్మడి నల్లగొండ జెడ్పీటీసీ కర్రె కమలయ్య ఉన్నారు.

కేంద్ర సర్కారు వ్యూహాత్మక మౌనం?

- వారం రోజులుగా పార్లమెంట్ వాయిదాల పర్వం
- ప్రాంతీయ పార్టీల డిమాండ్లపై నోరు మెదపని సర్కారు
- అటకెక్కిన పీఎన్‌బీ కుంభకోణం, వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం
- ఉభయసభలు బుధవారానికి వాయిదా



నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో కేంద్రం వ్యూహాత్మక మౌనం వహిస్తుందా? ప్రాంతీయ పార్టీల ఆందోళనలతో పీఎన్‌బీ స్కాం, వ్యవసాయ సంక్షోభం తదితర అంశాలను అటకెక్కించాలన్న ప్రణాళికలో ఉందా? అంటే ఔననే సందేహాలు కలుగుతున్నాయి. లోక్‌సభలో సంఖ్యాబలంతో కీలక బిల్లులను ఆమోదించుకున్న బీజేపీ... గత వారం రోజులుగా ఉభయసభలు వాయిదాలు పడుతున్న చోద్యం చూస్తోంది.

ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల ఆందోళనతో తమకేమీ సంబంధం లేదన్నంటుగా వ్యవహరిస్తోంది. ప్రత్యేక హోదాపై తప్ప.. తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేస్తోన్న రిజర్వేషన్ కోటాపై, తమిళ ఎంపీలు ఆందోళన చేస్తున్న కావేరీ నదీ నిర్వహణ బోర్డుపై, శివసేన కోరుతున్న మరాఠీకి శాస్త్రీయహోదాపై వారం రోజులైనా ఒక్క మంత్రి కూడా ప్రకటన చేయడం లేదు. పీఎన్‌బీ స్కాంపై చర్చకు తాము సిద్ధమంటూ కాంగ్రెస్‌కు సవాల్ విసురుతున్న బీజేపీ.. ప్రాంతీయ పార్టీలు లేవనెత్తుతున్న డిమాండ్లపై మాత్రం నోరు విప్పడం లేదు. ఫలితంగా వరుసగా ఏడో రోజూ ఉభయసభలు ఎలాంటి చర్చ చేపట్టకుండా వాయిదా పడ్డాయి. కావేరీ బోర్డు ఏర్పాటుపై చర్చ కూడా తాము సమయం కోరడం లేదనీ, కేవలం హామీ ఇవ్వాలని తమిళ ఎంపీలు కోరుతున్నా... బీజేపీ పెద్దలు స్పందించడం లేదు. ఇక దేశంలో 'ఒకే చట్టం.. ఒకే విధానం' ఉండాలన్న టీఆర్ఎస్ ఎంపీలపై కూడా ఇప్పటి వరకు ఏ ఒక్కరూ స్పందించిన దాఖలాలు లేవు.

పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో ప్రధానంగా పీఎన్‌బీ కుంభకోణంపై చర్చ జరుగుతుందని అంతా భావించారు. ఈ ఒక్క కుంభకోణంపై కాకుండా బ్యాంకుల్లో జరుగుతున్న అక్రమాలేంటో పార్లమెంట్ వేదికగా అన్ని విషయాలు బయటకు వస్తాయని ప్రజలు అనుకున్నారు. కానీ అనూహ్యంగా ప్రాంతీయ పార్టీల ఆందోళనతో ఈ అంశం వారం రోజులుగా అటకెక్కింది. కేంద్రం నుంచి హామీ లభించకపోవడంతో ఉభయసభలు వాయి దాలకే పరిమితం అవుతున్నాయి. ఇదే సమయంలో వ్యవసాయం సంక్షోభం, మహారాష్ట్రలో రైతుల ర్యాలీ, పార్లమెంట్ స్ట్రీట్‌లో ఇటీవల కార్మికులు, రైతులు చేపట్టిన చారిత్రక ర్యాలీ ఇలా తదితర అంశాలేవీ పార్లమెంట్ దృష్టికి రాలేకపోతున్నాయి. మంగళవారం ఉదయం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు.

అయితే వివిధ అంశాలపై విపక్ష ఎంపీలు వెల్‌లో ఆందోళన చేపట్టారు. పెద్దఎత్తున నినదించారు. ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నారు. దీంతో సభను స్పీకర్ మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ఆ తరువాత కూడా పరిస్థితిలో మార్పులేకపోవడంతో సభను బుధవారానికి వాయిదా వేశారు.

మరోవైపు రాజ్యసభలో విపక్ష సభ్యులనుద్దేశించి చైర్మెన్ వెంకయ్యనాయుడు సభలో ప్రకటన చేశారు. వెల్‌లో ప్లకార్డులు ప్రదర్శించడం, నినాదాలు చేయడం సరికాదన్నారు. విపక్షాలు లేవనెత్తుతున్న అంశాలపై చర్చకు తాము సిద్ధమని అధికార పక్షం ప్రకటించిందని, తాను కూడా నిబంధనలకనుగుణంగా అవకాశమిస్తానని అన్నారు. ఇప్పటికే సభా సమయం చాలా వృథా అయ్యిందని, ఈ నేపథ్యంలో ఫలప్రదంగా చర్చలు జరిపేందుకు అన్ని పక్షాలూ సహకరించాలని కోరారు. అయితే కావేరీ నదీ నిర్వహణ బోర్డు ఏర్పాటుపై చర్చ కూడా అవసరం లేదని, ప్రభుత్వం నుంచి హామీకావాలనీ డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ అన్నారు.

ఈ అంశంపై చైర్మెన్ నుంచి, కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఎంపీలు వెల్‌లోకి వచ్చేందుకు సిద్ధమయ్యారు.

దీంతో సభను చైర్మెన్ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. ఆ తరువాత కూడా పరిస్థితిలో మార్పులేకపోవడంతో సభ బుధవారానికి వాయిదా పడింది.

విద్యుత్తు వివాదాల కమిటీ రద్దు...

ఏపీ విభజన చట్టం అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఏపీ, తెలంగాణ మధ్య విద్యుత్తు రంగంలో చాలా అంశాల్లో వివాదాలు తలెత్తాయని కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి ఆర్‌కేసింగ్ రాజ్యసభలో మంగళవారం రాతపూర్వక సమాధానంలో తెలిపారు. ప్రధానంగా పునరుత్పాదక, కేంద్ర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల నుంచి రాష్ట్రాలకు విద్యుత్తు కేటాయింపులపై వివాదం తలెత్తిందని తెలిపారు. ఈ అంశాలను పరిష్కరించేందుకు కేంద్ర విద్యుత్తు అథార్టీ చైర్‌పర్సన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల అధికారులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కమిటీ పలు సంప్రదింపులు జరిపిన అనంతరం 2015లో తుది నివేదిక సిద్ధం చేసిందని వివరించారు. అయితే ఈ నివేదికపై తెలంగాణ ప్రభుత్వం సంతకం చేయలేదని, ఫలితంగా ఈ యేదాది జనవరి 3న ఈ కమిటీని రద్దు చేశామని మంత్రి తెలిపారు.

సీఎస్‌ల భేటీ నిర్వహించలేదు..

తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో ఢిల్లీలో ఇటీవల ఎలాంటి సమావేశమూ నిర్వహించలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హన్సరాజ్‌గంగారం అహిర్ పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో.. తెలంగాణ, ఏపీ సీఎస్ సభ్యులుగా 'వివాదాల తీర్మాన కమిటీ' ఈ నెల ఐదో తేదీన హోంశాఖ కార్యదర్శి సమక్షంలో సమావేశమవ్వాల్సింది ఉండేనని తెలిపారు. అయితే ఆ సమావేశం జరగలేదని వివరించారు. కాగా విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌లో పొందుపరిచిన ప్రాజెక్టులు, సంస్థల స్థితిని హోంశాఖ కార్యదర్శి ఇటీవల సమీక్షించారని చెప్పారు. ఈ భేటీకి ఏపీ సీఎస్‌తో పాటు తెలంగాణ అధికారులు, వివిధ కేంద్ర మంత్రిత్వశాఖల అధికారులు హాజరయ్యారని తెలిపారు.

ఇక దూకుడే...

సస్పెన్షన్లను అస్త్రంగా మల్చుకుంటున్న కాంగ్రెస్

- సభ్యత్వాల రద్దుకు నిరసనగా 48గంటల 'ప్రజాస్వామ్య పరిరక్షణ నిరాహారదీక్ష'
- నేడు కోర్టు మెట్లెక్కనున్న కోమటిరెడ్డి, సంపత్
- అసెంబ్లీని ప్రగతిభవన్‌లో నిర్వహించండి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌ల సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేయడంతో కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు దిగింది. ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయడం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సెషన్ ముగిసేదాక సస్పెన్షన్ల వ్యవహారాన్ని కాంగ్రెస్ అస్త్రంగా మార్చుకుంటున్నది. ఈ ఘటనపై అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు మరింత దూకుడు పెంచాలని నిర్ణయించింది. ఎమ్మెల్యేల సభ్యత్వ రద్దుపై న్యాయ నిపుణులతో సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపింది. ఇదే అంశంపై బుధవారం ఎమ్మెల్యేలు కోర్టు మెట్లెక్కనున్నారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాలను కోర్టుకు సమర్పించాలని నిర్ణయించింది. ఇదే అంశాన్ని రాష్ట్రపతికి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిసింది. మరోవైపు తమను ప్రభుత్వం అన్యాయంగా సభ్యత్వాలను రద్దు, సస్పెన్షన్ల తదితర అంశాలపై ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. అందులో భాగంగానే మంగళవారం సాయంత్రం గాంధీభవన్ ఆవరణలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే సంపత్‌కుమార్ 48 గంటలపాటు 'ప్రజాస్వామ్య పరిరక్షణ నిరాహారదీక్ష' చేపట్టారు. ఈసందర్భంగా పార్టీ నేతలు కేసీఆర్ హటావో, తెలంగాణ బచావో అనే నినాదాన్ని ఇచ్చారు.

ప్రజలకు, కేసీఆర్ కుటుంబానికి మధ్య పోరాటం

రాష్ట్రంలో ప్రజలకు, కేసీఆర్ కుటుంబానికి మధ్య జరుగుతున్న పోరాటమని టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ ముందు భాగాన ఉంటుందన్నారు. కేసీఆర్ హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఎటువంటి ప్రస్తావన లేకపోవడంతో తాము నిరసన వ్యక్తం చేసినట్టు తెలిపారు. దీనిపై ప్రశ్నించడంతో అధికార పార్టీ ఎటూ తేల్చులేకపోవడంతో తమను ప్రభుత్వం సభ ను ంచి బయటకు గెంటివేసిందన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే వైసీపీ, సీపీఐ సభ్యులను కొనుగోలు చేశారని, కేసీఆర్ విధానాలను వ్యతిరేకిస్తూ బీజేపీ, టీడీపీ సభ్యులు సభకు రావడం లేదని, తమను సభ నుంచి బయటకు పంపించారని మరి అసెంబ్లీ ఎందుకని ఆయన ప్రశ్నించారు. సమావేశాలను ప్రగతిభవన్‌లోనూ, తెలంగాణభవన్లనో, లేకపోతే మీ ఫామ్‌హౌస్‌లోగానీ పెట్టుకోవాలని సూచించారు. సభాపతి నిర్ణయం అప్రజాస్వామికంగా ఉందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని వ్యతిరేకించిన ఎంఐఎం కూడా తమను తప్పు పడుతోందని మండిపడ్డారు. మండలి చైర్మెన్ స్వామిగౌడ్‌కు కాంగ్రెస్ సభ్యుల వల్ల దెబ్బతగల్లేదని, ఆయనకు ఎలా తగిలిందో తమకు తెలియదని, లేకపోతే ఆయన డ్రామాలు ఆడుతున్నారో తెలియదన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు చేపట్టిన దీక్షకు నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలపాలని పిలుపు ఇచ్చిరు.

గుణపాఠం తప్పదు : జానారెడ్డి

ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అప్రజాస్వామిక, నియంతృత్వ విధానాలపై ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని ప్రతిపక్ష నేత జానారెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ అప్రజాస్వామిక చర్యలకు నిరసనగా ఎమ్మెల్యేలు దీక్షలకు దిగారని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ భ్రమింపచేస్తున్నారని ఆయన విమర్శించారు.

మా గొంతును వినిపించేందుకే..! భట్టి విక్రమార్క

శాసనసభలో ప్రభుత్వం తమ గొంతునొక్కేస్తోందని, మా గొంతును వినిపించేందుకే దీక్షలు చేస్తున్నట్టు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతిపక్ష నేతను, ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేయడం గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. కేసీఆర్ నియంతృత్వ చర్యలకు ఇది నిదర్శనమన్నారు. గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీని ప్రస్తావించలేదన్నారు. ప్రజా సమస్యలపై నిలదీస్తారనే తమను సస్పెండ్ చేశారని విమర్శించారు. ఈ దీక్షలకు మండలిలోని ప్రతిపక్ష నేత షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యేలు చిన్నారెడ్డి, డికె అరుణ, రేవంత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, పద్మావతి, చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఆదం సంతోష్‌కుమార్, ఆకుల లలిత, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, అంజన్‌కుమార్ యాదవ్, తదితరులు సంఘీభావం తెలిపారు.కాగా కాంగ్రెస్ శాసనసభ్యులను సస్పెన్షన్ చేస్తూ టీఆర్ఎస్ సర్కారు తీసుకున్న నిర్ణయంపై పోరాటం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్‌సీ కుంతియా తెలిపారు.

ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్సీల సస్పెన్షన్

- సమావేశాలు ముగిసే వరకు వర్తింపు
- గవర్నర్, మండలి చైర్మెన్‌పై దాడి చేసినందుకే చర్య : కడియం
- కాంగ్రెస్ సభ్యుల నిరసన, మార్షల్స్‌తో గెంటివేత



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

గవర్నర్ ప్రసంగం సమయంలో నరసింహన్, మండలి చైర్మెన్ స్వామిగౌడ్‌పై దాడి చేసిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఇందుకు కారణమైన కాంగ్రెస్ సభ్యులపై మంగళవారం వేటుపడింది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్సీలను సస్పెన్షన్ చేస్తున్నట్టు ప్రకటించింది. గవర్నర్ ప్రసంగం సమయంలో కాంగ్రెస్ సభ్యుల దాడిని మండలి డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్ ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కావొద్దని కోరారు. దాడికి పాల్పడిన వారిపై సస్పెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని విద్యాసాగర్ మండలి సభానాయకుడు, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కోరారు. దీంతో సస్పెన్షన్ తీర్మానాన్ని కడియం శ్రీహరి చదివి వినిపించారు. సస్పెన్షన్ అయిన వారిలో మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్‌అలీ, కాంగ్రెస్ సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఆకుల లలిత, సంతోష్‌కుమార్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఉన్నారు. బడ్జెట్ సమావేశాలు జరిగే ఈనెల 27వ తేదీ వరకు ఈ సస్పెన్షన్ వర్తిస్తుందని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల కాంగ్రెస్ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఏకపక్ష నిర్ణయం పట్ల నిరసన తెలిపారు. ప్రభుత్వ నిరంకుశ నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తప్పు చేసిన వారిపై చర్య తీసుకోవాలని, అందరిపైనా చర్య ఎలా తీసుకుంటారని కాంగ్రెస్ సభ్యులు ప్రశ్నించారు. సస్పెన్షన్‌కు గురైన సభ్యులకు సభలో మాట్లాడే హక్కు లేదని నేతి విద్యాసాగర్ అన్నారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వాదనకు దిగారు. పోడియం ముందుకు వచ్చేందుకు ప్రయత్నించడంతో మార్షల్స్ రంగ ప్రవేశం చేశారు. బలవంతంగా బయటికి గెంటివేశారు. ఇదేమి రాజ్యం... ఇదేమి రాజ్యం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ సభ్యులు శాసనమండలి భవనం ముందు నిరసన తెలిపారు. అక్కడే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

చరిత్రలో బ్లాక్‌డే : షబ్బీర్‌అలీ

తమను కారణాలు చెప్పకుండా సస్పెన్షన్ చేయడంపై మండలిలో ప్రతిపక్ష నేత షబ్బీర్‌అలీ సర్కారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము చేసిన తప్పేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏకపక్షంగా సస్పెన్షన్ వేటు వేయడం చరిత్రలో ఇది బ్లాక్‌డే అని అభివర్ణించారు. ఉరిశిక్ష వేసినా ఖైదీలను చివరి కోరిక కోరతారని, ప్రభుత్వం తమ అభిప్రాయమే కోరలేదన్నారు. భారతదేశంలో ఏ అసెంబ్లీలోనూ ఇలాంటి ఘటనలు జరగలేదని చెప్పారు. సభ్యుల అభిప్రాయాలు తీసుకొని వాటిని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సస్పెన్షన్ చేయాలని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శించారు. టీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో స్పీకర్ పోడియం వెళ్లొచ్చని, తెలంగాణలో మాత్రం ప్రతిపక్షాలు వెళ్లకూడదా?అని ప్రశ్నించారు. తాము ఇచ్చిన బిక్షతోనే కేసీఆర్ సీఎం అయ్యారని గుర్తు చేశారు. సమావేశాలు ప్రారంభం కాకముందు నుంచే 200కుపైగా పోలీసులు, మార్షల్స్ ఉంచడమేంటని అడిగారు. సీఎం దౌర్జన్యం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ సర్కారు నిరంకుశ వైఖరి గురించి తాము ప్రజాకోర్టులో తేల్చుకుంటామని అన్నారు. సోమవారం గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత స్వామిగౌడ్ బాగున్నారని, సీఎం కార్యాలయం నుంచి సమాచారం వచ్చిన తర్వాతే సరోజినీ దేవి ఆస్పత్రికి వెళ్లారని చెప్పారు.

టీఆర్ఎస్‌ను ప్రజలే సస్పెండ్ చేస్తారు : పొంగులేటి

శాసనమండలి ఆవరణలో సభ్యుల కంటే పోలీసులు, మార్షల్స్ ఎక్కువగా ఉన్నారని కాంగ్రెస్ పక్ష ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి చెప్పారు. కేసీఆర్ మార్కు కుట్ర ఇది అని అన్నారు. టీఆర్ఎస్‌ను ప్రజలు సస్పెండ్ చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ దయ వల్లే శాసనమండలి ఏర్పడిందని గుర్తు చేశారు. ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్ ఎత్తేసి, పార్లమెంటులో టీఆర్ఎస్ ఎంపీలు ఎలా నిరసన తెలుపుతారని ప్రశ్నించారు. సమస్యలపై ఢిల్లీలో కేసీఆర్ ధర్నా ఎలా చేస్తారని అడిగారు.

ప్రధాన ప్రతిపక్షాన్ని సస్పెన్షన్ చేసిన తర్వాత అసెంబ్లీ, మండలి ఎందుకు, తెలంగాణ భవన్‌లో బడ్జెట్‌ను ఆమోదించుకోవాలని ఎద్దేవా చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ సస్పెన్షన్ల కోసమేనా?అని కాంగ్రెస్ సభ్యురాలు ఆకుల లలిత అన్నారు. గవర్నర్ ప్రసంగంలో ప్రజాసమస్యలు పేర్కొనలేదన్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా టీఆర్ఎస్ ప్రభుత్వ తీరు ఉందని కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. అందుకే కేసీఆర్ జాతీయ రాజకీయాల జపం చేస్తున్నారని అన్నారు. తప్పు చేయని సభ్యులను సస్పెన్షన్ చేయడం అన్యాయమని చెప్పారు.

మోడీ ట్విట్టర్ లో 60 శాతం ఫేక్ అకౌంట్లే

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ....తదితర నాయకుల ట్విట్టర్ ఖాతా ఫాలోవర్సులో సగానికిపైగా ఫేక్ అకౌంట్లే ఉన్నాయని తేలింది. భారతదేశంలో అత్యధిక ట్విట్టర్ ఫాలోవర్లు ఉన్న వ్యక్తిగా పాపులారిటీ దక్కించుకున్న ప్రధాని నరేంద్రమోడీ ఖాతాలో 60 శాతం ఫేక్ అకౌంట్లేనని 'ట్విట్టర్ ఆడిట్' బయటపెట్టింది. అరవింద్ కేజ్రీవాల్ ఖాతాలో 49 శాతం, రాహుల్ గాంధీ ఖాతాలో 69శాతం ఫాలోవర్సు ఫేక్ అకౌంట్ల నుంచే ఏర్పడ్డాయని తెలిసింది. ప్రపంచ ప్రముఖుల ట్విట్టర్ ఖాతాల నిర్వహణపై అధ్యయనం జరిపిన 'డిజిటల్ ఏజెన్సీ ట్విప్లోమసీ' అనే సంస్థ పై వివరాల్ని విడుదల చేసింది.మోడీ ఖాతాలోని 4.1 కోట్ల ఫాలోవర్లలో నిజమైన ఫాలోవర్లు 1.6 కోట్లు మాత్రమేనని తెలిసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్...47 లక్షల ఫాలోవర్స్‌లో 37 శాతం, 16.6 కోట్ల ఫాలోవర్లు ఉన్న పోప్ ఫ్రాన్సిస్ ఖాతాలో 59 శాతం ఫేక్ అకౌంట్ల నుంచి ఏర్పడ్డవేనని తెలిసింది. మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఇలా ఫేక్ అకౌంట్ల నుంచి ఫాలోవర్లు కలిగినవారు 5వేల మంది ఉన్నారట.

అందులోనూ కృత్రిమమైనవే ఎక్కువ!

ట్విట్టర్ ఆడిట్ అనంతరం, మోడీ ఖాతాకు ఫాలోవర్లు...1.6కోట్లు, రెండోస్థానంలో కేజ్రీవాల్‌కి 63 లక్షలు, రాహుల్‌గాంధీకి 17 లక్షలు ఉన్నారని తెలిసింది. ఇంతపెద్ద సంఖ్యలో వారిని అనుసరిస్తున్నారా ? అంటే ? కాదు అనే సమాధానమే వస్తుంది. దేశవిదేశాల్లోని ప్రఖ్యాత రాజకీయ నాయకులు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేసుకొని పాపులారిటీని పెంచుకుంటున్నారు. ఆ సిబ్బంది పూర్తి స్థాయి ఉద్యోగులుగా పనిచేస్తూ, అదేపనిగా సామాజిక మాధ్యమంలో నాయకుల పాపులారిటీ పెంచుతున్నారు. అంటే నిజమైన ఫాలోవర్లలో కూడా కృత్రిమమైనవే అత్యధికమున్నాయని తెలుస్తోంది.

- 'ఆటోమేటెడ్ అప్లికేషన్'తో నడిచే ఖాతాలు, ఇమిటేటింగ్ ఖాతాలు, యాక్టీవ్‌లో లేనివి, సిబ్బంది సృష్టించే ఫాలోవర్సు...వీటిని కూడా మినహాయించగలిగితే, మోడీ ట్విట్టర్‌ను అనుసరించే సంఖ్య ఇంకా తగ్గుతుంది.
- ఫిబ్రవరి 21నాటికి మోడీ ట్విట్టర్ ఫాలోవర్ల సంఖ్య 4కోట్లా 3 లక్షలు. కేవలం 20 రోజుల తర్వాత ఆయన ఖాతాకు కొత్తగా 7 లక్షల ఫాలోవర్లు చేరారు. కొద్ది రోజుల వ్యవధిలో ఇలా ఫాలోవర్లు పెరగటానికి కారణం 'ఫేక్' అకౌంట్లేనని ట్విట్టర్ ఆడిట్ తేల్చింది.
- ఫేక్ అకౌంట్లలో 99శాతం ఎలాంటి సందేశాలూ లేవు. కొన్ని గుర్తులు, సంజ్ఞలు...ఎమ్మోజీలు మాత్రమే ఉన్నాయి.

ఆధార్ తప్పనిసరి కాదు..

మొదటిపేజీ తరువాయి

వెలువరించింది. పలు సంక్షేమ పథకాలు, సేవలకు ఆధార్ అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ గతేడాది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే దీనిపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆధార్ అనుసంధానం విశ్వసనీయం కాదని పేర్కొంటూ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై గతంలో విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆ తర్వాత వీటిని రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించింది. ఆధార్ అనుసంధాన గడువును మార్చి 31వరకు పెంచుతామని కేంద్రం న్యాయస్థానానికి తెలిపింది.అయితే, తాజాగా మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ఆధార్ గడువును నిరవధికంగా పొడగించింది. దీనిపై కోర్టు తీర్పు వెల్లడించేంతవరకు గడువును పెంచుతున్నట్టు స్పష్టం చేసింది. అప్పటిదాకా మొబైల్ నంబర్లు, బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరేం కాదని తెలిపింది. అయితే సంక్షేమ పథకాలు, సేవలు, రాయితీలకు మాత్రం ఆధార్‌ను తప్పనిసరిగా అనుసంధానించాలని.. ఆ నిబంధన కొనసాగుతుందని పేర్కొంది.

నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి

రెండోసారి ఎన్నికైన వామపక్ష కూటమి అభ్యర్థి



ఖాట్మండ్ : వామపక్ష కూటమి అభ్యర్థి, ప్రస్తుత నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ (56) అధ్యక్ష ఎన్నికలో మరోసారి గెలుపొందారు. తద్వారా, ఫెడరల్ నేపాల్ తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్ర పుటల్లో నిలిచిపోనున్నారు. అధ్యక్ష ఎన్నికలో ఆమె రాజకీయ ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ నేత కుమారి లక్ష్మీరాయ్‌పై భారీ మెజారిటీ సాధించారు. బిద్యాదేవికి 39,275 ఓట్లు నమోదుకాగా, లక్ష్మీరాయ్‌కి 11,730 ఓట్లు నమోదైనట్టు ఎన్నికల సంఘం అధికార ప్రతినిధి నవరాజ్ ధాకల్ వెల్లడించారు. 245 మంది ఫెడరల్ ఎంపీలు, 415 మంది ప్రావిన్షియల్ పార్లమెంట్ సభ్యులు బిద్యాదేవికి ఓటు వేశారు. 78 మంది ఫెడరల్ ఎంపీలు, 116 ప్రావిన్షియల్ ఎంపీలు లక్ష్మీరాయ్‌కు ఓటు నమోదు చేశారు. నేపాల్ అధ్యక్షురాలిగా బుధవారం మరోసారి బిద్యాదేవి ప్రమాణం చేయనున్నారు. బిద్యాదేవికి అధికార సీపీఎన్–యూఎంఎల్, సీపీఎన్(మావోయిస్ట్ సెంటర్), సాంఘియా సమాజ్‌వాది ఫోరమ్‌తో పాటు ఇతర పార్టీలు మద్దతిచ్చాయి.

బిద్యాదేవి రాజకీయ ప్రస్థానం

బిద్యాదేవి 1961, జూన్19న నేపాల్ కింగ్‌డమ్‌లోని మానేభంజ్యాన్ ప్రాంతంలో జన్మించారు. 1994, 1999లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందారు. 2015, అక్టోబర్28న నేపాల్ తొలి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో కుల్‌బహాదూర్ గురుంగ్‌పై ఆమె ఘన విజయం సాధించారు. ఆమె పదవీ కాలంలో ఎలాంటి వివాదాల జోలికి వెళ్లకుండా ఉత్తమ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. 2016లో ప్రపంచ వ్యాప్తంగా ప్రభావవంతులు మహిళ జాబితాను ఫోర్బ్స్ రూపొందించింది. ఈ జాబితాలో బిద్యాదేవి 52వ స్థానంలో నిలిచారు. నేపాల్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టక ముందు ఆమె నేపాల్ హోం మంత్రిగా, పర్యావరణ మంత్రిగా సేవలందించారు.

కోమటిరెడ్డి,సంపత్‌లపై వేటు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

అంతకుముందు మంగళవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగానే మండలి చైర్మెన్ స్వామిగౌడ్‌పై జరిగిన దాడిని స్పీకర్ తీవ్రంగా ఖండించారు. 'ఇది దుర్మార్గం, దురదృష్టకరం, అవాంఛనీయమైన ఇలాంటి ఘటనలపట్ల నేను తీవ్ర మనస్తాపాన్ని వ్యక్తం చేస్తున్నాను...' అని ఆయ్న వ్యాఖ్యానించారు. తెలంగాణ శాసనసభ నాలుగేండ్లుగా దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అయితే కాంగ్రెస్ సభ్యుల వ్యవహారశైలి వల్ల తొలిసారిగా సభపై మచ్చ పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామిగౌడ్‌పై దాడి జరిగిన విషయాన్ని విని తాను షాక్‌కు గురయ్యానని అన్నారు. అనంతరం శాసనసభా వ్యవహారాల మంత్రి తన్నీరు హరీశ్‌రావు సస్పెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదించారు. జానారెడ్డితోపాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, డికె అరుణ, గీతారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, చిన్నారెడ్డి, పద్మావతి, డి.మాధవరెడ్డి, టి.రామ్మోహన్‌రెడ్డి, వంశీచందర్‌రెడ్డిలను సస్పెండ్ చేయాలంటూ ఆయన తీర్మానాన్ని చదివి వినిపించారు. వీరితోపాటు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌ల సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ కోరారు. ఆ వెంటనే తీర్మానాన్ని సభ ఆమోదించినట్టు ప్రకటించిన స్పీకర్.. సస్పెన్షన్‌కు గురైన సభ్యులందరూ సభను విడిచి వెళ్లాలని సూచించారు. వారు ఆయన మాటను పట్టించుకోకపోవటంతో మార్షల్స్ రంగ ప్రవేశం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ సభ్యులకు, మార్షల్స్‌కు మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట చోటు చేసుకున్నాయి. అనంతరం ఆ పార్టీ సభ్యులందరూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలిస్తూ బయటకు వెళ్లిపోయారు.

సభ్యత్వం రద్దుపై గెజిట్

- కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సమాచారం
- అసెంబ్లీ కార్యదర్శి ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌లపై స్పీకర్ అనర్హత వేటుపై అసెంబ్లీ కార్యాలయం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో వారిపై అధికారికంగా అనర్హత వేటు పడినట్టే. ఇదే విషయాన్ని అసెంబ్లీ కార్యదర్శి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు, రాష్ట్ర ఎన్నికల సంఘానికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమాచారం అందించారు. ఇదిలా ఉండగా సోమవారం అసెంబ్లీలో జరిగిన ఘటనకు సంబంధించి సీసీ పుటేజీలను అసెంబ్లీ కార్యాలయం మరోసారి క్షుణ్ణంగా పరిశీలించినట్టు తెలుస్తోంది. ఈ పుటేజీల్లో మరో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా అనుచితంగా వ్యవహరించారని, వారిపై కూడా అనర్హత వేటు వేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.

నిర్ణయం జరిగాక.. ఇదంతా ఏంది !

మొదటిపేజీ తరువాయి

ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో సీఎం మాట్లాడుతూ.. బీజేపీ పక్ష నేత కిషన్‌రెడ్డిపై తీవ్ర అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా చోటు చేసుకున్న సంఘటనలు బాధాకరం, దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. ఇది కఠినమైనదే అయినా.. తప్పదని వ్యాఖ్యానించారు. ఇంత జరిగినా కాంగ్రెస్ సభ్యులు తమ తప్పుని ఒప్పుకోవటం లేదని విమర్శించారు. 'వాస్తవానికి మేం కొడదామని అనుకున్నది గవర్నర్‌ను.. కానీ తప్పిపోయి మండలి చైర్మెన్‌కు తగిలింది...' అని చెప్పటం ద్వారా కాంగ్రెస్ నాయకులు తమ కుట్రను తామే బయటపెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. వారి అరాచకం, గుండాగిరీ పరాకాష్టకు చేరాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఎన్నికలు జరిగాయని సీఎం ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రతి ఎన్నికలోనూ కాంగ్రెస్ ఓడిపోయిందని తెలిపారు. కొన్నిసార్లు డిపాజిట్ కూడా కోల్పోయిందని ఎద్దేవా చేశారు. ఇవన్నీ చాలవన్నట్టు తనకేదో జబ్బుందని.. తాను ట్రీట్‌మెంట్ కోసం అమెరికా పోతున్నానని.. అక్కడే చనిపోతానంటూ రకరకాల వదంతులు సృష్టించారని అన్నారు. కాంగ్రెస్ వారికి ఇంత ఈర్ష్య, అసహనం ఎందుకంటూ ప్రశ్నించారు. తాము ఇలాంటి వారికి జవాబుదారీగా ఉండబోమని.. కేవలం ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటామని స్పష్టం చేశారు. ఏదో ఒక వంకతో సభ నుంచి బయటకు పోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ సభ్యులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ పక్షనేత కిషన్‌రెడ్డిని ఉద్దేశించి సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో సమస్యల ప్రాతిపదికన తమ పార్టీకి చెందిన ఎంపీలు ఆందోళన కొనసాగిస్తున్నారని తెలిపారు. వారినుద్దేశించి కిషన్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడటం శోచనీయమని అన్నారు. వితండ వాదనలు, లేనిపోని మాటలు అనవసరమని చెప్పారు. 'ముగ్గురు, నలుగురు సభ్యులున్నోళ్లు కూడా ఏదిపడితే అది మాట్లాడితే.. మరి తొంభై మందిగా ఉన్న మేం (టీఆర్ఎస్) ఇంకెంత ఎక్కువగా మాట్లాడాలె...' అని వ్యాఖ్యానించారు.

ఓడిపోతున్నారు కాబట్టే అసహనం :అక్బరుద్దీన్

ఇదే అంశంపై ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న వివిధ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతున్నదని చెప్పారు. అందుకే ఆ పార్టీ సభ్యులు తీవ్ర అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. మండలి చైర్మెన్‌పై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత జానారెడ్డి తన పార్టీ సభ్యులను కంట్రోల్ చేయలేని నిస్సహాయ స్థితిలో పడిపోయారని ఎద్దేవా చేశారు. అయితే ప్రధాన ప్రతిపక్ష నేత లేకుండా సభను నిర్వహించటం సరికాదని అన్నారు. అందువల్ల జానారెడ్డిపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తేయాలని విజ్ఞప్తి చేశారు.

మీ ఎంపీలు ఏం చేస్తున్నారో తెలుసా..? :కిషన్‌రెడ్డి

అసెంబ్లీలో మండలి చైర్మెన్‌పై దాడి జరగటం దురదృష్టకరమని బీజేపీ పక్షనేత కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో అధికార పార్టీకి చెందిన ఎంపీలు పార్లమెంటులో ఏం చేస్తున్నారో తెలుసా..? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'అక్కడ వారు (టీఆర్ఎస్ సభ్యులు) ఫ్లకార్డులు పట్టుకుని.. స్పీకర్ పోడియాన్ని ముట్టడిస్తున్నారు..' అని గుర్తుచేశారు. జానారెడ్డిని సస్పెండ్ చేయటం సరికాదని అన్నారు.

కర్నాటకతో పాటు తెలంగాణలో ఉప ఎన్నికలు: హరీశ్

నవతెలంగాణ బ్యూరో– హైదరాబాద్

పక్క రాష్ట్రం కర్నాటకలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే అధికార, విపక్ష పార్టీలు సభలు, సమావేశాలతో ప్రచారాన్ని ఉధృతం చేశారు. అయితే ఆ ఎన్నికలతో పాటు తెలంగాణలో కూడా రెండు చోట్ల ఎన్నికలు జరగనున్నాయని రాష్ట్ర శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభ ప్రారంభమైన తొలిరోజే అధికార, విపక్ష పార్టీల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. మంగళవారం అసెంబ్లీలో హరీశ్‌రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల ప్రస్తావన తెచ్చారు. నల్లగొండ, అలంపూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు వస్తాయని చెప్పారు.

ఏమ్రా కాంట్రాక్టులు చేస్తారా?

నవతెలంగాణ– మహబూబ్‌నగర్‌ప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామ జనాభా సుమారు రెండు వేలు. 50 దళిత కుటుంబాలుంటాయి. పెద్ద వీరారెడ్డి, చిన్నా వీరారెడ్డి ఇద్దరూ కలిసి గ్రామంలో 40 ఏండ్లుగా రాజకీయాలు చేస్తున్నారు. సర్పంచ్ ఎస్సీ, బీసీ అయినప్పటికీ పనులు మాత్రం వారే చేస్తున్నారు. ఎవరైనా తాము చేస్తామని ముందుకొస్తే..అతన్ని రాజకీయంగా వెలివేసినంత పనిచేస్తారు. గతంలో రూ.9 లక్షల అవినీతికి పాల్పడ్డాడని అధికారులు వీరారెడ్డిని సర్పంచ్ పదవి నుంచి తప్పించారు. తర్వాత అధికార టీఆర్ఎస్‌లోకి చేరి తిరిగి చెక్‌పవర్‌తోపాటు పదవి పొందాడు. ఆ ఊరిలో ఇప్పటి వరకు ఎవరినీ రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డకుం టున్నాడనే ఆరోపణలున్నాయి. ఇటీవల గ్రామానికి చెందిన దళిత యువకులు చంద్రప్ప, సాయప్ప, కృష్ణలు ఈఎన్ఆర్‌జీఎస్ స్కీంలో సీసీ రోడ్లు వేయడానికి ప్రొసీడింగ్ తెచ్చుకున్నారు. పనులు చేయాలంటే..ముం దుగా గ్రామపంచాయతీ తీర్మానం పొందాలి. దీంతో వారు ముగ్గురూ సర్పంచ్ వీరారెడ్డి వద్దకు వెళ్లారు. సీసీ రోడ్డు వేయడానికి తీర్మానం ఇవ్వాలని కోరారు. దీంతో కోపోద్రిక్తుడైన వీరారెడ్డి 'మేం సీసీ రోడ్లు వేస్తాం. మీరు కూలీలుగా రండి. కానీ రోడ్లు వేసే అర్హత మీకెక్కడిది. మరోసారి తీర్మానమంటూ.. ఇక్కడికొస్తే.. చంపేస్తాం....' అని హెచ్చరించాడు. 'మాదిగనా కొడుక్కుల్లారా..చెప్పినట్టు వింటేనే మీకు పూట గడిచేలా చేస్తా, లేకపోతే ఆకలితో సచ్చిపోయేటట్టు చేస్త. ఎదురు తిరిగితే ఇక్కడి నుంచి తన్ని పంపిస్తా' అంటూ దళిత యువకులను గల్లాపట్టి మరీ సర్పంచ్ బయ టకు పంపించారు. ఈ అవమానాన్ని భరించలేక ఆ దళిత యువకులు పోలీస్‌స్టేషన్‌లో సర్పంచ్ చిన్నవీరారెడ్డి మీద కేసు పెట్టారు. సర్పంచ్‌కు వంతన పాడిన పోలీసులు దళితులు పెట్టిన కేసుతో పాటు దళితులపైనే కౌంటర్ కేసులు చేసి భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. కేసు పెట్టి వారమైనా నేటికీ నమోదు చేయకపోవడంలో ఆంతర్యమేంటని దళితులు ప్రశ్నిస్తున్నారు.

40 ఏండ్ల నుంచి రెడ్లు చెప్పిందే వేదం : చంద్రప్ప, మద్దూరు దళిత యువకుడు

తాత ముత్తాల నుంచి రెడ్లు చెప్పిందే వింటూ వస్తున్నాం. ఏ జెండా పట్టమంటే ఆ జెండా పట్టుకున్నం. ఆయన కూలీకి పిలిస్తే ఎన్ని పనులున్నా వదిలిపెట్టి పోయినం. మీటింగ్ అంటే పోయినం. తిండీ తిప్పలు లేకుండా పొద్దస్తమానం ఆకలి, దూపకు ఉగ్గపట్టినం. భరించినం. ఆయన పదవులు పొందిండు. మేం మాత్రం అప్పులపాలయ్యాం. ఈ మధ్యన చిన్న వీరారెడ్డి టీఆర్ఎస్‌లో చేరాడు. మేం ఆయన వెంట పోలేదు. అందుకే మాకు కాంట్రాక్టు పనుల కోసం తీర్మానం ఇవ్వలేదు. తీర్మానం ఇవ్వకపోగా దుర్భాషలాడి దాడికి యత్నించాడు.

నోటు రద్దు ..ఇండ్లు గుల్ల

మొదటిపేజీ తరువాయి

డిసెంబర్ 2016 నాటికి 95.2 శాతం నుంచి 89.2 కు తగ్గిపోయినట్టు స్పష్టమవుతోంది. ఇక సెప్టెంబర్ 2017 నాటికి ఇది మరింతగా దిగజారిపోయింది. ఇదే విషయాన్ని మరో కోణంలో పరిశీలిస్తే సెప్టెంబర్ 2017 నాటికి కుటుంబాల ఆస్తుల విలువ 9.7 శాతం ఎక్కువగా పెరుగుదలను సూచించింది. అయితే అదే అంతకుముందు ఏడాది 2016 సెప్టెంబర్ కు ముందు వారి ఆస్తుల విలువలో 17.1 శాతం పెరుగుదల ఉండేది.మన దేశంలోని పౌరులు స్వతహాగా పొదుపు పాటించి ఆర్థిక వ్యవస్థకు నిధులు సమకూర్చే స్వభావం లేని వారని, అయితే ఆ కుటుంబాల ఆర్థికపరంగా ఆస్తుల విలువ 2016–17 మూడువ త్రైమాసికంలో తిరగమన మార్గంలోకి మారింది. సెప్టెంబర్ 2017 నాటికి జీడీపీలో 8.7 శాతం మేరకే కుటుంబాల అధీనంలో నగదు రూపక ఆస్తులు మిగిలాయి. అదే నోట్ల రద్దుకు ముందు వారి దగ్గర 10.6 శాతం ఈ ఆస్తులు ఉండేవని నివేదిక సూచిస్తోంది. ఇక మ్యూచువల్ ఫండ్స్‌లో జమచేసే మొత్తాలు నోట్ల రద్దుకు ముందు కేవలం 10.6 ఉండగా ఆ తర్వాత అవి 12.5 శాతానికి పెరిగాయి. అంటే ప్రజలు తమ దగ్గర ఉన్న నగదును ఈ ఫండ్స్‌లోకి మళ్లించినట్టు స్పష్టమవుతుంది.

అదే విధంగా 2015–16లో దేశంలో జాతీయ వినియోగ ఆదాయం (నేషనల్ గ్రాస్ డిస్పోజబుల్ ఇన్‌కమ్) తో పోల్చినప్పుడు 10.9 శాతం మాత్రమే కాగా అది 2016–17లోకి వచ్చే సరికి 11.7 శాతానికి పెరిగింది. ప్రధానమైన విషయం ఏమిటంటే కుటుంబాల పొదుపు వాటా (జీడీపీతో పోలిస్తే) 2011–12లో 23.6 శాతం ఉండగా అది 2015–16 నాటికి 19.2 శాతానికి పడిపోయింది. అంటే దేశప్రజలు నగదు దాచుకోవడాన్ని పూర్తిగా వదిలేసినట్టు కనిపిస్తుంది.

జీతాలు రాక..పూటగడవక

నవతెలంగాణ– సూర్యాపేట

20నెలలుగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుండటంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు సాక్షర భారత్ కో–ఆర్డినేటర్లు మంగళవారం యత్నించారు. ఈ క్రమంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఆందోళన కారులను అరెస్టు చేశారు. సాక్షర భారత్ కో ఆర్డినేటర్ల సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేటలో ర్యాలీ నిర్వహించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి ఇంటివైపు వెళ్తుండగా అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. తాము మంత్రి క్యాంప్ ఆఫీసులో కేవలం వినతి పత్రం మాత్రమే ఇస్తామని, ఆందోళన చేయబోమని వారు పోలీసులతో చెప్పినా ఒప్పుకోకపోవడంతో ఆందోళనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొద్దిసేపు నినాదాలు చేశారు. అనంతరం ఊహించని విధంగా వారు ఒకేసారి ముందుకు కదిలారు. దీంతో సీఐ శివశంకర్‌కు వారికి మధ్య వాగ్వాదం నెలకొంది. దీంతో తోపులాట జరిగింది. ఈ సందర్భంగా నలుగురికి మాత్రం మంత్రి క్యాంప్ ఆఫీసుకు వెళ్లి వినతిపత్రం ఇవ్వడానికి పోలీసులు అంగీకరించారు. దీంతో ఆ నలుగురు వినతిపత్రం ఇచ్చి వస్తున్న క్రమంలో మిగతా వారు ఒకేసారి ముందుకు దూసుకు రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసి స్థానిక పోలీసు పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిడతనపల్లి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 18 వేల మంది సాక్షర భారత్ కో ఆర్డినేటర్లుగా పనిచేస్తున్నారన్నారు. వారికి ఇరవై నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన కోఆర్డినేటర్లను కేసీఆర్ కనికరించకపోవడం అన్యాయమన్నారు. సాక్షర భారత్ కార్యక్రమాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో కేవలం నలభై మంది సిబ్బందితో కొనసాగుతున్న వయోజన విద్యా శాఖను పంచాయతీరాజ్ శాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హుసేన్, సైదులు, తడకమళ్ల సైదులు, లింగేశ్వర్, రాంరెడ్డి, బాల కోట, లక్ష్మయ్య, శ్రీవాణి ,స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.


ప్రతీకార దాడి..!

మొదటిపేజీ తరువాయి


భావించిన మావోయిస్టులు కిష్టారం– పాలోడు మార్గమధ్యలో పెట్టిన మందుపాతరను పేల్చారు. ఈఘటనలో 9 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతిచెందారు. మరో ఆరుగురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిలో ఏఎస్ఐ ఆర్‌కెఎస్ తామర్, కానిస్టేబుళ్లు అజయ్ కెఆర్ యాదవ్, మనోరంజన్ లంకా, జితేంద్ర సింగ్, శోభిత్‌శర్మ, మనోజ్ సింగ్, ధర్మేంద్రసింగ్, హెచ్ఎస్ చంద్ర, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ ఉన్నారు. ఈ దాడిలో సుమారు వంద మంది మావోయిస్టులు పాల్గొన్నట్టు సమాచారం.

నవచిత్రం

ఉగాది స్పెషల్‌గా ఫస్ట్‌లుక్


రవితేజ

రవితేజ కథానాయకుడిగా కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామ్ తాళ్లూరి ఓ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం విదితమే. రవితేజకి జోడీగా మాళవిక శర్మ నటిస్తున్న ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విడుదల చేసేందుకు చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. ఆ విశేషాల గురించి చిత్ర నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, "రాజా ది గ్రేట్'తో అదరగొట్టిన రవితేజ హీరోగా, 'సోగ్గాడే చిన్ని నాయనా', 'రారండోయ్ వేడుక చూద్దాం' వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మించడం చాలా ఆనందంగా ఉంది. కథ, కథనాలతోపాటు 'ఫిదా' ఫేమ్ శక్తికాంత్ కార్తీక్ సమకూర్చుతున్న బాణీలు, ముఖేష్ అద్భుతమైన కెమెరా పనితనం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి. ఏకధాటిగా జరుపుతున్న షూటింగ్‌తో ఇప్పటివరకు దాదాపు 60శాతం చిత్రీకరణ కంప్లీట్ అయ్యింది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి సినిమాను మే చివరి వారంలో విడుదల చేయాలని భావిస్తున్నాం' అని చెప్పారు. జగపతిబాబు, బ్రహ్మానందం, జయప్రకాష్, రఘుబాబు, సుబ్బరాజు, అలీ, పోసాని, అన్నపూర్ణమ్మ, ప్రియదర్శి, సురేఖా వాణి, ప్రవీణ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శక్తికాంత్ కార్తీక్, ఎడిటింగ్: ఛోటా కె.ప్రసాద్, ఆర్ట్: బ్రహ్మ కడలి. కెమెరా: ముఖేష్.


షారూఖ్ ఖాన్

షారూఖ్ సెల్యూట్..

డిఫరెంట్ పాత్రలకు, ప్రయోగాత్మక పాత్రలకు బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ కేరాఫ్. ఆ విలక్షణతే ఆయనకంటూ ఓ ప్రత్యేక అభిమాన గణాన్ని పొందేలా చేసింది. ప్రస్తుతం 'జీరో' చిత్రంలో మరుగుజ్జుగా నటిస్తున్న షారూఖ్ త్వరలోనే వ్యోమగామిగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అంతరిక్షంలోకి అడుగిడిన తొలి భారతీయ వ్యోమగామి రాకేష్ శర్మ జీవితం ఆధారంగా బాలీవుడ్‌లో ఓ బయోపిక్‌ను తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రాకేష్ శర్మ పాత్రలో తొలుత హృతిక్ రోషన్, అమీర్ ఖాన్ వంటి పేర్లు వినిపించినప్పటికీ చివరిగా బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ నటించనున్నారు. 'సెల్యూట్' పేరుతో రూపొందించబోయే ఈచిత్రంలోని వ్యోమగామి పాత్రకోసం తన ఆకృతిని మార్చుకునే పనిలో షారూఖ్ ఉన్నారని సమాచారం. సెప్టెంబర్‌లో ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. సిద్ధార్థ్ రాయ్ కపూర్ నిర్మించే ఈ చిత్రానికి దర్శకుడెవరనేది ప్రస్తుతానికి సస్పెన్స్. షారూఖ్ ప్రస్తుతం నటిస్తున్న 'జీరో'లో కత్రీనా కైఫ్, అనుష్క శర్మ కథానాయికలుగా నటిస్తున్నారు. డిసెంబర్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

వెంకీ..ది గాడ్ ఫాదర్ !


వెంకటేష్

రీమేక్ సినిమాలతో హిట్లు కొట్టే హీరోగా వెంకటేష్‌కు మంచి పేరుంది. ఇటీవల కాలంలో విడుదలైన 'దృశ్యం', 'గురు' వంటి ప్రజాదరణ పొందిన రీమేక్ చిత్రాలు ఇందుకు ఉదాహరణ. వెంకీ తాజాగా మరో రీమేక్‌లో నటించబోతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. మలయాళంలో ఘన విజయం సాధించిన 'ది గాడ్ ఫాదర్' చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. మమ్ముట్టి హీరోగా రూపొందిన ఆ సినిమా అక్కడ భారీ హిట్ అవడంతో, తమిళంలో విక్రమ్ హీరోగా, తెలుగులో వెంకటేష్ హీరోగా రీమేక్ చేయాలనుకుంటున్నారట. మలయాళ చిత్ర దర్శకుడు హనీఫ్ తమిళ వెర్షన్‌కి దర్శకత్వం వహించబోతున్నారు. మరి తెలుగులో ఎవరు డైరెక్ట్ చేస్తారనేది ఇంకా క్లారిటీ రాలేదు. ఇదిలా ఉంటే, వెంకీ ప్రస్తుతం తేజ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారు. శ్రియా కథానాయికగా, నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్న ఈచిత్రానికి 'ఆటా నాదే వేటా నాదే' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఇది ఈ నెలాఖరులో పట్టాలెక్కనుంది. దీంతోపాటు అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'ఎఫ్ 2' చిత్రంలో నటించనున్నారు. అలాగే కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలోనూ ఓ ఆధ్యాత్మిక చిత్రం చేయనున్నట్టు తెలుస్తోంది. ఇలా ఈ ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు వెంకీ ప్లాన్ చేస్తున్నారట.

నిధి కోసం ప్రభుదేవా అన్వేషణ



హన్సిక
ప్రభుదేవా

ప్రభుదేవా, హన్సిక జంటగా నటించిన తమిళ చిత్రం 'గులే బకావళి'. కళ్యాణ్ దర్శకత్వం వహించిన ఈచిత్రం తమిళనాట సంక్రాంతికి విడుదలై పెద్ద విజయం సాధించింది. ఈ చిత్రాన్ని సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రై.లి పతాకంపై మల్కాపురం శివకుమార్ తెలుగులో అదే పేరుతో విడుదల చేస్తున్నారు. ఈ నెల 23న విడుదల కానున్న ఈ చిత్రం గురించి నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ, 'యూనివర్సల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కించిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుందనే విశ్వాసంతో తెలుగులోకి అనువదిస్తున్నాను. తెలుగు నేటివిటికీ దగ్గరగా ఉంటుంది. గులేబకావళి అనే గ్రామంలో నిక్షిప్తమైన నిధి కోసం జరిగే అన్వేషణ నేపథ్యంలో సినిమా ఉంటుంది. పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్‌గా సాగే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే హైలైట్. ఇండియన్ మైఖేల్ జాక్సన్ ప్రభుదేవా నృత్యాలు, నటన ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయి' అని అన్నారు. రేవతి ముఖ్య పాత్రధారిణిగా మన్సూర్ అలీఖాన్, మధు, ఆనంద్‌రాజ్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీతం: వివేక్ మెర్విన్, కెమెరా: ఆర్‌ఎస్ ఆనంద్ కుమార్, ఆర్ట్: కదీర్.


తమన్నా

సరికొత్త థ్రిల్లర్..


చిత్రంశీను

'చిత్రం' శీను ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'విశ్వదాభిరామ'. భువన్ తేజ్, అనిల్, ఆనంద్, సహస్ర, రాజారెడ్డి, మానస ముఖ్య పాత్రధారులుగా సురేష్ కాశీ, సురేంద్ర కమల్, అశోక్ చక్రం దర్శక త్రయం దర్శకత్వంలో సోలో స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సురేంద్ర కమల్ నిర్మిస్తున్న చిత్రమిది. ఈ సినిమా గురించి దర్శకులు మాట్లాడుతూ, 'కొండవీటి కోట నేపథ్యంలో సాగే డెత్ థ్రిల్లర్ చిత్రమిది. ఇప్పటి వరకు కామెడీ పాత్రలతో అలరించిన 'చిత్రం' శీను తొలిసారి విలన్‌గా ఈ సినిమాలో కనిపించబోతున్నారు. తెలుగు ప్రేక్షకులకిది సరికొత్త థ్రిల్‌నిస్తుంది. త్వరలోనే సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు.

మట్టి మనుషుల ప్రేమకథ..


సూర్య భరత్ చంద్ర, శ్రావ్యారావు

సూర్య భరత్ చంద్ర, శ్రావ్యా రావు జంటగా నెల్లుట్ల ప్రవీణ్ చందర్ దర్శకత్వంలో శ్రీ సుబ్రమణ్య పిక్చర్స్ పతాకంపై జై వర్ధన్ బోయెనేపల్లి నిర్మిస్తున్న చిత్రం 'సంత'. 'మట్టి మనుషుల ప్రేమ కథ' అనేది ట్యాగ్‌లైన్. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం గురించి దర్శకుడు ప్రవీణ్ చందర్ మాట్లాడుతూ, 'ఓ సంత నేపథ్యంలో సాగే ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. తొలి షెడ్యూల్ పూర్తయ్యింది. ఈ నెల 14 నుంచి మిగిలిన టాకీ పార్ట్, పాటలను చిత్రీకరిస్తున్నాం. హైదరాబాద్, వరంగల్ పరిసర ప్రాంతాల్లో పాటలను షూట్ చేస్తాం. ఈ షెడ్యూల్‌తో షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే చిత్రమిది' అని అన్నారు. కిన్నెర, మధుమణి, జబర్దస్త్ ఫణి, ప్రసన్న, నందా, దుర్గేష్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: ఫణీంద్ర వర్మ అల్లూరి.

సర్‌ప్రైజ్ చేసే రైటర్..!

నటీనటులు కేవలం నటనకే పరిమితమయ్యే రోజులు ఎప్పుడో పోయాయి. సందర్భం వచ్చినప్పుడల్లా భిన్న రంగాల్లో ఉన్న వారి టాలెంట్‌ను ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తుంటారు. అలాగే తమ సీక్రెట్ హాబీల గురించి, ఇష్టా ఇష్టాల గురించి కూడా అప్పుడప్పుడు తెలియజేస్తూ అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తుంటారు. ఈ విషయంలో గ్లామర్ క్వీన్ తమన్నా కూడా మినహాయింపు కాదు. ప్రస్తుతం దాదాపు అరడజనుకు పైగా చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్న తమన్నాకు కవితలు, చిన్న చిన్న కథలు రాయడమంటే చాలా ఇష్టమట. ఈ విషయాన్ని ఇటీవల ఓ మీడియా ఇంటర్వ్యూలో తెలియజేసింది. 'నాకు రాయడం అంటే చాలా ఇష్టం. ఈ ప్రాసెస్‌ను బాగా ఎంజాయ్ చేస్తాను. అంతేకాదు మంచి బుక్ రీడర్‌ను కూడా. షూటింగ్ గ్యాప్‌లో టైమ్ వేస్ట్ చేయకుండా పుస్తకాలు చదువుతుంటాను. నా ఫేవరేట్ ఆథర్స్‌లో 'ది ఆల్కెమిస్ట్' రాసిన పాలో కోయెల్హో ఒకరు' అని తనలోని రైటర్ కోణం గురించి తమన్నా చెప్పింది. ఇటీవల 'స్కెచ్'తో మెప్పించిన తమన్నా ప్రస్తుతం 'నా నువ్వే', 'క్వీన్ వన్స్ ఎగైన్', 'ఎ.బి.సి', 'ఖామోషి', 'కన్నె కాలై మానే'తోపాటు కునాల్ కోహ్లి తెరకెక్కిస్తున్న చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది.

పాటల సందడిలో బంగారు తెలంగాణ

బిపిన్, రమ్య, అక్షర, లయన్ ఏవి స్వామి, బాబూ మోహన్, సాయి త్రిశాంక్ ప్రధాన పాత్రధారులుగా షిరిడి సాయి క్రియేషన్స్ పతాకంపై కూర అంజిరెడ్డి సమర్పణలో బిపిన్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'బంగారు తెలంగాణ'. ఈ చిత్ర ఆడియో లాంచ్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. పాటల సీడీలను సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన కార్యాలయంలో విడుదల చేశారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో బిపిన్ మాట్లాడుతూ, 'తెలంగాణ కోసం ఎంతో మంది పోరాటం చేసి ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ కోసం ప్రాణాలు లెక్క చేయకుండా పోరాటం చేసి, తెలంగాణ సాధించారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారు. అసలు తెలంగాణ ఎలా వచ్చిందనే కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఇందులో ఐదు పాటలున్నాయి. బండారు దానయ్య సహకారంతో పాటలన్నీ నేనే రాసుకున్నా. సినిమా పూర్తవడానికి నా మిత్రులు ఎంతగానో సహకరించారు. వారికి కృతజ్ఞతలు. మంత్రి తలసాని కూడా తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. త్వరలోనే సినిమాను గ్రాండ్‌గా విడుదల చేస్తాం' అని అన్నారు. 'డిఫరెంట్ కాన్సెప్ట్‌తో బిపిన్ ఈ చిత్రాన్ని రూపొందించారు. ఆదరించాలని కోరుకుంటున్నా' అని కూర అంజిరెడ్డి తెలిపారు.


'బంగారు తెలంగాణ' చిత్ర ఆడియో ఆవిష్కరణోత్సవ దృశ్యం

మహిళా కబడ్డి ఉగాది పాట విడుదల


వరం, శివాజీరాజా, ప్రతాని రామకృష్ణగౌడ్, బోలే షావళి

రచన స్మిత్ ప్రధాన పాత్రలో ఆర్.కె.ఫిల్మ్స్ పతాకంపై ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'మహిళా కబడ్డి'. ఈ చిత్రంలోని 'ఉగాది..' అంటూ సాగే పల్లవిగల పాటను మంగళవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. 'మా' అధ్యక్షుడు శివాజీ రాజా, ముత్యాల రాందాసు సంయుక్తంగా పాటను విడుదల చేశారు. బోలే షావళి సాహిత్యంతోపాటు సంగీతం సమకూర్చిన ఈ పాటను వరం ఆలపించారు. ఈ సందర్భంగా శివాజీ రాజా మాట్లాడుతూ, 'ఈ పాట వింటుంటే వారం రోజుల ముందే ఉగాది వచ్చినంత హ్యాపీగా ఉంది. వరం ఈ పాటను అద్భుతంగా పాడారు. ఆమె తెలుగు పరిశ్రమకు దొరికిన వరం. ఆర్.కె.ఫిల్మ్స్ నాకు సొంత బ్యానర్ లాంటిది. ఆర్కేగౌడ్‌తో నాకు ఎంతో అనుబంధం ఉంది. 'ఉగాది..' పాటలాగే సినిమా కూడా బాగుండాలని, అది పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా' అని అన్నారు. 'మహిళా ప్రాధాన్యత కలిగిన సినిమాను చేయడం అభినందనీయం' అని రాందాసు తెలిపారు. ప్రతాని రామకృష్ణగౌడ్ తెలియజేస్తూ, 'చాలా గ్యాప్ తర్వాత మా బ్యానర్‌లో నేను దర్శకత్వం వహిస్తూ, నిర్మిస్తున్న చిత్రమిది. ఉగాది సందర్భంగా సినిమాలోని ఉగాది పాటను ముందే విడుదల చేస్తున్నాం. బోలే సంగీతం, వరం గానం అద్భుతం. గ్రామీణ నేపథ్యానికి చెందిన ఓ మహిళ కబడ్డిలో నేషనల్ ఛాంపియన్‌గా ఎలా ఎదిగిందనే ఇతివృత్తంతో రూపొందిస్తున్నాం. మహిళలు ఎందులోనూ తక్కువ కాదనే కాన్సెప్ట్‌తో మహిళా ప్రాధాన్యంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. టైటిల్ రోల్‌లో రచన స్మిత్ నటించారు. శివాజీ రాజా కీలక పాత్రలో కనిపించనున్నారు. సినిమా చిత్రీకరణ రెండు షెడ్యూల్ పూర్తయ్యింది. త్వరలోనే కంప్లీట్ చేస్తాం. ఇందులో మంగ్లి పాడిన మరో పాటను ఉగాది తర్వాత విడుదల చేస్తాం. దానికి రాజ్ కిరణ్ సంగీతం సమకూర్చారు. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా సినిమా ఉంటుంది' అని చెప్పారు.


సోనమ్ కపూర్

గ్యాంగ్ వార్ నేపథ్యం..



అవినాష్


మంత్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం 'వెపన్'. అవినాష్, ప్రదీప్ రావత్, రాజారాయ్, రాజు, మధుబాబు ప్రధాన పాత్రధారులుగా ఆర్.ఎస్.సురేష్ దర్శకత్వంలో శర్మ చుక్కా నిర్మిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం గురించి నిర్మాత శర్మ చుక్కా మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు జరిగిన షెడ్యూల్స్‌తో 90శాతం చిత్రీకరణ పూర్తయ్యింది. రామచంద్రాపురం, పసలపూడి పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేశాం. రెండు గ్యాంగ్‌ల మధ్య జరిగే వార్ నేపథ్యంలో ఈ చిత్రం సాగుతుంది. కథను జస్టిఫై చేసేలా టైటిల్ ఉంటుంది. దర్శకుడు సురేష్ ప్రతి సన్నివేశాన్ని చాలా అద్భుతంగా తీస్తున్నారు. గతంలో వచ్చిన 'మంగళ', 'క్రిమినల్స్' చిత్రాలు మా బ్యానర్‌కి మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. గత చిత్రాలకు రెట్టింపు స్థాయిలో ఈ సినిమా ఉంటుందని కాన్ఫిడెంట్‌గా చెప్పగలను. ఈ చిత్రానికి సంబంధించి చివరి షెడ్యూల్ ఈనెల 20 నుంచి జరుగుతుంది. సమ్మర్ స్పెషల్‌గా సినిమాను విడుదల చేస్తాం' అని అన్నారు.

దుల్కర్ సల్మాన్‌తో ది జోయా ఫ్యాక్టర్

భిన్న పాత్రలతో మెప్పిస్తూ ప్రేక్షకుల్లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న సోనమ్ కపూర్ తాజాగా మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తోంది. అనుజా చౌహాన్ రాసిన 'ది జోయా ఫ్యాక్టర్' నవల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. క్రికెట్ చుట్టూ తిరిగే కథాంశంతో మూఢ నమ్మకాలు, అదృష్టం వంటి అంశాల మేళవింపుగా రొమాంటిక్ కామెడీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇందులో దుల్కర్ సల్మాన్ ఇండియన్ క్రికెట్ టీమ్ కెప్టెన్ నిఖిల్ ఖోడా పాత్రలో, సోనమ్ కపూర్ అడ్వర్టైజింగ్ ఏజెంట్ జోయా సింగ్ సోలాంకి పాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు అభిషేక్ శర్మ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ 5న విడుదలకు చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. సోనమ్ ప్రస్తుతం 'వీర్ ది వెడ్డింగ్', 'సంజు', 'ఏక్ లడ్కీ కో దేఖా తో హైసా లగా' చిత్రాల్లో నటిస్తోంది.

'మహా' గర్జనపై సామాజిక మాధ్యమంలో హల్‌చల్ చేస్తున్న కార్టూన్లు..
















స్వస్థలాలకు చేరేందుకు ముంబయి రైల్వే స్టేషన్‌లో బారులు తీరిన ఎర్రదండు





స్వస్థలాలకు మహారాష్ట్ర రైతులు

ముంబయి : కళ్ళ నిండా ఆశలతో మహారాష్ట్ర రైతులు తమ స్వస్థలాలకు చేరుకుంటున్నారు. రైతుల డిమాండ్లన్నింటినీ ఆమోదిస్తున్నామని, నిర్దిష్ట కాలపరిమితిలో వాటిని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళన విరమించారు. నాసిక్, థానె, రాయ్‌ఘడ్ జిల్లాల నుండి, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిలో రైతులు, గిరిజనులు వున్నారు. వీరిని వెనక్కి పంపడానికి ప్రభుత్వం రెండు రైళ్ళను ఏర్పాటు చేసిందని ఏఐకేఎస్ అధ్యక్షుడు అశోక్ ధావలె తెలిపారు. ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనం పొందకూడదని తీర్మానించుకున్న రైతులు అందరూ టిక్కెట్లు తీసుకునే రైలు ఎక్కారని తెలిపారు. 'యుద్ధంలో గెలిచాం. కానీ ఇంకా యుద్ధం కొనసాగుతుంది. రాతపూర్వక హామీని ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందో చూడాల్సి వుంది' అని ఆయన పేర్కొన్నారు.

సీఐటీయూ అభినందనలు

చారిత్రక ప్రదర్శన నిర్వహించిన మహారాష్ట్ర రైతాంగానికి సీఐటీయూ అభినందనలు తెలియచేసింది. రైతుల ఒత్తిడికి తలొగ్గిన మహారాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లను ఆమోదించాల్సి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లో రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహిస్తూ, రైతాంగ ఉమ్మడి ఉద్యమాలకు చొరవ చేపట్టిన ఏఐకేఎస్‌ను అభినందించింది.

జీతం అడిగినందుకు మహిళా సిబ్బందిని గదిలో బంధించారు

- ఉత్తరప్రదేశ్ సీఎం కార్యాలయ ప్రాజెక్టు మేనేజర్ దుర్మార్గం
- దాడిలో పలువురు మహిళలకు గాయాలు

న్యూఢిల్లీ : నాలుగు నెలలుగా బకాయిపడిన వేతనాలు చెల్లించాలని కోరినందుకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యానాథ్‌కు సంబంధించిన 1076 హెల్ప్‌లైన్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని ఆ ప్రాజెక్ట్ మేనేజర్ గదిలో బంధించారు. వారిపై దాడి చేశారు. ఈ దాడిలో పలువురు మహిళలకు గాయాలవగా వారిని చికిత్స కోసం రామ్‌మనోహర్‌లోహియా ఆస్పత్రికి తరలించారు. తమకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, దీంతో శుక్రవారం నిరసన వ్యక్తం చేయడంతో సైబర్ టవర్ ఆఫీస్ గదిలో ప్రాజెక్టు మేనేజర్ బంధించారని వెల్లడించారు. అనంతరం విధులకు హాజరైనా వారి హాజరు నమోదు చేయడం లేదు. దీంతో బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. కొద్దిమంది తమను బంధించారని, అక్కడే కొంతమంది ఏదో తాగారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హుటాహుటీన పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకోగానే మహిళలు కొందరు వాంతులు చేసుకుంటుండటంతో వారిని ఆర్ఎంఎల్ ఆసుపత్రికి తరలించారు. విచారణ నిమిత్తం సిసిటివి ఫుటేజీలను కూడా పరిశీలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే మహిళా సిబ్బంది జీతాలను ఫిబ్రవరి 18న వారి ఖాతాలలో జమచేశామని, ఈ ప్రాజెక్టులో 1200 మంది సిబ్బంది మూడు షిఫ్టులలో పనిచేస్తున్నారని, బ్యాంకు సమస్యల కారణంగా కొంతమంది మాత్రమే సమస్యను ఎదుర్కొంటున్నారని కాల్ సెంటర్ మేనేజర్ తెలిపారు.

రు.6వేల కోట్ల మోసం!

- ప్రభుత్వ శాఖలకు, బ్యాంకులకు టెక్నోమాక్ కంపెనీ టోపీ
- ఎండీ, డైరెక్టర్లపై కేసు నమోదు

చండీగఢ్ : వివిధ ప్రభుత్వ విభాగాలను, పలు బ్యాంకులను రు.6వేల కోట్ల మేరకు మోసగించినందుకు ఇండియన్ టెక్నోమాక్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ముగ్గురు డైరెక్టర్లపై హిమాచల్ ప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేశారు. లోహాల నుండి శుద్ధి చేయబడిన మిశ్రమాలను తయారు చేసే ఈ కంపెనీ 2014లో మూతపడడానికి ముందుగా 2009-14 మధ్య కాలంలో మోసాలకు పాల్పడిందని పోలీసులు పేర్కొన్నారు. అసిస్టెంట్ ఎక్సైజ్, పన్ను కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. డైరెక్టర్లు, ఎండిపై మోసం, ఫోర్జరీ అభియోగాలు మోపినట్లు డిఎస్‌పి ప్రమోద్ చౌహాన్ తెలిపారు. ఎక్సైజ్ శాఖకు కంపెనీ రు.2,175.51కోట్లు బకాయి పడింది. ఫోర్జరీ చేసిన పత్రాలను ఉపయోగించి కంపెనీ పన్ను చెల్లించకుండా ఎగవేసినట్టు భావిస్తున్నారు.

'కిసాన్ ఉగ్ర ర్యాలీ'

ఆందోళనకు సిద్ధమవుతున్న యూపీ రైతులు

- 15న లక్నోలో ఆందోళన



లక్నో : మహారాష్ట్రలో అఖిల భారత కిసాన్ సభ నేతృత్వంలో రైతులు, ఆదివాసీల చారిత్రాత్మక 'నాసిక్ టు ముంబయి' ఉద్యమ విజయ స్ఫూర్తితో ఇప్పుడు యూపీలో రైతులు ఆందోళన బాటపడుతున్నారు. యోగి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఈ నెల 15న లక్నోలో నిరసనలకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఒకరోజు 'కిసాన్ ప్రతిరోధ్ ర్యాలీ'కి ఏఐకేఎస్ పిలుపునిచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు గురువారం లక్నోకు చేరుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళనున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం పంటలకు కనీస మద్దతు ధరకు భరోసా కల్పించాలని, రైతుల రుణాలను రద్దుచేయాలని విద్యుత్ చార్జీలను తగ్గించాలనీ, విద్యుత్తు ప్రయివేటీకరణ ఆపాలని తదితర డిమాండ్లతో వారు ఉద్యమబాట పడుతున్నారు. 'ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 2016 తర్వాత విద్యుత్ చార్జీలను పెంచింది, ప్రస్తుతం ఏడు జిల్లాల్లో విద్యుత్ ప్రయివేటు చేతుల్లోకి మారిపోతున్నది. విద్యుత్ ధరలు, సాగునీటి ఖర్చులూ భారీగా పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ ధరలు గతంతో పోలిస్తే 150 రెట్లు పెరిగాయి. కనీస మద్దతు ధర కల్పనకు ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు' అని ఏఐకేఎస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ముకుత్ సింగ్ చెప్పారు. 'యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ రుణ మాఫీ విధానం కంటి తుడుపు చర్యే. రైతులందరి రుణాలను మాఫీ చేస్తామని ముందు ప్రకటించారు. ఈ పథకాన్ని చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే వర్తింపచేశారు. రుణమాఫీ పేరుతో ప్రభుత్వం రైతులను అవమానిస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో 38 మిలియన్ల మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్నప్పటికీ కేవలం 7 మిలియన్ల మందికి మాత్రమే ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరింది' అని ముకుత్ సింగ్ తెలిపారు.

వ్యవసాయ సంక్షోభంపై
ఢిల్లీలో 20, 21న జాతీయ సదస్సు

- ఆలిండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి హన్నన్‌మొల్లా

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

దేశంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభం, పశు వాణిజ్యంపై దాడి, దళితుల, మైనార్టీల హత్యలపై ఈ నెల 20, 21వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు ఆలిండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి హన్నన్‌మొల్లా ప్రకటించారు. సదస్సులో భాగంగా ఫోటో ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని ఆ సంఘ కార్యాలయంలో ఈ విషయంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర సర్కారు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో రైతుల, వ్యవసాయ కార్మికుల స్థితిగతులు మునుపెన్నడూ లేని దీనస్థితికి చేరాయని వివరించారు. ప్రధానంగా గోరక్షణ పేరుతో గ్రామీణ వర్గాలపై దాడితో సృష్టించిన భయానక వాతావరణం చిన్న, మధ్య తరహా రైతులపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిందని చెప్పారు. ముఖ్యంగా దళితుల, ముస్లిముల రైతులను, వ్యవసాయ కార్మికులను లక్ష్యంగా చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుల ఊబిలో చిక్కుకుని వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా.. దానికి అదనంగా వ్యవసాయం కోసం పశువులను కొనుగోలు చేస్తున్న రైతులపై దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. పైగా వ్యవసాయానికి పనికిరాని పశువులను అమ్మే స్థితిలేదని అన్నారు. ఫలితంగా ఇది రైతుల ఆర్థికస్థితిపై ప్రభావం చూపుతోందని వివరించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 20-21న జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో రైతుల సంఘాలు, సామాజిక సంస్థలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యావంతులు, గోగూండాల హింసబారిన పడ్డ బాధిత రైతు కుటుంబాలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో హన్నన్‌మొల్లాతో పాటు ప్రేమ్‌సింగ్, రమేష్‌కుమార్(అఖిల భారతీయ కిసాన్ ఖేత్ మజ్దూర్ సంఘటన్), రాజేంద్ర రవి(ఎన్ఏపీఎం) అనిల్ చౌదరీ (ఐఎన్ఎస్ఏఎఫ్), సునీత్ చోప్రా(వ్యవసాయ కార్మిక సంఘం) తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో లోపాలను
ఎండగట్టిన కాగ్ నివేదిక

మూడేండ్లలో 5 జోన్లలో 16 ప్రమాదాలు

- పెట్రోలింగ్ సిబ్బంది వద్ద జీపీఎస్ పరికరాలు లేని దుస్థితి

న్యూఢిల్లీ : రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో పలు లోపాలున్నట్టు మంగళవారం పార్లమెంట్ ముందుంచిన కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక వెల్లడించింది. నిర్వహణ ప్రణాళికల అమలులోనూ, షెడ్యూల్ ప్రకారం అధికారలు తనిఖీలు చేయడంలోనూ లోపాలున్నట్టు కాగ్ తన నివేదికలో స్పష్టం చేసింది. 2014-15 నుంచి 2016-17 వరకు ట్రాక్ నిర్వహణలో లోపాల వల్ల ఐదు జోన్లలో(సౌత్ వెస్టర్న్, నార్త్ సెంట్రల్, ఈస్ట్ సెంట్రల్, సౌత్ ఈస్టర్న్, సౌతర్న్ రైల్వే జోన్లు) 16 రైలు ప్రమాదాలు జరిగినట్టు కాగ్ వివరించింది. ట్రాక్‌లు సరీగ్గా లేకపోవడంతో 294 చోట్ల శాశ్వత వేగ నియంత్రణ విధించినట్టు కాగ్ తెలిపింది. ఈ జోన్లలో 2015-16, 2016-17 సంవత్సరాల్లో 274 ట్రాక్ పగుళ్ల కేసులు, 465 వెల్డింగ్ పగుళ్ల కేసులు నమోదైనట్టు కాగ్ తెలిపింది.

2016, ఏప్రిల్ 1 నుంచి 2017, మార్చి 31 వరకు 29 రద్దీ మార్గాలు, 8 రద్దీ తక్కువగా ఉండే మార్గాలపై దృష్టి సారించి కాగ్ తన నివేదికలో పలు లోపాలను వెల్లడించింది. ఈ 37 మార్గాల్లో ట్రాక్‌ల నిర్వహణలోని లోపాల్ని సరిదిద్దుకోవాల్సిందిగా మార్గదర్శకాలను సూచించింది. నార్త్ సెంట్రల్, ఈస్ట్ సెంట్రల్ రైల్వే జోన్లలో నిర్వహణా ప్రణాళికలను కూడా సిద్ధం చేయలేదని కాగ్ తెలిపింది.

ట్రాక్ ఎక్కడైనా దెబ్బతిన్నట్టు గుర్తించినా ఆ విషయాన్ని వెంటనే తెలియజేయడానికి పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది వద్ద(జీపీఎస్ సౌకర్యమున్న) ఆధునిక పరకరాలు లేకపోవడాన్ని కాగ్ తన నివేదికలో ప్రస్తావించింది. 50 శాతం బ్లాక్‌ల్లో ట్రాక్‌ల నిర్వహణకు ఇంజినీరింగ్ సిబ్బంది కొరత ఉన్నట్టు కాగ్ తెలిపింది. అన్ని జోన్లలోనూ ట్రాక్‌ల నిర్వహణకు సమగ్ర ప్రణాళిక అవసరమని కాగ్ సూచించింది.


లోపాలను గుర్తించేందుకు అల్ట్రాసానిక్ పరికరాలు,ట్రాక్ రికార్డింగ్ కార్లను వినియోగించి కాల వ్యవధిలో తనిఖీలు నిర్వహించాలని సూచించింది. ట్రాక్‌ల తనిఖీలు, మరమ్మతులుసహా రైల్వేల భద్రత కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.7,267 కోట్లు కేటాయించారు. గతేడాది బడ్జెట్‌లో ఇందుకు కేటాయించింది రూ.1933 కోట్లు మాత్రమేనన్నది గమనార్హం. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలనే దృష్టితోనే ఎక్కువ మొత్తంలో కేటాయించక తప్పలేదు.

కదంతొక్కిన రైల్వే ఉద్యోగులు

చలో పార్లమెంటుకు తరలివచ్చిన వేలాది మంది

- ఏడో వేతన కమిషన్‌లో సవరణకు డిమాండ్

న్యూఢిల్లీ: రైల్వే ఉద్యోగులు కదంతొక్కారు. ఏడో వేతన కమిషన్‌లో సవరణలు చేసి కనీస వేతనాన్ని పెంచాలని, ఉద్యోగ విరమణ అనంతరం తప్పనిసరిగా ఇవ్వాల్సిన ప్రయోజనాలను నిరాకరించే నేషనల్ పెన్షన్ సిస్టం (ఎన్‌పీఎస్)ను ఉప సంహరించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది రైల్వే ఉద్యోగులు మంగళవారం చలో పార్లమెంటు నిర్వహించారు.



అత్యధిక మంది రైల్వే ఉద్యోగులు సభ్యులుగా ఉన్న ఆలిండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ఎఫ్) నేతృత్వంలో ఈ మార్చ్ నిర్వహించారు. న్యాయబద్ధమైన తమ డిమాండ్లను పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు తాము ఆందోళన చేపట్టాల్సి వచ్చిందని ఏఐఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా తెలిపారు. 'మేం ప్రజలకు ఇబ్బంది కల్గించాలనుకోవడం లేదు. మా ఆందోళన చిన్నదే. కానీ సమర్థవంతమైనది. ఎన్‌పీఎస్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని మేం డిమాండ్ చేస్తున్నాం. 2004 తర్వాత ఉద్యోగంలో చేరే వాళ్లకు నిర్ధారిత రిటైర్‌మెంట్ ప్రయోజనాలను ఎన్‌పిఎస్ కాలరాస్తోంది. రిటైర్‌మెంట్ అనంతర ప్రయోజనాల పేరుతో ఉద్యోగుల వేతనంలో నెలకు పది శాతం చొప్పున కోత విధిస్తున్నారు. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలి' అని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం కనీస వేతనాన్ని రూ.18వేలకు సవరిస్తూ యూనిట్ 2.57 రెట్టింపుతో వేతన పెంపుదలను సీపీసీ నివేదించింది. ఉద్యోగులు ఈ వేతనాన్ని యూనిట్ 3.16 రెట్టింపుతో ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అంటే కనీస వేతనాన్ని రూ.18వేల నుంచి రూ.26 వేలకు పెంచాలని వారు కోరుతున్నారు. ద్రవ్యోల్బణం రోజురోజుకు పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తమ డిమాండ్ న్యాయసమ్మతమైనదేనని శివ గోపాల్ మిశ్రా అన్నారు. 'కనీస వేతనం తగినంతగా లేదని రైల్వేమెన్‌తో పాటు అధికారులు కూడా ఆగ్రహంతో ఉన్నారు. మా డిమాండ్లను నెరవేరుస్తామని పదేపదే హామీలు ఇస్తూ వస్తున్నారే మినహా పరిష్కరించలేదు. ఇప్పటికైనా సానుకూలంగా స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తాం' అని శివగోపాల్ హెచ్చరించారు. మంగళవారం చేపట్టిన తమ ఆందోళన వల్ల రైలు రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

సెన్సెక్స్ ▼ 61	నిఫ్టీ ▲ 05	డాలరుకు రూపాయి విలువ	బంగారం(10.గ్రా)	వెండి (కేజీ)
33,856	10,426	64.89	రూ. 30,375	రూ. 40,500

కోడిగుడ్లు


హైదరాబాద్	330	విజయవాడ	332
ఒక్కగుడ్డుకు	3.90	చెన్నై	385
వరంగల్	332	ముంబయి	370

రూ.3900 కోట్ల బినామీ ఆస్తులు జప్తు



న్యూఢిల్లీ: ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ 1,200 కేసులకు సంబంధించిన దాదాపు రూ.3900 కోట్ల విలువైన బినామీ ఆస్తులను ప్రాథమికంగా అటాచ్ చేసినట్టుగా ఆర్థిక మంత్రుత్వ శాఖ మంగళవారం రాజ్యసభకు వెల్లడించింది. బినామీ ఆస్తులకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆర్థిక శాఖ సహాయ మంత్రి శివ్ ప్రతాప్ శుక్లా లిఖితపూర్వ సమాధానమిస్తూ ఫిబ్రవరి ముగింపు నాటికి దాదాపు 1600 బినామీ లావాదేవీలు నమోదు అయినట్టుగా రాజ్యసభకు వివరించారు. ఆదాయపు పన్ను శాఖ బినామీ ఆస్తులకు సంబంధించిన 1500 కేసులకు షోకాజ్ నోటీసులను జారీ చేసినట్టుగా ఆయన వివరించారు. ఇందులో దాదాపు 1200 కేసులకు సంబంధించిన ఆస్తులను ప్రాథమికంగా అటాచ్ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. వీటి విలువ దాదాపు రూ.3,900 కోట్ల వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు. పెద్దనోట్ల రద్దు సమయంలో అధిక మొత్తంలో నగదును డిపాజిట్ చేసి సదరు మొత్తానికి సరిపడా.. ఐటీ రిటర్న్స్ చూపని దాదాపు 22.69 లక్షల మందిని ఆదాయపు పన్ను శాఖ తన విశ్లేషణల్లో గుర్తించినట్టుగా మంత్రి మరో సమాధానంగా రాజ్యసభకు వెల్లడించారు.

రద్దు జాబితాలో నీరవ్ కంపెనీలు లేవు..



న్యూఢిల్లీ: నల్లధనాన్ని అరికట్టే చర్యల్లో భాగంగా సర్కారు రద్దు చేసిన దాదాపు 2.26 లక్షల కంపెనీల జాబితాలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ సూత్రదారి నీరవ్ మోడీకి సంబంధించిన సంస్థలు లేవని సర్కారు తెలిపింది. ఈ విషయమై సభ్యులు అడిగిన ప్రశ్నకు కార్పొరేట్ వ్యవహారాల సహాయ మంత్రి పి.పి. చౌదరి రాజ్యసభకు లిఖిత పూర్వక సమాధానమిస్తూ.. కార్పొరేట్ వ్యవహారాల శాఖ రద్దు చేసిన సంస్థల జాబితాలో నీరవ్ మోడీకి సంబంధించిన కంపెనీలు లేవని తెలిపారు. కంపెనీ రిజిస్ట్రార్ వద్ద నమోదై 'కంపెనీల చట్టం-2013 సెక్షన్ 248(1)(సి)' ప్రకారం వరుసగా రెండు ఆర్థిక సంవత్సరాల వరకు ఎలాంటి లావాదేవీలు జరప కుండా, డార్మెంట్ కంపెనీ హోదాకు దరఖాస్తు చేసుకొని సంస్థలను మాత్రమే సర్కారపు ఇటీవల రద్దు చేసినట్టుగా ప్రభుత్వం తెలిపింది. నీరవ్ కంపెనీలు ఈ జాబితాలో రాలేదని.. అందుకే వాటిని రద్దు చేయలేదని మంత్రి తన వివరణలో పేర్కొన్నారు.

కొనసాగని మార్కెట్ల జోష్..



ముంబయి: అంతర్జాతీయ సానుకూలతల నడుమ సోమవారం భారీ లాభాలను నమోదు చేసిన దేశీయ స్టాక్ మార్కెట్లు.. మంగళవారం అదే జోష్‌ను కొనసాగించ లేకపోయాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు మదుపరుల లాభాల స్వీకరణతో కొన్ని నిమిషాల వ్యవధిలోనే నష్టాల్లోకి జారుకున్నాయి. ఒక దశలో సెన్సెక్స్ 120 పాయింట్లకు పైగా లాభంతో కొనసాగింది. అయితే ఆ తర్వాత మదుపర్ల అమ్మకాల వెల్లువతో తీవ్ర ఒత్తిడికి లోనైంది. ఫలితంగా ఆరంభ లాభాలు ఆవిరైపోయాయి. ఆ తరువాత మార్కెట్లు కాస్త నిలదొక్కుకున్నట్లు కనిపించినా.. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతం నుంచి మదుపరులు తిరిగి మరోసారి భారీగా లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టాల్లోకి జారకున్నాయి. మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 61 పాయింట్లు కోల్పోయి 33,857 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ మాత్రం కాస్త కోలుకుని స్వల్ప లాభంతో సరిపెట్టుకుంది. 5 పాయింట్లు లాభపడి 10,427 వద్ద ముగిసింది.

రాజీపడదాం రండి..!

- పీఎన్‌బీతో నీరవ్ బేరసారాలు..
- రూ.1,250 కోట్లు కట్టేందుకు సై..
- కుదరదంటూ పీఎన్‌బీ సీరియస్
- తాజాగా మరో రూ.954 కోట్ల కేసు
- రూ.13,600 కోట్లకు చేరిన స్కామ్



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకుకు (పీఎన్‌బీ) దాదాపు రూ.12,600 కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టిన వాజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ ఈ స్కామ్ విషయంలో బ్యాంకింగ్ వార్గలతో రాజీ కుదుర్చుకొనేందుకు యత్నిస్తున్నట్టుగా సమాచారం. దీనికి సంబంధించి ఆయన పీఎన్‌బీ అధికారులకు ఒక ఈమెయిల్ సందేశం పంపినట్టుగా తెలుస్తోంది. మొత్తం స్కామ్ విలువ దాదాపు రూ.12,600 వరకు ఉండగా.. అప్పుల కింద రూ. 2000కోట్ల విలువైన నగలు, రూ.200 కోట్ల నగదు, రూ.50 కోట్ల విలువైన స్థిరాస్తులను అప్పు తీర్చి తీర్చేందుకు బ్యాంకునకు అప్పగిస్తానని.. బ్యాంక్ వర్గాలు రాజీకి రావాలని కోరినట్టు ఈ మెయిల్ సారాంశం. అయితే ఈ ప్రతిపాదనపై పీఎన్‌బీ సీరియస్ అయింది. ఈ కేసు విషయంలో బ్యాంకు ప్రతిష్ట దిగజారిందని.. ఎలాంటి రాజీలు కుదరవని తెగేసి చెప్పింది. వెంటనే బ్యాంకు వద్ద రుణ రూపంలో తీసుకున్న డబ్బు మొత్తాన్ని కట్టాల్సిందేనని తేల్చి చెప్పినట్టు సమాచారం.

మీ బ్రాండ్ మా పుణ్యమే...

నీరవ్‌మోడీ రాజీ ప్రతిపాదనపై సీరియస్ అయిన పీఎన్‌బీ ఆయనకు దీటుగా సమాధానమిస్తూ.. 'మీరు ఎంత మొత్తంలో బ్యాంకును మోసం చేశారో మీకు తెలుసు. కానీ ఇప్పుడు మీరు అందులో కొంత మాత్రమే కడతానంటున్నారు. అంతేగాక మిగతా డబ్బులు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పట్లేదు. రాజీ కోసం మీరు చెప్పిన ఆస్తుల వివరాల్లో ఎలాంటి విశ్వసనీయత లేదు. మీరు మొత్తం డబ్బు కట్టాల్సిందే. కొన్నేళ్లుగా బ్యాంకును మోసం చేస్తూ మా డబ్బును దుర్వినియోగం చేశారు. అయినప్పటికీ బ్యాంకు ఎలాంటి న్యాయపరమైన చర్యలు తీసుకోదు అని మీరు ఎలా అనుకుంటున్నారు. పైగా పీఎన్‌బీ కేసు పెట్టడం వల్ల, సీబీఐ కేసుల వల్ల మీ బ్రాండ్ చెడిపోతోందని మాపై ఆరోపణలు చేయడం సరికాదు. నిజం చెప్పాలంటే.. నీరవ్‌మోడీ అనే బ్రాండ్‌ను నిర్మించుకుంది మా బ్యాంకు డబ్బులతో కదా'అనిఈ ఈ-మెయిల్‌లో స్పష్టం చేసింది. పీఎన్‌బీ నుంచి తీసుకున్న మోసపూరిత లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్(ఎల్‌వోయూ)లతో నీరవ్‌మోడీ తదితరులు విదేశాల్లోని భారతీయ బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలు తీసుకున్న విషయం తెలిసిందే. రుణ ఎగవేతకు సంబంధించి నీరవ్‌మోడీతో పాటు ఆయన బంధువైన మెహుల్ చౌక్సీ తదితరులపై సీబీఐ, ఈడీలు ఇప్పటికే కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సంగతి తెలిసిందే.

వెలుగులోకి మరో రూ.942 కోట్ల మోసం..

పీఎన్‌బీలో వజ్రాల వ్యాపారులు నీరవ్ మోడీ, చౌక్సీలు చేసిన మోసాల విలువ రోజురోజుకు విస్తరిస్తోంది. తాజాగా పీఎన్‌బీ స్కామ్‌లో కీలక నిందితుడుగా ఉన్న గీతాంజలీ ప్రమోటర్ మెహుల్ చౌక్సీకి సంబంధించిన అదనంగా మరో రూ.942 కోట్ల మోసాన్ని గుర్తించినట్టు పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీబీఐ వద్ద మరో ఫిర్యాదును నమోదు చేసింది. దీంతో గీతాంజలి జెమ్స్ మొత్తం అక్రమాల విలువ రూ.7 వేలకోట్లకు చేరినట్టయింది. మరోవైపు నీరవ్ మోడీ మోసాల విలువ కూడా తాజా ఫిర్యాదుతో ఏకంగా రూ.13,600 కోట్లకు చేరువైంది.

దిగమతిదారులకు ఆర్‌బీఐ షాక్!

ఎల్‌వోయూ, ఎల్‌వోసీ విధానం రద్దు



ముంబయి: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో (పీఎన్‌బీ) భారీ స్కామ్‌కు మూలాధారంగా నిలిచిన లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్‌వోయూ), లెటర్ ఆఫ్ కంఫర్ట్ (ఎల్‌వోసీ) సౌలభ్యాన్ని బ్యాంకుల్లో రద్దు చేయాలని 'భారతీయ రిజర్వు బ్యాంకు' (ఆర్‌బీఐ) నిర్ణయించింది. అధీకృత డీలర్లందరికీ బ్యాంకులు ఎల్‌వోయూ, ఎల్‌వోసీలు జారీ చేసేందుకు వీలుకల్పించే విధానాన్ని రద్దు చేస్తున్నట్టుగా పెద్ద బ్యాంకు తెలిపింది. ఈ మేరకు మంగళవారం ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. మన దేశంలోకి దిగుమతులకుద్దేశించిన వాణిజ్య రుణాల కోసం ఎల్‌వోయూ (స్వల్పకాలిక క్రెడిట్ రూపంలో బ్యాంకు మరొక ఇండియన్ బ్యాంకు విదేశీ బ్రాంచి నుంచి రుణం పొందానికి తన కస్టమర్‌ను అనుమతించే పత్రమే లెటర్ ఆఫ్ అండర్ స్టాండింగ్: ఎల్‌వోయూ) జారీ ప్రక్రియను నిలిపివేయాలని నిర్ణయించినట్టు తెలిపింది. తక్షణమే తమ ఆదేశాలు అమల్లోకి వస్తాయని ఆర్‌బీఐ జారీ చేసిన ఒక సర్క్యులర్‌లో ప్రకటించింది. అయితే జూలై 1, 2015 నాటి బ్యాంకింగ్ నిబంధనలను లోబడి లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఆర్‌బీఐ కీలక నిర్ణయంతో దిగుమతిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకానున్నాయి. ఆర్‌బీఐ నిర్ణయంపై పరిశ్రమ వర్గాలు ఆవేదన వ్యక్తం చేశాయి.

ఐవోసీ, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా బెస్ట్!



న్యూఢిల్లీ: 2016-17 ఆర్థిక సంవత్సరానికి గాను ఇండియన్ ఆయిల్, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా సంస్థలు మేటి పనితీరు కనబరిచి అత్యధిక లాభాలను ఆర్జించిన ప్రభుత్వ రంగ సంస్థలుగా (పీఎస్‌యూ) నిలిచినట్టు సర్కారు ఒక సర్వేలో తేలింది. మంగళవారం పార్లమెంట్‌కు ప్రభుత్వం సమర్పించిన 'పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సర్వే' ప్రకారం 2016-17 ఆర్థిక సంవత్సరంలో బీఎస్ఎన్ఎల్, ఎయిరిండియా, ఎంటీఎన్ఎల్‌లు అత్యధికంగా నష్టాలను నమోదు చేసిన పీఎస్‌యూలుగా నిలిచినట్టుగా ప్రభుత్వం వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న దాదాపు 257 సంస్థల పని తీరును విశ్లేషించి సర్కారు ఈ సర్వే నివేదికను రూపొందించింది. అత్యధికంగా నష్టాలను నమోదు చేసిన సంస్థల్లో వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్, ఎస్‌టీసీఎల్, ఎయిరిండియా ఇంజినీరింగ్ సర్వీసెస్, బ్రహ్మపుత్ర క్రాకర్స్, పాలిమర్ సంస్థలు ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ రంగంలోని 82 సంస్థలు నమోదు చేసిన నష్టాల్లో దాదాపు 83.82 శాతం నష్టాలు పై పది సంస్థల్లోనే నమోదు అయినట్టుగా సర్కారు తెలిపింది.

బీఎస్ఎన్ఎల్, ఎయిరిండియా, ఎంటీఎన్ఎల్ సంస్థల నష్టం మొత్తం సర్కారు సంస్థల నష్టాల్లో 55.66 శాతంగా నమోదయ్యాయి. ప్రభుత్వం సంస్థలు మొత్తంగా సాధించిన లాభాల్లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, అయిల్ అండ్ నేచురల్ గ్యాస్, కోల్ ఇండియా సంస్థల లాభాలు వరుసగా 19.69%, 18.45%, 14.94 శాతంగా ఉన్నట్టుగా సర్వే వెల్లడించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని నడుస్తున్న మొత్తం 257 సంస్థలు 2016-17 సంవత్సరానికి గాను రూ.1,27,602 కోట్ల నికర లాభాన్ని ఆర్జించాయని ఇది అంతకు ముందు ఏడాది సదరు సంస్థల లాభం రూ.1,14,239 కోట్లుతో పోలిస్తే దాదాపు 11.7 శాతం అధికమని వివరించింది.

కాస్త.. దిగివచ్చిన ఎస్‌బీఐ

- ఖాతాల్లో కనీస నిల్వల చార్జీల తగ్గింపు



న్యూఢిల్లీ: ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెలువడుతున్న నేపథ్యంలో దేశంలోని అదిపెద్ద బ్యాంకింగ్ సంస్థ 'భారతీయ స్టేట్ బ్యాంక్' (ఎస్‌బీఐ) ఖాతాల్లో కనీస నిల్వలు లేకపోతే వసూలు చేసే చార్జీలను దాదాపు 75 శాతం మేర తగ్గించింది. ప్రస్తుతం మెట్రో, అర్బన్ కేంద్రాల్లోని ఎస్‌బీఐ పొదుపు ఖాతాల్లో కనీస నిల్వలు లేని ఖాతాదారుల నుంచి నెలకు రూ.50 (జీఎస్‌టీ కాకుండా) చొప్పున, సెమీ- అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లోని ఖాతాదారుల నుంచి నెలకు రూ.40 (జీఎస్‌టీ కాకుండా) వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చార్జీలను 75శాతం వరకు తగ్గించింది. దీంతో ఇకపై మెట్రో, అర్బన్ కేంద్రాల్లోని పొదుపు ఖాతాల్లో కనీస నిల్వలు లేకపోతే రూ.15(జీఎస్‌టీ కాకుండా), సెమీ-అర్బన్ ప్రాంతాల్లో రూ.12(జీఎస్‌టీ కాకుండా), గ్రామీణ ప్రాంతాల్లోని ఖాతాలకైతే రూ.10(జీఎస్‌టీ లేకుండా) చొప్పున వసూలు చేయనున్నట్లు ఎస్‌బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. సవరించిన ఈ చార్జీలు ఏప్రిల్ 1, 2018 నుంచి అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది.

41 లక్షల ఖాతాలు రద్దు...

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి పది నెలల్లో ఎస్‌బీఐ 41 లక్షలకు పైగా వివిధ ఖాతాలను మూసివేసింది. తమ ఖాతాల్లో కనీస నిల్వలను నిర్వహించని ఖాతాదారులకు సదరు అకౌంట్ల రద్దు రూపంలో ఎస్‌బీఐ షాక్ ఇచ్చింది. మధ్యప్రదేశ్‌కు చెందిన సామాజిక కార్యకర్త చంద్రశేఖర్ గౌర్ ఆర్‌టీఐ కింద రాబట్టిన సమాచారంతో ఈ విషయం వెలుగుచూసింది. ఫిబ్రవరి 28న ఎస్‌బీఐ ఈ మేరకు దరఖాస్తుదారుకు లిఖితపూర్వకంగా వివరాలు అందించినట్టు ప్రభాత్ ఖబర్ పేర్కొంది.

సోనియా దావత్

- 2019 ఎన్నికలే లక్ష్యంగా
  విపక్షాల కూటమికి కాంగ్రెస్ వ్యూహం



న్యూఢిల్లీ: ప్రతిపక్ష పార్టీల నాయకులందరికీ యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ గురువారం తన నివాసంలో డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ డిన్నర్‌కు దాదాపు 20 పార్టీల నాయకులు హాజరయ్యారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటి మీదకు రావాలని సోనియా గాంధీ ఇటీవలే పిలుపునిచ్చారు. ఈ డిన్నర్‌ను రాజకీయ నేపథ్యంలో చూడొద్దని కాంగ్రెస్ ప్రతినిధి రనదీప్ సుర్జేవాలా తెలిపారు. ప్రతిపక్షాల మధ్య సఖ్యత కోసమే ఈ కార్యక్రమమని అన్నారు. రాహుల్ గాంధీ అధ్యక్షతనలో పార్టీ శ్రేణులను సోనియా గాంధీ కూడా సమీక్షిస్తున్నదని సందేశాన్ని పంపేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఓ కాంగ్రెస్ నాయకుడు తెలిపారు. డిన్నర్‌కు ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీకు చెందిన నాయకులు రాంగోపాల్ యాదవ్, బీఎస్పీకు చెందిన సతీష్ మిశ్రా, తృణముల్ కాంగ్రెస్ పార్టీనేత సుదీప్ బందోపాధ్యాయ్, సీపీఐ(ఎం)నేత మొహ్మద్ సలీం, టికె రంగరాజన్, సీపీఐ నాయకులు డి రాజా, జార్ఖండ్ వికాస్ మోర్చా నేత బాబూలాల్ మరాండి, డీఎంకేకు చెందిన కనిమొళి, రాష్ట్రీయ లోక్ దళ్ చీఫ్ లజిత్ సింగ్, ఏఐయూడీఎఫ్ నాయకులు బద్రుద్దీన్ అజ్మల్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, హిందూస్థానీ ఆవాం మోర్చా నేత జితన్ రాం మాంజీ, ఎన్సీకు చెందిన ఓమర్ అబ్దుల్లాతోపాటు మరికొందరు ప్రముఖుల హాజరయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, పార్టీ సీనియర్ నాయకులు మన్మోహన్ సింగ్, గులాం నబీ ఆజాద్, మల్లిఖార్జున్ ఖర్గేలు పాల్గొన్నారు.

సీవరేజీ ట్యాంకులో పడి తండ్రీకొడుకులు మృతి

- ఫెన్సింగ్ ఏర్పాటు చేయక పోవడం వల్లే ఘటన

నవతెలంగాణ - ఉప్పల్

సీవరేజీ ట్యాంక్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవ డం వల్ల ప్రమాదవశాత్తు అందులో పడి తండ్రీకొడుకులు ప్రాణం కోల్పోయారు. ఈ ఘటన హైదరాబాద్ ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళ వారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ కు చెందిన అరవింద్‌కుమార్(24) భార్య టీమాదేవి తో కలిసి బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి కాటేదాన్‌లో నివాసముంటున్నాడు. వీరికి కుమారు డు ఉన్నాడు. అరవింద్ తన కుమారుడు ఆదిత్యను తీసుకుని సోమవారం ఉప్పల్‌లో ఉంటున్న సోదరు డు మదన్‌కుమార్‌ను కలిసేందుకు వచ్చాడు. గతంలో అరవింద్ ఉప్పల్‌లోని సీవరేజీ ప్లాంట్ వద్ద పనిచేశాడు. దానికి సంబంధించిన డబ్బులు రావాల్సి ఉండగ కుమారుడితో కలిసి సీవరేజీ ప్లాంట్ యజ మాని వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ఆదిత్య ఆడు కుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు ప్లాంటులో పడిపో యాడు. కుమారున్ని కాపాడేందుకు యత్నించిన అరవింద్ కూడా అందులో పడిపోయి ఇద్దరూ మృతి చెందారు. ప్లాంట్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

సభ్యత్వం రద్దుపై బిగ్ డిబేట్

- ప్రశ్నార్థకమైన స్పీకర్ అధికారాలు
- సహజ న్యాయసూత్రాలకు ఎసరు !
- వేడెక్కిన రాష్ట్ర రాజకీయాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ఎమ్మెల్యేల శాసనసభ సభ్యత్వాల రద్దు మరోసారి స్పీకర్ అధికారాలను చర్చనీయాంశం చేసింది. సభలో ఎంత పెద్ద సంఘటన జరిగినా సభ్యులను ఒకటి, రెండు రోజులు సస్పెండ్ చేయడం, ఆరోజు వరకు బయటకు పంపడం, లేదా సెషన్ వరకు సస్పెండ్ చేయడం వరకు ఇప్పటివరకు చూశాం. తాజాగా ఏకంగా సభ్యత్వాన్నే రద్దు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ప్రతిపక్షాలు, సాధారణ ప్రజలను ఒకింత ఆశ్చర్యానికి గురిచేసింది. శాసనసభా వ్యవహారాలు, బిజినెస్ తదితర అంశాల విష యంలో ఏకపక్షంగా సాగుతుండటమే ఇందుకు కారణమనే అరోపణలు వస్తున్నాయి. శాసనసభాపతి తీసుకున్న నిర్ణ యంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి టి హరీశ్‌రావు ప్రతిపాదన మేరకు స్పీకర్ మధుసూదనరావు నిర్ణయం ప్రకటించిన విషయం విదితమయే. ఇది సరికాదనినే వ్యాఖ్యానాలు, అభిప్రాయాలు న్యాయకోవిదులు, నిపుణుల నుంచి వస్తున్నాయి. దీంతో స్పీకర్ అధికారాలు ప్రశ్నార్థకమవుతున్నాయి. స్పీకర్ నిర్ణయం రాష్ట్ర రాజకీయాలను ఒక్క కుదుపు కుదిపినట్టయింది.

స్పీకర్ అధికారం ఒక్క రోజుకే..

శాసనసభలో సభ్యుల ప్రవర్తన, ఇతరత్రా అంశాలపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉం టుంది. అది కూడా ఒక్క రోజుకు మాత్రమే. ఆ చర్య తీసుకో వడానికి సభ అనుమతి అవసరం లేదు. సభ్యుల ప్రవర్తన ఆధారంగా స్పీకర్‌కు నిర్ణయం తీసుకునే అధికారం ఉంది. అది కూడా పరిమితులకు లోబడే. అంతకుమించి చేయడా నికి లేదని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

గవర్నర్ స్పీచ్ బిజినెస్ కాదు

శాసనసభ, శాసనమండలి సభ్యులను ఉద్దేశించి గవర్నర్ చేసే ప్రసంగం అధికారిక కార్యకాలాపాల కిందకు రాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొదటి సెషన్‌లో మొదటి రోజునే గవర్నర్ సభ్యులతో మాట్లాడ తారు. ఆనక ఆయన పాత్ర అసెంబ్లీలో కనిపించదు. అయితే ఆయన ప్రసంగం సమయంలో సభ్యులు ప్రవర్తనకు సంబంధించి నియమావళి ఉంటుందని, అందులో కూడా



కఠిన చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు లేదని అధికారు లు చెబుతున్నారు. ఒకవేళ చర్య తీసుకోవాలని స్పీకర్ భావించినా, సభ అమోదం పొందాలని రాజ్యాంగం చెబుతు న్నదని, అలాగే శాసనసభ వ్యవహారాల నియమావళి సైతం అదే స్పష్టం చేస్తున్నదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. గవర్నర్ ప్రసంగం అయిన తరువాతన శాసనసభ కార్యదర్శి అనుమతి ఇస్తేనే ప్రసంగం అధికారికంగా రికార్డుల్లోకి ఎక్కుతుందని న్యాయ నిపుణులు సైతం చెబుతున్నారు.

సహజ న్యాయ సూత్రాలు గాలికి

రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం చోటుచేసుకున్న సంఘటన నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాలు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమనే అభిప్రాయాలు న్యాయకోవిదుల నుంచి వస్తున్నాయి. సభ్యులపై చర్యలు తీసుకునే ముందు స్పీకర్ వారికి నోటీసు ఇచ్చి వివరణ కోరవచ్చు. ఇక్కడ అది చోటుచేసుకోలేదు. లేదా నైతిక విలువల కమిటీకి సిఫారసు చేసి నివేదిక తెప్పించుకోవచ్చు. అది వచ్చిన తరువాత సభలో చర్చకు పెట్టాలి. సభ్యుల అభిప్రాయం మేరకు మాత్రమే నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలి. సభ అమోదించకపోతే ఎలాంటి చర్యలు తీసుకోవడానికి విల్లేదని అంటున్నారు. ఒకవేళ నైతిక విలువల కమిటీ సంబంధిత సభ్యుల చర్యలను తప్పుబట్టి సస్పెండ్ చేసేందుకు ప్రతిపాదన చేయవచ్చు. అయితే సభ్యత్వాన్ని సస్పెండ్ చేయాలని సిఫారసు అధికారం ఎథిక్స్ కమిటీకి కూడా ఉండదని చెప్పారు. సభ్యుల ప్రవర్తనా నియమావళి ప్రకారమే ప్రతిపాదించే అవకాశం ఉంటుందని అంటున్నవారు లేకపోలేదు. రాష్ట్ర అసెంబ్లీలో చోటుచేసుకున్న ఘటన తరుణంలో స్పీకర్ సభ్యులను ఎలాంటి వివరణ కోరలేదు. అంతేగాక ఎథిక్స్ కమిటీకి సైతం పంపలేదు. దీంతో సభ్యత్వాలను రద్దుచేయడం చెల్లదని, ఈ విషయమై ఉన్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకునే అవకాశం ఉందని సీనియర్ న్యాయవాదులు చెబుతున్నారు. సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించిన నేపథ్యంలో నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే ఎస్ఏ సంపత్‌కుమార్ సభ్యత్వాన్ని రద్దు చేయడం చట్టపరంగా చెల్లదని అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో కోర్టు జోక్యం చేసుకుని, స్పీకర్ నిర్ణయాన్ని సమీక్షించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు సమాచారం.

ఇంకొన్ని...

సభలో చర్చ లేకుండానే సభ్యులపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడంపైనా భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. శాసనసభా వ్యవహారాలు చూసే అధికారుల్లోనూ చర్చ జరుగుతున్నది. 1997లో పంజాబ్-హర్యానా హైకోర్టు, 1966లో మధ్యప్రదేశ్ హైకోర్టు స్పీకర్ అధికారాలపై తీర్పులిచ్చాయి. సభ్యులపై చర్యలు తీసుకునే అధికారాలు స్పీకర్‌కు ఉన్నాయని తేల్చి చెప్పాయి. అయినా 2007లో సహజ న్యాయ సూత్రాలను పాటించని పక్షంలో అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాన్ని సమీక్ష చేసే అధికారాలు న్యాయస్థానాలకు ఉన్నాయని తీర్పునిచ్చింది. తాజా సంఘటనలో సహజ న్యాయ సూత్రాల నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోర్టుకు వెళతామని ఇప్పటికే ప్రకటించారు.

స్పీకర్‌కు అధికారం లేదు
పార్థసారథి, సీనియర్ న్యాయవాది

నోటీసు ఇవ్వకుండా శాసనసభ్యులను సస్పెండ్ చేసే అధికారం స్పీకర్‌కు లేదు.నేరుగా శిక్షలు వేయరాదు. నియమావళిని ప్రకారమే వెళ్లాలి.

సభ ఆమోదం లేదు

రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్



శాసనసభ ఆమోదం తెలపకుండా ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దుచేయడం చెల్లదు. ఈమేరకు స్పీకర్‌కు అధికారం లేదు. అనర్హత వేటు వేయడం, సభ్యత్వాన్ని రద్దు చేయడానికి ప్రత్యేక కారణాలు ఉండాలి. రెండు సభలకు ఎన్నికైనప్పుడు ఏదో ఒక సభకు మాత్రమే ప్రాతినిథ్యం వహించాలి. రెండో సభ్యత్వాన్ని వదులు కోవాల్సి ఉంటుంది. అలా చేయకపోతే మాత్రమే స్పీకర్ ఆమేరకు చర్య తీసుకోవచ్చు. పార్టీ విప్‌ను ధిక్కరించి నప్పుడు అనర్హత వేటు పడుతుంది. దీనికి ఫిరాయింపుల చట్టం వర్తిస్తుంది. సభ్యుడు పిచ్చివాడైనప్పుడు అనర్హత వర్తిస్తుంది. సభ్యుడు ఇతర దేశాల పౌరసత్వం కలిగి ఉన్నప్పుడు, లాభదాయక పదవులను పొందినప్పుడు సభ్యత్వాన్ని కోల్పోవాల్సి వస్తుంది.

పునరాలోచించండి..

- 'అసెంబ్లీ ఘటనల'పై సీపీఐ (ఎం)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్




శాసనసభ్యులపై తీసుకున్న చర్యలపై పునరాలోచిం చాలని సీపీఐ (ఎం).. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సభలో అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ఆధిపత్యం, పై చేయి కోసం పాకులాడటం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి ఇది మంచిది కాదని హితవు పలికారు. ఇదే సమయంలో సభ్యులను నిరవధికంగా సస్పెండ్ చేయటం, వారి సభ్యత్వాలను రద్దు చేయటం సరికాదని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు సభలో ఉంటేనే ప్రభుత్వానికి సమస్యలు తెలుస్తాయని వివరించారు. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ సర్కారు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని కోరారు. పట్టుదలకు పోకుండా సభ్యులపై తీసుకున్న చర్యలను రద్దు చేసేందుకు, అందరినీ సభకు అనుమతించేందుకు చర్యలు తీసుకోవాలని తమ్మినేని కోరారు.

ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు : చాడ



కాంగ్రెస్ సభ్యులందర్నీ సస్పెండ్ చేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టువంటిదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. స్వామిగౌడ్‌పై దాడి జరగటం విచారకరమని అన్నారు. అయితే కాంగ్రెస్ సభ్యులను మొత్తానికి మొత్తంగా సస్పెండ్ చేయటం టీఆర్ఎస్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఈ అంశాలపై పునరాలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నిరంకుశ ధోరణి వీడాలి : జూలకంటి



ప్రభుత్వం తన నిరంకుశ ధోరణిని విడనాడాలని సీపీఐ (ఎం) మాజీ ఎమ్మెల్యే జూల కంటి రంగారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. టీఆర్ఎస్ నేతలు.. అసెంబ్లీని తమ కార్యాలయం లాగా భావిస్తున్నారని విమర్శిం చారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా టీఆర్ఎస్ సభ్యులు ఇంతకంటే ఎక్కువగా ప్రతిరోజూ సభా కార్యక్రమాలు నడవకుండా అడ్డుకోవటం, పేపర్లు చించేయటం, మైకులు విరగ్గొట్టటంలాంటి చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. అయినప్పటికీ ఆనాటి ప్రభుత్వం మొత్తం సమావేశాలకు రాకుండా అందర్నీ సస్పెండ్ చేసిన సందర్భాల్లేవని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ప్రభుత్వం, స్పీకర్ తమ వైఖరిని మార్చుకుని సస్పెన్షన్లను ఎత్తేయాలని జూలకంటి డిమాండ్ చేశారు.



ఉరుకులు పరుగుల జీవితంలో పని ఒత్తిడి ఒకవైపు చికాకు పెడుతుంటే కాసేపు ఎక్కడికైనా వెళ్ళి సేద తీరాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్న సమయంలో బెంగుళూర్‌లో మూడు రోజుల కాన్ఫరెన్స్ అంటూ వచ్చిన ఈమెయిల్ బాగా దప్పిక కొన్న వ్యక్తికి చల్లని నీళ్ళు అందించినట్టు అయింది. తెలిసిన మిత్రులను ఆరాతీస్తే వాళ్ళకు కూడా కాన్ఫరెన్స్ నుంచి ఇన్విటేషన్ వచ్చిందని తెలియగానే అందరం కలిసి చలోమంటూ బెంగుళూర్ ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకున్నాం. ఇది వరకే కర్నాటకలోని చాలా ప్రదేశాలు చూసినప్పటికీ బెంగుళూర్ అనగానే ఆ చల్లని వాతావరణం, పచ్చని చెట్లు, ఎత్తైన ప్రాకారాలు మళ్ళీ ఓసారి కండ్ల ముందు మెదిలే సరికి మళ్ళోసారి చూసినా తప్పేమీ లేదు అంటూ అందరం కలిసి బెంగుళూర్ ప్రయాణం కట్టాం.

వ్యాలీ ఆఫ్ ప్యాలెసెస్

చాలా కాలంగా మన హైదరాబాద్‌లో భాగం కావడం, మన భాషకు దగ్గరి పోలిక ఉండటం, మనం మాట్లాడే భాషను అక్కడ చాలా మంది ఈజీగానే అర్థం చేసుకోవడం, చాలా మంది తెలుగు స్పష్టంగా మాట్లాడటం ఇవన్నీ మనకు దగ్గరి వాళ్ళు అనే ఫీలింగ్ కలగడానికి కారణం కావచ్చు. ఏదీ ఎమైతేనేం మళ్ళోసారి మా పర్యటన బెంగుళూర్‌కే సాగింది. మా కాన్ఫరెన్స్ మూడు రోజులు బెంగుళూర్ నగరంలోనే కావడంలో ఈ సారి సిటీలోని అన్నీ ముఖ్యమైన ప్రాంతాలను చుట్టి రావాలనీ ప్లాన్ వేసుకున్నాం. మేం విడిది చేసిన ప్రదేశం కూడా సిటీ నడిబోడ్డున కావడంతో అన్నీ ప్రదేశాలను చుట్టి రావడానికి చాలా సులభమైంది.



సమ్మర్ ప్యాలెస్

బెంగుళూర్‌లో ప్రసిద్ధి చెందిన ప్రదేశాల్లో టిప్పు సుల్తాన్ సమ్మర్ ప్యాలెస్ ఒకటి. బెంగళూరు టిప్పు సుల్తాన్ హయాంలో ఈ ప్యాలెస్ వేసవి విడిదిగా ఉండేది. స్వతంత్ర సంగ్రామంలో ఈ విడిది కీలక భూమిక వహించింది. కలప, రాతి, మోర్టార్, ప్లాస్టర్‌తో నిర్మించిన ఈ భవనం నిత్యం అద్భుతమైన నిర్మాణమనే చెప్పాలే. ఇండో - ఇస్లామిక్ శైలిని పోలి నిర్మించిన ఈ భవనం చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. ప్యాలెస్ ప్రాంగణం అంతా రకరకాల పూల మొక్కలతో, అందమైన పుష్పాలతో సువాసనలను వెదజల్లుతూ ఉంటుంది. 1781 సంవత్సరంలో నవాబ్ హైదర్ అలీ ఖాన్ ఈ భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తే 1791లో పూర్తయింది. రెండుఅంతస్తులుగా నిర్మించిన ఈ ప్యాలెస్‌లో ఇరువైపుల కలపతో చేసిన మెట్లు, గోడలకు ఇరువైపుల, పై కప్పుకు వివిధ చిత్రాల డిజైన్స్ చూపరులను ఆకట్టుకుంటాయి. టిప్పు సుల్తాన్ మరణాంతరం దీన్ని ప్రభుత్వం పర్యాటక ప్రాంతంగా మలిచి గ్రౌండ్ ఫ్లోర్ గదుల్లో టిప్పు వాడిన కత్తులు, ఖడ్గాలు, వస్తువులు ప్రదర్శిస్తుంటారు. అనుమతి లేనిదే ఫొటోలు తీసుకోరాదు. ప్రతి రోజు ఉదయం 8.30 నుండి సాయంత్రం 5.50 వరకూ ఈ ప్యాలెస్ సందర్శకుల కోసం తెరిచే ఉంటుంది

విధాన సౌధ

సమ్మర్ ప్యాలెస్‌ను చూశాక అక్కడికి దగ్గర ఉన్న విధాన సౌధ వైపు వెళ్ళాం. బెంగళూరు చూడ్డానికి వెళ్ళిన వాళ్ళు తప్పక చూడాల్సింది మరో అద్భుతమైన కట్టడం విధాన సౌధ. అంటే మన రాష్ట్రంలోని అసెంబ్లీ లాంటిది. 46 మీటర్ల ఎత్తు వుండే ఈ భవనం నగరంలోని ఎత్తైన హర్మ్యాలలో ఒకటి.అటు సంప్రదాయ ద్రావిడ ఇటు ఆధునిక శైలి నిర్మాణాల మేలు కలయికతో ఈ భవనాన్ని రూపకల్పన చేశారు. మేం వెళ్ళింది సెలవు దినం కావడంతో విద్యుత్ దీపాలతో దగదగ మెరుస్తూ కనిపించింది.

సెలవు దినాల్లో అయిన ప్రతి సాయంత్రం 6 గంటల నుంచి 8.30 వరకు ఈ భవనం విద్యుత్ దీపాలతో వెలుగుతూ ఉంటుందని తెలిసింది. బెంగుళూర్ సీటీ జంక్షన్‌కు కేవలం కొద్ది దూరంలో ఉన్న ఈ అద్భుత భవనాన్ని బెంగుళూర్ వెళ్ళిన ప్రతి ఒక్కరూ చూసి తీరాల్సిందే. ఆ భవనానికి ఎదురుగా భవనవైపే ఏలు చూపెడుతూ ఉండే అంబేద్కర్ విగ్రహం మరో ప్రత్యేకత అని చెప్పొచ్చు. విధాన సౌధ భవనం రోడ్డుకు పక్కనే కావడంతో దూర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా దాన్ని చూడటానికి వచ్చిన వాళ్ళు, లేదా నగరంలోనే ఉంటూ అటు వైపుగా వెళుతున్న వాళ్ళు కూడా విస్తారమైన పచ్చిక బయళ్ళతో ఉండే ఈ భవనం ముందూ కాసేపు ఆగి నిలుచొని తప్పక ఫోటోలు దిగి వెళ్ళడం కనిపించింది. మేం వెళ్ళిందే పర్యటనకు కావడంతో మా వంతూ ఫోటోలు దిగి అక్కడినుంచి బయలు దేరాం.

హై కోర్టు భవనం

విధాన సౌధకు ఎదురుగా ఉన్న మరో పర్యాటక ప్రదేశమే ఆ రాష్ట్ర హై కోర్టు భవనం. ఆధునిక సాంప్రదాయ నిర్మాణ శైలికి ఈ భవనం చక్కటి తార్కాణం. అట్టర కచేరి గా పిలవబడే ఈ భవనాన్ని పూర్తిగా ఎర్రటి ఇటుక రాయితో నిర్మించారు. పూర్వం మైసూర్ రాజ్యంగా పిలవబడిన కర్ణాటక లో 1884 లో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఏర్పడింది. 1921 లో దీనికి కర్ణాటక హై కోర్ట్ గా నామకరణం చేశారు. అట్టర కచేరి అంటే పద్దెనిమిది కార్యాలయాలు అని అర్థం. ఆధునిక సాంప్రదాయ నిర్మాణ శైలికి ఈ భవనం చక్కటి తార్కాణం.అంతకు ముందు 'పాత ప్రభుత్వ భవనాలు' గా ఉన్న ఈ భవనాలకు టిప్పు సుల్తాన్ భవనం నుంచి ఇక్కడికి పద్దెనిమిది ప్రభుత్వ శాఖల కార్యాలయాలు మార్చాక అట్టర కచేరి గా పేరు మార్చారు. అయితే పాలకులు మారిన తర్వాత దీన్ని సరిగ్గా పట్టించుకునే నాధుడు లేకపోవడంతో క్రమంగా శిధిలావస్థకు చేరుకుంది. అయితే ప్రజాహితార్థం ఒక బిల్లు పాస్ అవడంతో ఈ భవనాలను కాపాడాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అక్కడ ఫోటోలు దిగడానికి నిషేధం కావడంతో మేం కేవలం ఆ భవనాన్ని తిలకించడానికే పరిమితమయ్యాం. అప్పటికే చీకటి కావడంతో మా పర్యటనను అక్కడితో ముగించాం.





భారత వైజ్ఞానిక సంస్థ

రెండో రోజు మా పర్యటనను దేశంలో ప్రఖ్యాతి గాంచిన భారత వైజ్ఞానిక సంస్థ వైపు బయలు దేరాం. ఇది కూడా హైకోర్టుకు కాస్త దూరంలో ఉన్న మరో ప్రదేశమే బెంగుళూర్‌లోని భారత వైజ్ఞానిక సంస్థ. ఇది 1909 లో బెంగళూరులో స్థాపించిన భారత వైజ్ఞానిక సంస్థ దేశంలోని ప్రతిష్ఠాత్మక ఉన్నత విద్యా సంస్థల్లో ఒకటి. ప్రధాన రైల్వే స్టేషన్ నుంచి కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో వుంది. అప్పట్లో భవన నిర్మాణానికి ఆధునికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం జోడిస్తే ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే ఈ భవనం చూస్తే చాలు. ఈ భవన ప్రాంగణంలో వివిధ మైదానాలు, వేర్వేరు భవనాలు, అలాగే అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా స్త్రీ, పురుషులకు వేరు వేరుగా అయిదు హాస్టళ్ళు, అనేక మౌలిక వసతులు వున్నాయి. వీటికి తోడూ, ఇదే ఆవరణలో ఉపాధ్యాయులకు, సిబ్బందికి, ఇంటి వసతి, గ్రంధాలయం, షాపింగ్ సెంటర్, మసాజ్ పార్లర్ల లాంటివి కూడా వున్నాయి. విశాల మైదానం ఉన్న ఈ సంస్థ ప్రాంగణంలో దేశీయ, విదేశీయ వక్ష జాతుల సేకరణతో ఈ ఆవరణలో పచ్చదనం ఎల్లెడలా పరుచుకుని వుంటుంది.

బెంగళూరు ప్యాలెస్

నగరం నడిబొడ్డున సదాశివ నగర్ జయామహల్ మధ్య ఈ ప్యాలెస్ ఉంది. ఇంగ్లండ్‌లోని విన్సర్ కాసిల్ మాదిరిగా తయారు చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ భవన నిర్మాణ ప్రక్రియ చేసినట్లుగా తెలిసింది. రెవ్ గారేట్ 1862 లో ప్రారంభించారు. అక్కడున్న వాటిని పరిశీలిస్తే తెలిసింది. 45000 చదరపు అడుగులలో విస్తరించి వున్న ఈ రాజభవనం పూర్తి చేసేందుకు 82 ఏండ్లు పట్టింది. భవనం ముందు వాకిట్లోంచి లోనికి వెళ్తుంటే దాని అందం ముగ్ధుల్ని చేసింది.ఈ భవనాన్ని తర్వాతి కాలంలో వోడేయర్ రాజవంశీకుడైన చామరాజ వోడేయర్ కొనుగోలు చేయడంతో వాళ్ళ ఆధీనంలో ఉన్నట్లు తెలిసింది. పురాతన భవనం కావడంతో కొంత ప్రాంతం శిథిలం కావడంతో ఇటీవలే పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. అంతస్తులుగా ఉన్న ఈ భవనం దిగువ ప్రాంగణంలో నీలి రంగు సిరామిక్ టైల్స్ పొదిగిన గ్రానైట్ సీట్లు రాత్రి వేళల్లో చూడటానికి చాలా అందంగా వుంటాయి. పై అంతస్తులో రాజుగారు సభ చేసిన విశాలమైన దర్బార్ హాల్ చూడవచ్చు. రాజభవనం లోపలి గోడలు గ్రీక్, డచ్, ప్రఖ్యాత రాజా రవివర్మ చిత్రాల అలంకరణలతో అందాన్ని ఇనుమడింప చేసుకున్నాయి. ప్రాచీన కట్టడాలు, అర్కిటెక్స్, పెయింటింగ్ అంటే ఇష్టపడే వాళ్ళు ఈ బెంగుళూర్ ప్యాలెస్ తప్పకుండా నచ్చుతుంది.



మంత్రి స్క్వేర్ మాల

బెంగళూరులోని కట్టడాలు, నిర్మాణాలు నగర ప్రాచీన సంప్రదాయాన్ని, గత వైభవాన్ని తెలియజేస్తుంటే అధునిక నగర జీవనానికి ప్రతీక నగరంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లు. అలాంటి షాపింగ్ కాంప్లెక్షే మంత్రి స్క్వేర్ మాల్. ఇది మల్లేశ్వరం ప్రాంతం లోని ఎం ఎస్ కామ్ప్లెక్స్ కి దగ్గరో సంపిగే రోడ్డు నెంబర్ ఒకటిలో వుంది. లక్షన్నర చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఈ మాల్ బహుశా దేశంలో కల్లా పెద్దది కావచ్చు. వినోదం, షాపింగ్, ఆహారం అందించే రక రకాల దుకాణాల సముదాయం తో మంత్రి స్క్వేర్ బెంగళూరు కు మహానగరమనే ఖ్యాతిని తెచ్చిందనడంతో అభ్యంతరం లేకపోవచ్చు. ఒక రకంగా నగర జీవికి కేరాఫ్ అడ్రస్ ఈ మాల్. బెంగళూరు లో లైఫ్ స్టైల్, రిలయన్స్ ట్రెండ్స్, మార్క్స్, షాపర్స్ స్టాప్, పాంటలూన్స్ లాంటి అయిదు పెద్ద డిపార్ట్మెంట్ స్టోర్లు ఒకే చూరు క్రింద వున్న ఏకైక మాల్ ఇదే అని అక్కడి స్థానికులు చెబుతారు. దీన్ని దక్షణాఫ్రికా కు చెందినా బెన్టేల్ అసోసియేట్స్ రూపకల్పన చేసినట్లు చెబుతారు. దేశీయ, అంతర్జాతీయ బ్రాండ్ లను అందించే 250 దుకాణాలు ఈ మాల్‌లో వున్నాయట ఈ మాల్‌లో అంతర్జాతీయ బ్రాండ్స్‌కు చెందిన షాప్స్, ఐనాక్స్ థియేటర్స్ అన్నీ కండ్లు మిరమిట్లు గొలుపుతాయి.

కబ్బన్ పార్కు

బెంగుళూరు నగరంలో ఉన్న మరో పర్యాటకు ప్రాంతం కబ్బన్ పార్క్. ఇది నగరం మధ్యలో ఉంది. దీన్ని1870లో అప్పటి మైసూరు రాష్ట్రానికి ముఖ్య ఇంజనీర్‌గా పనిచేస్తున్న రిచర్డ్ సాంకే ప్రారంభించాడట. మొదట్లో వంద ఎకరాల్లో ప్రారంభమైన ఈ ఉద్యానవనం తర్వాత విస్తరించి ప్రస్తుతం సుమారు 300 ఎకరాలకు వ్యాపించింది. అనేక వైవిధ్యమైన వ క్ష, పుష్ప జాతులకు ఈ పార్కులో ఉన్నాయి. దీని చుట్టూ అందంగా నిర్మించిన భవనాలు, ఆవరణ లోపల ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయి.

మొదట్లో ఈ పార్కును 1870 లో మైసూరు నగర కమిషనరుగా పనిచేస్తున్న సర్ జాన్ మీడే పేరు మీదుగా మీడే పార్కు అని పిలిచేవారుట తరువాత అదే పదవిలోనే అత్యధిక కాలం కమిషనరు గా పనిచేసిన మార్క్ కబ్బన్ పేరు మీదుగా కబ్బన్ పార్కు అని పేరు పెట్టారు. 1927లో మైసూరు మహరాజా చామరాజేంద్ర ఒడయార్ పాలన రజతోత్సవాల సందర్భంగా ఈ పార్కుకు శ్రీ చామరాజేంద్ర పార్కు అని పేరు మార్చారట. ఉదయం సాయంత్రం వేళలో పాదచారులతో, పర్యాటకులతో ఈ పార్క్ అంతా కిక్కిరిసి ఉంటుంది. నగరం జీవితంలో విసిగి వేసారిన వాళ్ళు ఈ కబ్బన్ పార్క్‌కు వెళితే చాలు కాసేపు సేద తీరి రావచ్చు.

- డేవిడ్
8309844923



ఓర్వకల్లు 'రాక్ గార్డెన్'

రాక్ గార్డెన్ సౌంద్యాన్ని చూస్తే ఎంతటివారైనా ఆశ్చర్యపోక తప్పదు. అంత అద్భుతంగా అనిపిస్తుంటాయి. అందులోని రాళ్ల అందచందాలు. రాక్ గార్డెన్‌ను సందర్శించడానికి పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో మక్కువ చూపుతారు. ఇది కర్నూలుకు 20 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ పట్టణం సిమెంటు పరిశ్రమలకు ముఖ్య కేంద్రం. దీని విస్తీర్ణం మొత్తం వెయ్యి ఎకరాలు. ఎర్రమల కొండల వరుసలోని ఒక భాగమే ఓర్వకల్లు. ఈ రాళ్ల గుట్టల్లో లభించే సికా, క్వార్ట్జ్ ఖనిజాలు గాజుల తయారీ పరిశ్రమకు అతి ముఖ్యమైన ముడి సరుకులు పరిశ్రమల వారు ఇక్కడ గనులు స్థాపించాలని ప్రయత్నాలు చేశారు. కానీ అరుదైన ప్రకృతి అందాలు దెబ్బతింటాయన్న ముందు చూపుతో ప్రభుత్వం అంగీకరించలేదు. పర్యాటక శాఖ ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొని అభివృద్ధి పరిచింది. అద్భుతమైన ఆవనిలో నీలాకాశం పందిరి కింద చిత్రవిచిత్రాకృతుల్లో ఆ ముదురు ఎరుపు రాళ్ల గుట్టలు, విశాలంగా ఉన్న పలకలు పలకలుగా ఉండే రాళ్లు. రాతి గుండ్లు, మనుషులు లేని మరో గ్రహంలోకి వచ్చామన్న భయం కలుగుతుంది.

ఆ రాళ్ల గుట్టల మధ్యలోని లోయలలో అక్కడక్కడా నీలి జలసరస్సులు. నిశ్చలంగా ఉన్న ఆ నీటిపై ఊగి సలాడుతూ మందంగా కదులుతున్న పడవలు. సందర్శకుల హడావిడి. ఆ రాళ్ల గుట్టల మధ్యన సన్నసన్నని మట్టిరేగే కాలిబాటలు. రాతి గుండ్ల మధ్య అక్కడక్కడా దట్టంగా గుబురుగా పెరిగిన చిట్టిపొట్టి ఆకుపచ్చ ముళ్ల పొదలు. ఆ పొదలకు పూసిన పసుపు రంగు అడవి పువ్వులు, ఒకరి భుజాలపై మరొకరు నిలబడి చేసే గారడిలా రాళ్ల బండల చిత్రవిచిత్ర విన్యాసాలు. ఎటు చూస్తే అటు విస్తరించిన ఆ జేరుగు రంగు రాళ్లకు చూపు తిప్పుకోక తదేకంగా చూస్తుంటే వాటిల్లో మనుషులు, జంతువులు, ముఖాకృతులు, శరీరాకృతులు కనిపిస్తాయి. ఇదే కాదండోయ్ అక్కడి ప్రత్యేకత ఈ రాక్ గార్డన్‌లోనే జయంమనదేరా, టక్కరి దొంగ బాహుబలి సినిమాల షఉటింగులు జరిగాయి.

అబ్బురపరిచే బిర్లా ప్లానిటోరియం...



బిర్లా ప్లానిటోరియం అనగానే స్కై థియేటర్ గుర్తుకు వస్తుంది చాలామందికి. ఆకాశంలోని నక్షత్రాలను, భూ పరిణామ క్రమాన్ని.. డైనోసార్ ఆనవాళ్లు.. ప్రకృతి అందాలు... పక్షుల కిలకిలా రావాలు.. జల చరాల విన్యాసాలు మనకు కనిపిస్తాయి. బి.ఎమ్ బిర్లా సైన్స్ మ్యూజియం అనగానే సైన్స్, ఎడ్యుకేషన్ పర్యాటకులను, విద్యార్థులను ఆవహిస్తుంది. ఇది అంతుపట్టని రహస్యాలకు నిలయం.. సైన్స్‌ను పరిశోధించి, సాధించిన వింతలను కండ్లకు కడుతోందీ బిర్లా ప్లానిటోరియం. సముద్రంలోని రంగురంగుల చేపలు, అరుదైన జంతువులు, సముద్రపు అడుగున వింతైన కోరల్ రీఫ్స్‌తో పాటు మరెన్నో వింతలు చూపించేందుకు టైమ్ ట్రావెలర్. టైమ్ ట్రావెలర్‌లో "బాటమ్ ఆఫ్ ద సీ" అనే షోను ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శన కేవలం వేసవి సేలవుల్లోనే ఉంటుంది. ఈ హాలీ డేస్‌లో ప్లాన్ చేసుకొని కుటుంబంతో సహా సందర్శించండి.

నిన్నటి దాకా మనం విన్న సముద్రపు వింతలు, విశేషాలను ఇప్పుడు కళ్లారా చూసే అవకాశం కల్పిస్తోంది బిర్లా సైన్స్ మ్యూజియం. నేషనల్ జియోగ్రఫిక్ ఛానల్ సహకారంతో వేలాది మంది పరిశోధకులు, సాహస యాత్రికులు, సాంకేతిక నిపుణులతో సముద్రగర్భంలో సాగించిన అన్వేషణ వీడియోలను సేకరించి బాటమ్ ఆఫ్ ద సీ పేరుతో ప్రదర్శిస్తుంది. త్రీడీ టెక్నాలజీతో రూపొందించిన ఈ వీడియోలో సముద్ర గర్భాల్లో ఉండే అద్భుతమైన ప్రదేశాలు, అరుదైన చేపలు, సముద్ర జీవులు, మొక్కలను చూడొచ్చు. త్రీడీ ప్రదర్శన కావడంతో చూపరులకు సముద్రంలో పయనిస్తున్న అనుభూతి కలిగిస్తుంది.



టైమ్ ట్రావెలర్ : కిలోమీటర్ల లోతులో ఉండే సముద్రంలో ప్రయాణిస్తూ పరిశోధకులు చిత్రించిన ఈ వీడియోలో సముద్ర గర్భం ఎలా ఉంటుందో కండ్లకు కడుతూనే, ఆ ఆవరణలోని వివిధ రకాల జీవులు, వాటి మధ్య సంబంధాలను తెలియజేస్తుంది. రంగురంగుల చేపల సంచార విన్యాసాలు, ఆహార సేకరణ (వేట), సముద్రపు గుర్రం, తీగ జాతి మొక్కకు ఉన్నట్లుగా శాఖలు ఉన్న అరుదైన చేపలు ఇందులో కనిపిస్తాయి. వీటిని సీ హార్స్ అని పిలుస్తారని మ్యూజియం సిబ్బంది పేర్కొంటున్నారు. ఉపరితల నేలపై చీమలు పుట్టలు పెట్టినట్టే సముద్ర నేలలో చేపలు కూడా ఆవాసాలను ఏర్పాటు చేసుకోవడం, వాటిల్లోకి అవి ఎలా ప్రవేశిస్తాయో ఈ ప్రదర్శనలో చూడొచ్చు. చేపల గమనం, చిన్న చేపను పెద్ద చేప వేటాడడం ఇందులో ప్రధానంగా కనిపిస్తుంది. అతిచిన్న చేప నుంచి షార్క్ వరకు ఇదేవిధంగా తింటూ సముద్రంలో ఎలా జీవిస్తున్నాయో తెలియజేస్తూనే, చేపలు, నీటి జంతువుల మధ్య ఉండే సంబంధాన్ని కూడా తిలకించవచ్చు.

వేసవి సెలవుల్లో మాత్రమే : బిర్లా ప్లానెటోరియంలో ఇప్పటి వరకు అంతరిక్ష విశేషాలే చూసే అవకాశం ఉంది. అంతరిక్షంతోపాటు సముద్రంలోనూ అనేక రహస్యాలున్నాయి. ఆ వింతలను, విశేషాలను ప్రజలకు తెలియజేయాలని బాటమ్ ఆఫ్ ద సీ ప్రదర్శన ఏర్పాటు చేశాం. ఈ ప్రదర్శన కేవలం వేసవి సెలవుల్లోనే అందుబాటులో ఉంటుంది. వీడియో ప్రదర్శనతోపాటు ఫొటో ప్రదర్శన కూడా అందుబాటులో ఉంటుంది. వీడియో ప్రదర్శన 70 నిమిషాలపాటు ఉంటుంది. విద్యార్థులకు ఇది బాగా ఉపయోగపడుతుంది. పిల్లలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో పాఠశాల విద్యార్థులకు ప్రవేశ రుసుంలో సగం రాయితీ ఇస్తున్నాం. వేసవి సెలవులు తర్వాత ప్రదర్శన నిలిపివేస్తాం. సైన్స్‌పై ఆసక్తి, అభిమానం ఉన్నవారు తప్పక ఈ అవకాశం సద్వినియోగం చేసుకుంటే మంచిది.



మెరుగైన అశ్విన్ ర్యాంకు

న్యూఢిల్లీ : ఐసీసీ తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో స్పిన్ మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ రెండు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. జోష్ హాజిల్‌వుడ్ (4 నుంచి 5కు), మిచెల్ స్టార్క్ (5 నుంచి 9కు) ర్యాంకులు పతనమవడంతో అశ్విన్ నాల్గు ర్యాంకు దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టులో విశ్వరూపం ప్రదర్శిస్తోన్న దక్షిణాఫ్రికా బౌలర్ కగిసో రబాడా 900 పాయింట్లతో అగ్ర స్థానాని కి ఎగబాకాడు. రవీంద్ర జడేజా బౌలర్ల ర్యాంకుల్లో మూడో స్థానంలో, ఆల్‌రౌండర్ల ర్యాంకుల్లో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో స్టీవ్ స్మిత్, విరాట్ కోహ్లి వరుసగా తొలి రెండు స్థానాల్లో యథాతథంగా ఉన్నారు.

ఆరంభ మ్యాచ్‌లో తడబడినా అనంతరం భారత్ గొప్పగా పుంజుకున్నది. సీనియర్లు జట్టులో లేకపోయినా టీమ్ ఇండియా ఇలాగే చెలరేగుతుంది అనేలా శ్రీలంకలో అదరగొడుతున్నది యువ భారత్. రోహిత్ శర్మ బ్యాట్స్‌మన్‌గా విఫలమవుతున్నా సారథ్య బాధ్యతలు నెరవేర్చడంలో మంచి మార్కులు కొట్టేశాడు. ముక్కోణపు టీ20 సిరీస్‌లో భాగంగా నేడు బంగ్లాతో ఆఖరు పోట్టిపోరు చేయనున్నది రోహిత్ సేన. విజయంతో ఘనంగా ఫైనల్లో కాలుమోపాలన్న సంకల్పంతో ఉన్నది.




మహ్మదుల్లా

దూకుడుకు అడ్డుందా!

నవతెలంగాణ-కొలంబో

బంగ్లాదేశ్‌తో భారత్ ఆఖరు పొట్టిపోరు నేడు
జోరుమీదున్న యువభారత్.. ఒత్తిడిలో బంగ్లాదేశ్

ముక్కోణపు టీ20 సిరీస్‌లో టీమ్ ఇండియా దాదాపుగా ఫైనల్ చేరినట్టే. మూడింట రెండు మ్యాచులు నెగ్గి పాయింట్ల పట్టికలో నాల్గు పాయింట్లతో అగ్రస్థానాన ఉన్నది భారత్. ఇక రన్‌రేట్ పరంగానూ మనోళ్లకు ఫైనల్ అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే ఈ లెక్కలన్నీ పక్కన పెట్టి నేడు బంగ్లాదేశ్‌పై మరోసారి వీరవిహారం చేయాలని చూస్తోన్నది టీమ్ ఇండియా. వరుసగా మూడో గెలుపుతో ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకోవటం దృష్టి పెట్టింది. అయితే బంగ్లాదేశ్ పరిస్థితి వేరు. గత కొద్ది అంతర్జాతీయ టీ20ల్లో పేలవంగా ఆడినా తాజా సిరీస్‌లో లంకను ఓడించి ఆశ్చర్యపరిచింది. నేడు భారత్‌ను సైతం అదే తరహాలో ఓడించాలనే ఆలోచనలో ఉన్నది. భారత్ చేతిలో బంగ్లాదేశ్ ఓడిపోతే ఆ జట్టుకు ఫైనల్ అవకాశాలు క్లిష్టమవుతాయి.

రోహిత్ ఈసారైనా : భారత బ్యాటింగ్ లైనప్‌లో తీవ్ర సమస్యగా కనిపిస్తోన్నది సారథి వైఫల్యం. కెప్టెన్‌గా మెరుగవుతున్న టీమ్ ఇండియా సేనాని రోహిత్ శర్మ బ్యాట్స్‌మన్‌గా మాత్రం అంచనాలను అందుకోవటం లేదు. కనీసం నేటి మ్యాచులో అయినా రోహిత్ ఫామ్‌లోకి రావాలని జట్టు కోరుతోంది. తొలి రెండు మ్యాచుల్లో చెలరేగిన ఓపెనర్ శిఖర్ ధావన్ శ్రీలంకతో జరిగిన రెండో మ్యాచ్‌లో సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం అవటం కాస్త కలవరచే అంశమే అయినా అతడి ఫామ్‌పై చింత అక్కర్లేదు. వన్‌డౌన్‌లో రిషబ్ పంత్ స్థానంలో నేడు సైతం లోకేశ్ రాహుల్‌కే తుది జట్టులో చోటు దక్కే అవకాశమున్నది. లంకతో పోరులో హిట్ వికెట్ అయిన చెత్త రికార్డు సాధించిన రాహుల్ నేటి పోరులో సత్తా చాటితే మిడిలార్డర్ మీద ఒత్తిడి తగ్గించిన వాడౌతాడు. రైనా బాగానే ఆడుతోన్నా చెత్త బంతులకే వికెట్ పారేసుకోవటం మానుకోవాలి. పొట్టి ఫార్మాట్‌లో బంతి బంతికీ సమీకరణాలు మారుతుంటాయి. అలాగని దాటిగా ఆడే ప్రయత్నంలో వికెట్ పారేసుకోవటం జట్టుకు మేలు చేయదు. ప్రపంచకప్ వరకల్లా భారత వన్డే జట్టులో స్థానం సంపాదిచాలనే ఆలోచనలో ఉన్న రైనా.. ఫీల్డింగ్‌లో ఉన్నట్టుగానే బ్యాటింగ్‌లోనూ చురుగ్గా ఉండాలి. మనీశ్ పాండే, దినేశ్ కార్తీక్‌లు ఆకట్టుకుంటున్నారు. టాప్ ఆర్డర్ విఫలమైతే నేడు మరోసారి వారి నుంచి భారీ ఇన్నింగ్స్ ఆశించొచ్చు. ప్రత్యామ్నాయ ఆల్‌రౌండర్‌గా జట్టులో స్థానం కోరుతోన్న విజయ్ శంకర్, వాషింగ్టన్ సుందర్‌లు అవసమైతే బ్యాటుతోనూ రాణించడానికి సిద్ధంగా ఉండాలి. బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ నిలకడగా రాణిస్తున్నాడు. బంతులు కట్టడి చేయగల్గితే అతను అద్భుతాలు సృష్టించగలడు. వాషింగ్టన్ సుందర్ అవసరమైన వేళ నిరూపించుకుంటున్నాడు. తాజా సిరీస్‌లో చాహల్ వికెట్ల వేటలో వేగం తగ్గినా అతను భారత్ బౌలింగ్ అమ్ముల పొదిలో బలమైన అస్త్రం. పార్ట్‌టైమ్ బౌలర్‌గా రైనా సైతం రాణిస్తుండటం టీమ్‌ఇండియాకు కలిసొచ్చే అంశం.

అవకాశం కోసం : అంతర్జాతీయ క్రికెట్లో ఇపుడిపుడే మెరుగవుతోన్న బంగ్లాదేశ్ తాజా పొట్టి సిరీస్‌లో ఫైనల్ చేరితే చాలనే భావంతో ఉన్నది. సీనియర్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ లేని వేళ మహ్మదుల్లా జట్టును బాగానే నడిపిస్తోన్నా.. నాణ్యమైన ఆటను ఆడలేకపోతున్నారు. ప్రత్యేకించి బౌలింగ్‌లో ఆ జట్టు బలహీనత కొట్టొచ్చినట్టు తెలుస్తోంది. ముస్తాఫిజుర్ రహమాన్, రూబెల్ హొస్సేన్, తాస్కిన్ అహ్మద్‌లు బంగ్లా బౌలింగ్ భారం మోస్తున్నారు. మహ్మదుల్లా బంతితో మెరిస్తే బాగుంటుంది. బ్యాట్స్‌మెన్‌ల్లో లిటన్ దాస్, సౌమ్య సర్కార్ చక్కటి ఫామ్‌తో కొనసాగుతున్నారు. భారత బౌలర్లు వీరిద్దరిని స్వల్ప స్కోరుకే కట్టడి చేయగల్గితే బంగ్లాదేశ్ ఓవరాల్ స్కోరు గరిష్టంగా తగ్గుతుంది. ముష్ఫికర్ రహీమ్, షబ్బీర్ రహమాన్‌లు బ్యాటింగ్ లైనప్‌లో బంగ్లాకు కీలకం.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, కెఎల్ రాహుల్ , సురేశ్ రైనా, మనీశ్ పాండే, దినేశ్ కార్తీక్, వాషింగ్టన్ సుందర్, విజయ్ శంకర్, జైదేవ్ ఉనద్కత్, యుజ్వేంద్ర చాహల్, శార్దూల్ ఠాకూర్.

బంగ్లాదేశ్ : తమీమ్ ఇక్బాల్, లిటన్ దాస్, సౌమ్య సర్కార్, ముష్ఫికర్ రహీమ్, మహ్మదుల్లా, షబ్బీర్ రహమాన్, మెహదీ హసన్, తాస్కిన్ అహ్మద్, రూబెల్ హుసేన్, ముస్తాఫిజుర్ రహమాన్, నురుల్ హసన్.

సెరెనా ఔట్

- వీనస్ విలియమ్స్ చేతిలో 0-2తో ఓటమి
- ఫెదరర్, వోజ్నియాకి ముందంజ

ఇండియన్ వెల్స్ మాస్టర్స్ టెన్నిస్



ఇండియన్ వెల్స్ (అమెరికా): అక్కా చెల్లెల్ల పోరులో వీనస్ విజయం సాధించింది. అమెరికా అగ్రశ్రేణి టెన్నిస్ క్రీడాకారిణి, మాజీ నెంబర్‌వన్ సెరెనా విలియమ్స్ ఇండియన్‌వెల్స్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. మహిళల సింగిల్స్‌లో సోదరి వీనస్ విలియమ్స్ చేతిలో 3-6, 4-6తో ఓటమి పాలైంది. హోరా హోరీగా సాగిన మూడో రౌండ్లో వీనస్.. సెరెనాపై సునాయస విజయం సాధించి నాలుగో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో సెరెనా అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగగా వీనస్ ఎనిమిదో సీడ్‌గా పోటీలో నిలిచింది. ఇప్పటి వరకు ఈ అక్కాచెల్లెళ్లు 29 సార్లు తలపడగా సెరెనాదే పైచేయి. అయితే తాజా పోరు నెగ్గిన వీనస్ గెలుపోటముల రికార్డును 12-17కి తగ్గించుకున్నది. గతేడాది ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్లో వీరిద్దరూ తలపడగా సెరెనా టైటిల్ సాధించింది. బిడ్డకు జన్మనిచ్చిన 15 నెలల విరామం తర్వాత టెన్నిస్ కోర్టులోకి అడుగుపెట్టిన సెరెనా ఈ టోర్నీలో ఆడటం గత పదిహేడేళ్లలో ఇది మూడోసారి. ఇతర క్రీడాకారిణీల్లో నాల్గో సీడ్ ఎలినా స్విటోలినా (ఉక్రెయిన్), యుఎస్ ఓపెన్ చాంపియన్ స్లోనె స్టీఫెన్స్ (అమెరికా)లకు నిరాశ ఎదురైంది. 10వ సీడ్ ఏంజెలికూ కెర్బర్ (జర్మనీ) ప్రీ క్వార్టర్స్‌కి అర్హత సాధించింది.

పురుషుల సింగిల్స్ సర్క్యూట్‌లో ప్రపంచ నెంబర్ వన్, స్విస్ దిగ్గజం రోజర్ ఫెడరర్ ప్రీ క్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. మంగళ వారం జరిగిన మ్యాచ్‌లో 25వ సీడ్ సెర్బియా ఆటగాడు ఫిలిప్ క్రాజినోవిచ్‌పై 6-2, 6-1తో సులువైన విజయం నమోదు చేశాడు. దక్షిణాఫ్రికా ప్లేయర్ కెవిన్ ఆండర్సన్ తదుపరి రౌండ్లోకి ప్రవేశించాడు. ఐదో సీడ్ డొమినిక్ థీమ్ (ఆస్ట్రియా).. 30వ సీడ్ పాబ్లో క్యూవాస్ (ఉరుగ్వే) చేతిలో పోరాడి ఓడి ఇంటి ముఖం పట్టాడు.

స్వదేశీ కోచ్‌పై మక్కువ

- రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ కోచ్‌గా అమోల్ ముజుందార్



న్యూఢిల్లీ : ఐపీఎల్‌లో సాధారణంగా జట్ల యాజమాన్యాలు విదేశీ కోచ్‌లపై మొగ్గు చూపుతాయి. స్వదేశంలో అనుభవజ్ఞులైన కోచ్‌లున్నా పట్టించుకోరు. కానీ రాజస్థాన్ రాయల్స్ మాత్రం అందరికీ భిన్నంగా స్వదేశీ ఆటగాడినే బ్యాటింగ్ కోచ్‌గా ఎంచుకున్నది. మాజీ క్రికెటర్ అమోల్ ముజుందార్‌ను తమ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా ఎంపిక చేసినట్లు రాజస్థాన్ రాయల్స్ తమ ట్వీట్టర్ ద్వారా వెల్లడించింది. ఈ నెల 13 నుంచి రాజస్థాన్ రాయల్స్ నిర్వహించే క్యాంపులో ముజుందార్ చేరతాడని ఫ్రాంఛైజీ తెలిపింది. రెండేళ్ల నిషేధం అనంతరం రాజస్థాన్ జట్టు తిరిగి ఈ ఏడాది ఐపీఎల్‌లో పునరాగమనం చేయనున్నది. రాయల్స్‌కు స్మిత్‌ని కెప్టెన్‌గా ఎంచుకున్న విషయం తెలిసిందే.ఏప్రిల్ 7 నుంచి ఈ ఏడాది ఐపీఎల్ టోర్నీ ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ 9న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో రాజస్థాన్ తన తొలి మ్యాచ్ ఆడనున్నది. హైదరాబాద్ వేదికగా ఈ మ్యాచ్ జరగనున్నది.

సింధు, శ్రీకాంత్ టైటిల్ వేట

- నేటి నుంచే ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్‌షిప్
- తొలిపోరులో తైజుయింగ్‌తో సైనా అమీతుమీ


శ్రీకాంత్


పి.వి.సింధు

బర్మింగ్‌హామ్ : భారత అగ్ర శ్రేణి షట్లర్లు పివి సింధు, కిదాంబి శ్రీకాంత్‌లు ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్‌షిప్ టైటిల్ గురిగా బరిలో దిగనున్నారు. 17 ఏండ్ల క్రితం ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్‌షిప్ నెగ్గిన గోపీచంద్ శిక్షణలో రాటు దేలిన భారత స్టార్ షట్లర్లు తాజా చాంపియన్‌షిప్ సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. గోపీచంద్ (2001) కాకుండా భారత్ తరపున ప్రకాశ్ పదుకొనే (1980) ఒక్కరే ఆల్ ఇంగ్లాండ్ విజేతలుగా నిలిచారు. తాజా ఈవెంట్లో కిదాంబి శ్రీకాంత్, పివి సింధులకు సులువైన తొలి రౌండ్ డ్రా లభించింది. కానీ ఆల్ ఇంగ్లాండ్ మాజీ ఫైనలిస్ట్, హైదరాబాదీ అమ్మాయి సైనా నెహ్వాల్‌కు మాత్రం ఆదిలోనే కఠిన పోరు కాచుకున్నది. డిఫెండింగ్ చాంపియన్, ప్రపంచ నెంబర్‌వన్ తైజుయింగ్ (తైవాన్)ను సైనా ఎదుర్కోనున్నది.

సైనాపై గెలుపోటముల రికార్డులో 9-5తో తైజుయింగ్‌దే పైచేయి. నాల్గో సీడ్ సింధు తాయ్ షట్లర్ పోర్న్‌పావీ చొచువాంగ్‌తో తొలి మ్యాచ్‌లో తలపడనుండగా..తదుపరి రౌండ్లో ఇండియా ఓపెన్ విజేత బెవాన్ జంగ్‌ను ఢీ కొంటుంది. శ్రీకాంత్ తొలి పోరులో బ్రైస్ లెవర్డెజ్ (ఫ్రాన్స్)ను ఎదుర్కోనున్నాడు. సాయి ప్రణీత్, హెచ్‌ఎస్ ప్రణయ్‌లు బరిలో ఉన్నారు. మహిళల డబుల్స్‌లో పొన్నప్ప జోడీపై, మిక్స్‌డ్‌లో సిక్కిరెడ్డి జోడీపై భారత్ ఆశలు పెట్టుకున్నది.

మన్‌ప్రీత్ సారథ్యంలో...

కామన్‌వెల్త్ గేమ్స్‌కు భారత హాకీ జట్టు ఎంపిక



న్యూఢిల్లీ : గోల్డ్‌కోస్ట్‌లో జరుగనున్న కామన్‌వెల్త్ క్రీడలకు 18 మందితో కూడిన జట్టును హాకీ ఇండియా ప్రకటించింది. మిడ్ ఫీల్డర్ మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని జట్టుకు చింగ్లేన్‌సనా సింగ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. గతేడాది మన్‌ప్రీత్ నేతృత్వంలోనే భారత్ ఆసియా కప్ విజేతలుగా అవతరించింది. భువనేశ్వర్‌లో జరిగిన పురుషుల హాకీ ప్రపంచ లీగ్ ఫైనల్‌లో కాంస్యం సైతం సాధించింది. జట్టులో డ్రాగ్ ఫ్లిక్ నిపుణుడు రూపీందర్ పాల్ సింగ్ భారత డిఫెన్సును ముందుంచి నడపనున్నాడు. హర్మన్‌ప్రీత్ సింగ్, యువ కెరటం వరుణ్ కుమార్, కోఠాజిత్ సింగ్‌లు డిఫెన్సు బాధ్యతలు మోయనుండగా..గోల్ పోస్ట్ వద్ద సీనియర్ గోల్ కీపర్ పీఆర్ రాజేష్ బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. అతనితో సూరజ్ కర్కేరా బాధ్యత పంచుకోనున్నాడు. అటాకింగ్ బృందంలో ఎస్‌వీ సునిల్, ఆకాశ్‌దీప్ సింగ్, మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ్, గుర్జంత్‌లు కీలకం. సీనియర్లు సర్దార్ సింగ్, రమణ్‌దీప్ సింగ్‌లకు కామన్‌వెల్త్ జట్టులో చోటు దక్కలేదు. జట్టు ఎంపికపై కోచ్ షోర్డ్ మారీన్ సంతృప్తి వ్యక్తం చేశాడు.

'గతేడాది ఆసియా కప్ సహా తాజా టోర్నీలలో ప్రదర్శన ఆధారంగా ఆటగాళ్లను ఎంపిక చేయడం జరిగింది. వివిధ రకాల జట్టు కూర్పుతో పలు ఈవెంట్లలో పాల్గొన్న అనంతరం అత్యుత్తమ ఆటగాళ్లను గోల్డ్‌కోస్ట్‌కు జట్టుగా సిద్ధం చేశాం. సర్దార్, రమణ్‌దీప్‌లను ఎంపిక చేయకపోవడానికి వేర్వేరు కారణాలున్నాయి' అని మారీన్ తెలిపాడు.

జట్టు వివరాలు

పీఆర్ రాజేష్, సూరజ్ కర్కేరా (గోల్ కీపర్లు), రూపీందర్ పాల్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్, వరుణ్ కుమార్, కొఠాజిత్ సింగ్, గురిందర్ సింగ్, అమిత్ రోహిదాస్ (డిఫెండర్లు), మన్‌ప్రీత్ సింగ్ (కెప్టెన్), చింగ్లేన్‌సనా సింగ్, సుమిత్, వివేక్ సాగర్ ప్రసాద్ (మిడ్ ఫీల్డర్లు), ఆకాశ్‌దీప్ సింగ్, ఎస్‌వీ సునిల్, గుర్జంత్ సింగ్, మన్‌దీప్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ్, దిల్ ప్రీత్‌సింగ్ (ఫార్వార్డులు).

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State Editor : S.Veeraiah.Tel Tel/2014/59462.